బుధవారం 20 మే 2026

https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## వైసీపీ అరాచకానికి నిదర్శనం సుబ్రహ్మణ్యం హత్య

వారి కుటుంబానికి అండగా ఉంటాం

అనంత్‌బాబుకు కఠిన శిక్ష పడాలి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

- వివరాలు 9 లో..




# తీరం మనదే.. మత్స్య సంపదా మనదే!

- సముద్ర జలాల్లో గస్తీ పెంచి మత్స్యకారుల హక్కులు కాపాడతాం
- చేపల వేటకు సబ్సిడీపై 200 మెకనైజ్డ్ బోట్లు
- సీవీడ్ సాగుతో మత్స్యకార మహిళలకూ ఉపాధి అవకాశాలు
- నీటి వనరుల్లో చేపల సాగు చేసుకునే అధికారం మత్స్యకారులదే
- మత్స్యకారుల సేవలో భాగంగా రూ.262 కోట్ల పంపిణీ
- ప్రజా ప్రభుత్వానిది సంక్షేమం -గొడ్డలి పార్టీది ఫేక్ ప్రచారం
- కావలి 'మత్స్యకారుల సేవలో..' సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

2



## మత్స్యకారుడి ఇంట చంద్రన్న భోజనం

- నేలపై కూర్చుని సహపంక్తి చేసిన చంద్రబాబు
- చేపల మార్కెట్ నుంచి మత్స్యకారుడి వంటింట్లోకి..
- గరిటె తిప్పిన సీఎం.. కింద కూర్చుని భోజనం..
- చంద్రబాబు ఆత్మీయ పర్యటనకు మత్స్యకారుల ఫిదా

4



## బుల్లెట్ ప్రూఫ్ వాహనం వెనక్కి..

- భద్రతా వ్యవస్థ కుదింపు.. ఎస్కార్ట్‌కు దూరం
- సొంత వాహనంలోనే నియోజకవర్గ పర్యటనలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నిర్ణయం

6



## ఆదరణ 3.0తో శాశ్వత ఉపాధి



- ఆధునిక పనిముట్లను అందజేస్తాం
- వృత్తి నైపుణ్యం పెంచుకునేలా శిక్షణ
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

7



## పల్లె ప్రగతికి పారదర్శక సర్వే

- గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన
- జియోట్యాగ్‌తో రోడ్ల పర్యవేక్షణ, డూప్లికేషన్‌కు చెక్
- గిరిజన ప్రాంతాలకు మ్యాజిక్ డ్రైన్స్ విస్తరణ
- పరిమితి మేరకే ఉపాధి హామీ నిధులు
- వీబీ జీ రామ్ జీ పనులకు కార్యాచరణ
- ప్రత్యేక సమీక్షలో పవన్‌కళ్యాణ్ ఆదేశం

8

## కృష్ణమ్మ ఒడినుంచి.. పడవల వందనం!



- రెండో ఏడాది 'మత్స్యకారుల సేవలో' నిధులు విడుదల
- వంద బోట్లపైనుంచి కృతజ్ఞతలు చెప్పిన మత్స్యకారులు
- తలుపులు తెరిచే ఉంటాయని లోకేష్ భరోసా
- గంగపుత్రుల మనసు గెలిచిన లోకేష్ ఆతిథ్యం

5

## మత్స్యకారులకు చేయూతపై విషప్రచారమా?



- ఖాతాల్లో డబ్బు పడుతుంటే ఓర్వలేకపోతున్నారు
- అబద్ధాలతో మభ్యపెట్టాలనుకోవడం సిగ్గుచేటు
- వేట నిషేధ భృతిని రూ.20 వేలకు పెంచాం
- టీడీపీ హయాంలోనే డీజిల్ సబ్సిడీ పెంచాం
- మృతిచెందిన కుటుంబాలకు పరిహారం ఇస్తున్నాం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

7

కౌంట్ డౌన్- 4

## హైబ్రిడ్ మోడ్ మహానాడు

- ఎన్టీఆర్ భవన్‌లో మహానాడు తీర్మానాల కమిటి మొదటి రోజు సమావేశం
- యనమల రామకృష్ణుడు నేతృత్వంలో కమిటీ సభ్యుల చర్చ
- రెండు రోజుల పాటు 20 తీర్మానాలు ప్రవేశపెట్టే యోచన.. నేడు మరోసారి సమావేశం

4



# తీరం మనదే.. మత్స్య సంపదా మనదే!

- సముద్ర జలాల్లో గస్తీ పెంచి మత్స్యకారుల హక్కులు కాపాడతాం
- చేపల వేటకు సబ్సిడీపై 200 మెకనైజ్డ్ బోట్లు
- సీవీడ్ సాగుతో మత్స్యకార మహిళలకూ ఉపాధి అవకాశాలు
- నీటి వనరుల్లో చేపల సాగు చేసుకునే అధికారం మత్స్యకారులదే
- మత్స్యకారుల సేవలో భాగంగా రూ.262 కోట్ల పంపిణీ
- ప్రజా ప్రభుత్వానిది సంక్షేమం - గొడ్డలి పార్టీది ఫేక్ ప్రచారం
- కావలి 'మత్స్యకారుల సేవలో..' సీఎం చంద్రబాబు స్పష్టీకరణ



నెల్లూరు/కావలి (చైతన్య రథం): తీర ప్రాంత అభివృద్ధిలో మత్స్యకారులకు భాగస్వామ్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మత్స్యకారుల సంక్షేమానికి.. వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని సీఎం వెల్లడించారు. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, అలాంటి వారు చేసే ఫేక్ ప్రచారాలను పట్టించుకోవద్దని స్పష్టం చేశారు. నెల్లూరు కావలి నియోజకవర్గం తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. వేట నిషేధ సమయంలో 1,30,796 మంది మత్స్యకార కుటుంబాలకు రూ. 261.50 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించారు. మత్స్యకారుల సేవలో కార్యక్రమంతో మత్స్యకార కుటుంబానికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని అందించారు. సీఎం ప్రసంగిస్తున్న సమయంలోనే మత్స్యకారుల సేవలో లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ అయ్యాయి. దీంతో తమకు డబ్బులు జమ అయ్యాయంటూ సంతోషం వ్యక్తం చేస్తూ సెల్‌ఫోన్లలో వచ్చిన మెసేజీలను ముఖ్యమంత్రికి లబ్ధిదారులు చూపించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "సముద్ర తీర ప్రాంతంలో పోర్టులు వస్తే అభివృద్ధి జరుగుతుంది. తీర ప్రాంతంలో జరిగే అభివృద్ధిలో మత్స్యకారులకూ భాగస్వామ్యం ఉండాలి. అభివృద్ధిని మత్స్యకారులు అందిపుచ్చుకునేలా ప్రణాళికలు చేస్తాం. కావలి ప్రాంతంలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు అవుతోంది. దీని ద్వారా స్థానికులకే ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయి. రూ.288 కోట్లతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపడుతున్నాం. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేలా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కేంద్రంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వీటిపై కొందరు అపోహలు సృష్టించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలకూ తావులేదు. ఫేక్ ప్రచారాలను నమ్మవద్దు. ఈ తీరం మనది, బోటూ మనదే.. ఇక్కడ సంపద కూడా మనదే. ఈ విషయంలో రాజీ లేదు. మన తీరప్రాంతానికి పొరుగు రాష్ట్రం వారు ఎవరొచ్చినా సహించేది లేదు. మత్స్యకారుల హక్కులు కాపాడతాం. మన తీరప్రాంతంలో నిఘా పెట్టి పొరుగు రాష్ట్రాల బోట్లు రాకుండా చర్యలు తీసుకుంటాం. తీరం మనదే, బోటు మనదే, వేటా మనదే - ఇదే సీబీఎన్ మాట." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్‌లా వ్యవహరిస్తా...

"రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువుల్లో నీళ్లు నిండుగా ఉన్నాయి. అక్కడ చేపల పెంపకం చేపట్టండి. ఆ మత్స్య సంపదను విక్రయించుకునే హక్కులను మత్స్యకారులకే అప్పగించాం. రాష్ట్రవ్యాప్తంగా నీటి వనరుల్లో ఫిష్ సీడ్‌ను అందించేలా మత్స్య శాఖకు ఆదేశాలిచ్చాం. చేపల వేటతో పాటు కొత్త ఆదాయ మార్గాలను కూడా మత్స్యకారులకు అందుబాటులోకి తెస్తాం. మన రాష్ట్రానికి సుదీర్ఘ సముద్ర తీరప్రాంతం ఉంది. సముద్ర తీరప్రాంతంలో నివసించే మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేలా చర్యలు చేపడుతున్నాం. టెక్నాలజీతోపాటు... వినూత్న పద్ధతుల ద్వారా మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకుంటాం. చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు అండగా నిలబడడమే కాకుండా... మత్స్యకార మహిళలకు ఉపాధి కల్పించి.. ఆర్థిక సాధికారత కల్పిస్తాం. సీవీడ్ కల్చర్ ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతాం. మత్స్యకార మహిళలు, డ్వాక్రా సంఘాల మహిళలు సముద్రపు నాచు పెంపకం ద్వారా అదనపు ఆదాయం వచ్చేలా చేస్తాం. చేపలు మంచి పౌష్టికాహారం. ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. ప్రోటీన్ ఉన్న ఈ ఆహారానికి అన్ని చోట్లా గిరాకీ ఉంది. మత్స్య ఉత్పత్తులకు గిరాకీ సృష్టించేలా మార్కెటింగ్ మేనేజర్‌గా వ్యవహరిస్తాను." అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## మత్స్యకారుల సేవలో ఉంటాం... అండగా నిలుస్తాం

"దేశంలో చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. ఇది కొనసాగాలంటే... మత్స్యకారులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలి... వారికి అండగా నిలవాలి. ఆ దిశగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. మత్స్యకారులకు మేం అండగా ఉంటాం. మెకనైజ్డ్, మోటరైజ్డ్ డీజిల్ పడవలకు లీటరుకు రూ.9 మేర డీజిల్ సబ్సిడీ ఇస్తున్నాం. 2026-27లో రూ.50 కోట్ల విలువైన డీజిల్ సబ్సిడీని మత్స్యకార బోట్లకు అందించాం. రూ.3256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు, 8 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను కూడా ప్రభుత్వం నిర్మిస్తోంది. మత్స్యకారుల రక్షణ కోసం సముద్రంలో 4,550 ట్రాన్స్‌పాండర్లను ఏర్పాటు చేసి కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. పడవలు, వలలు, పరిహారం సకాలంలోనే ప్రభుత్వం అందిస్తోంది. 200 మెకనైజ్డ్ బోట్లను మత్స్యకారుల కోసం శాంక్షన్ చేస్తాం. 60 శాతం సబ్సిడీ ఇవ్వడంతో పాటు మిగిలిన మొత్తాన్ని రుణంగా మంజూరు చేస్తాం. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు చేపలు ఎక్కడ లభ్యం అవుతాయో అనే సమాచారాన్ని కూడా ఇస్తున్నాం. మెకనైజ్డ్ బోట్లతో సులువుగా చేపల వేట చేసేలా ప్రభుత్వం సహకారం అందిస్తుంది. ఆక్వా కల్చర్ అభివృద్ధి కోసం ఒక్కో యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మన రాష్ట్రానికి ఏ రంగంలో ఆదాయం వస్తుందో దానిపై శ్రద్ధ పెట్టి ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారుల సేవలో పేరిట రూ.20 వేల చొప్పున చేయూత అందిస్తున్నాం. రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం గురించి నిరంతరం ఆలోచిస్తూ వారిని ఆదుకుంటున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతీ మత్స్యకార కుటుంబానికి 50 కేజీల చొప్పున బియ్యం ఇచ్చి సాయం చేశాం. 2014-19 మధ్యలోనూ చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.10 వేల వరకూ ఆర్థిక సాయం చేసి టీడీపీ ప్రభుత్వం ఆదుకుంది. మళ్లీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.20 వేలకు ఆర్థిక సాయాన్ని పెంచి ఇస్తున్నాం." అని ముఖ్యమంత్రి వివరించారు.

## విధ్వంసం నుంచి వికాసం వైపు...

"గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఎక్కడా అభివృద్ధి చేయలేదు. సంక్షేమం అందించలేదు. అన్ని రంగాలను విధ్వంసం చేశారు.. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. అలాగే మత్స్య రంగం కూడా దెబ్బతినేలా చేశారు. రాష్ట్రానికున్న సుదీర్ఘమైన తీరప్రాంతంలో లక్షల మంది మత్స్యకారులు చేపల వేటతో ఉపాధి పొందుతున్నారు. వారికి నాటి ఐదేళ్ల పాలనలో కష్టాలే ఉన్నాయి. 2019-24 మధ్యలో చేపల ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. వ్యవసాయం, నిర్మాణ రంగం తర్వాత మత్స్య సంపదపైనే ఎక్కువ మంది ఆధారపడుతున్నారు. ఇలాంటి రంగాన్ని కూడా వాళ్లు విధ్వంసం బాట పట్టించారు. గొడ్డలి పార్టీ లేనిపోని కుట్రలు చేస్తోంది. కూటమి ప్రభుత్వం సంక్షేమం చేస్తుంటే గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలు చేస్తోంది. బాబాయ్ హత్య నుంచి

- (మిగతా వివరాలు 3లో)







# తీరం మనదే.. మత్స్య సంపదా మనదే!





*(2వ పేజీ తరువాయి)*

పెద్ద దస్తగిరి వరకూ హత్యలు చేస్తూ... కుట్రలు పన్నుతూ రాష్ట్రాన్ని వెనక్కు లాగుతోంది. వైసీపీ చేసిన విధ్వంసాన్ని సరిచేయడానికి 23 నెలల సమయం పట్టింది. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందించడంతో పాటు విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లుగా ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. బుల్లెట్ స్పీడ్‌లో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. 24 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వస్తాయి. రాయలసీమలో డిఫెన్స్, డ్రోన్స్, స్పేస్ ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగంలో పరిశ్రమలు వస్తున్నాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ తిరుపతి వద్ద బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. నెల్లూరు జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. మరిన్ని వస్తాయి. పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాంతంలో 25 మత్స్యకారుల గ్రామాలను కనెక్ట్ చేస్తూ మెటల్ రోడ్లు వేస్తాం. నార్త్ బకింగ్‌హామ్ కెనాల్ డీసిల్టింగ్‌కు రూ.6.19 కోట్లను మంజూరు చేస్తున్నాం. ఈ కాలువను ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ గానూ తీర్చిదిద్దుతాం. ప్రతీ ఇంటిపైనా, పొలంలోనూ సోలార్ రూఫ్‌టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నాం. కావలి నియోజకవర్గం తుమ్మలపెంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం.” అని ముఖ్యమంత్రి చెప్పారు.

## టీడీపీ డీఎన్‌ఏలోనే బీసీలు

“టీడీపీ డీఎన్‌ఏలోనే బీసీలు ఉన్నారు. బీసీలకు – టీడీపీకి దశాబ్దాల అనుబంధం. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేల వేతనం, వడ్డెర్లకు, గీత కార్మికులకు గనులు, మద్యం దుకాణాలను కేటాయిస్తున్నాం. 45 ఏళ్లుగా బీసీలు టీడీపీని ఆదరించారు. వారి రుణం తీర్చుకుంటాం. బీసీల కోసం... బీసీ మహిళల కోసం కొత్త విధానాలను అమల్లోకి తెచ్చి.. వారిని ఆర్థికంగా చేయూత ఇస్తున్నాం. సీవీడ్ లాంటి కొత్త ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం ద్వారా అదనపు ఆదాయం సంపాదించేలా చర్యలు చేపడతాం. మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. మత్స్యకార యువతకు నైపుణ్యాలు నేర్పి ఆదాయాన్ని రెట్టింపు చేసేలా ప్రయత్నిస్తున్నాం. ప్రజాప్రతినిధులు, అధికారులు అంతా ప్రజల సేవకులే. జవాబుదారీతనంతో పనిచేయాలనే లక్ష్యాన్ని పెట్టాం. పశ్చిమ ఆసియాలో యుద్ధ ప్రభావం మనపై కూడా పడింది. ఆయిల్ ధరలు పెరిగాయి. గ్యాస్ కొరత ఉంది. మనం అంతా నా దేశం – నా బాధ్యత అనుకుని పనిచేయాలి. ప్రధాని మోదీ 7 సూత్రాలను సూచించారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాలి. అనవసర ప్రయాణాలు తగ్గించుకుందాం. ప్రజా రవాణాను మాత్రమే వినియోగిద్దాం. బంగారం కొనుగోలును వాయిదా వేద్దాం. టూరిజం కోసం విదేశీ ప్రయాణాలు తగ్గించుకుందాం. మన దేశంలోనే పర్యాటక ప్రాంతాలు, బీచ్‌లకు వెళ్లాలి.” అని ముఖ్యమంత్రి సూచించారు.

## మత్స్యకార మహిళలకు సీవీడ్ సాగులో శిక్షణ

మత్స్యకారుల సేవలో బహిరంగ సభా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, ఉద్యాన శాఖల స్టాళ్లను ముఖ్యమంత్రి తిలకించారు. అలాగే సీవీడ్, తీర ప్రాంత నిఘా కేంద్రాన్ని సందర్శించారు. తీర ప్రాంతంలో సముద్రపు నాచు సాగు చేసేలా మత్స్యకార మహిళలకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీఎస్ఎంసీఆర్ఐ సహకారంతో మత్స్యకార మహిళలు అదనపు ఆదాయం పొందేలా సీవీడ్ కల్చర్ చేసేందుకు శిక్షణ ఇవ్వనున్నారు. తీరప్రాంతాల్లో మహిళలు సముద్రంలో సీవీడ్ సాగు చేసేలా శిక్షణతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ మేరకు మత్స్యకార మహిళల శిక్షణకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు జిల్లా తీరప్రాంతంలో నిరంతర పర్యవేక్షణ కోసం జాయింట్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ ఫర్ సీ పెట్రోలింగ్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. మెరైన్ పోలీస్, మత్స్య శాఖ, అటవీ శాఖ, స్థానిక మత్స్యకారులతో సంయుక్తంగా సీ పెట్రోలింగ్ జాయింట్ యాక్షన్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. ఇతర రాష్ట్రాల మత్స్యకారుల బోట్లు చొరబడకుండా గస్తీ కోసం శాటిలైట్ చిత్రాల సాయం తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. డ్రోన్ల ద్వారా గస్తీ నిర్వహించి హెచ్చరికలు జారీ చేసే సాంకేతిక వ్యవస్థను అధికారులు సీఎం ఎదుట ప్రదర్శించారు. ఏపీ సరిహద్దుల్లోని సముద్ర జలాల్లోకి ప్రవేశించిన పొరుగు రాష్ట్రాల బోట్లకు తెలుగు, తమిళం, ఇతర భాషల్లో హెచ్చరికలు జారీ చేసేలా డ్రోన్లను వినియోగిస్తున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. స్థానిక మత్స్యకార బోట్లు అంతర్జాతీయ జలాల్లోకి వెళ్లినప్పుడు హెచ్చరికలు వచ్చే జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను సీఎం పరిశీలించారు. ఇక స్థానికంగా పండిన మామిడి కాయలను పరిశీలించిన ముఖ్యమంత్రి రైతును అభినందించారు. డీఆర్డీఓ, వెపన్ సిస్టమ్స్ తయారీ కంపెనీల స్టాళ్లను సీఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అచ్చెన్నాయుడు, ఫరూఖ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







## మత్స్యకారుడి ఇంట

# చంద్రన్న భోజనం

- నేలపై కూర్చుని సహపంక్తి చేసిన చంద్రబాబు
- చేపల మార్కెట్ నుంచి మత్స్యకారుడి వంటింట్లోకి..
- గరిటె తిప్పిన సీఎం.. కింద కూర్చుని భోజనం..
- చంద్రబాబు ఆత్మీయ పర్యటనకు మత్స్యకారుల ఫిదా

కావలి (చైతన్య రథం): నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంటలో ఓ మత్స్యకార కుటుంబం ఇంట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భోజనం చేశారు. మార్కెట్‌లో స్వయంగా చేపలు కొనుగోలు చేసి... స్థానిక మత్స్యకారుని ఇంటికి వెళ్లి వండించుకుని తిన్నారు. కుటుంబ సభ్యుడిలా వారితో కలిసి కింద కూర్చుని భోజనం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో పర్యటించారు. కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం స్థానిక చేపల మార్కెట్‌ను సందర్శించి మత్స్యకారులతో మాట్లాడారు. అక్కడ ఉన్న మహిళా వ్యాపారుల నుంచి చేపలు కొనుగోలు చేశారు. మార్కెట్ సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రికి మత్స్యకారుడు తానంగారి బాబు, ఆయన కుమారుడు గిరి స్వాగతం పలికారు. సీఎం తమ మార్కెట్‌కు రావడం పట్ల మత్స్యకారులు, వ్యాపారులు ఆనందం వ్యక్తం చేశారు. మత్స్యకారుడు తానంగారి బాబుతో మాట్లాడిన ముఖ్యమంత్రి... వారి జీవనోపాధి, చేపల వేట పరిస్థితులు, మార్కెట్‌లో చేపల విక్రయాలపై అడిగి తెలుసుకున్నారు. 'మత్స్యకారుల సేవలో' పథకం ద్వారా ఏడాదికి అందుతోన్న రూ.20 వేల ఆర్థిక సాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతోందని బాబు సీఎంకు వివరించారు. స్థానికంగా లభించే చేపల రకాల గురించి సీఎం ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.





### మత్స్యకారుడి ఇంట... ముఖ్యమంత్రి భోజనం

మార్కెట్‌లో సందర్శన అనంతరం స్థానిక మత్స్యకారుడు తానంగారి బాబు ఆహ్వానం మేరకు సీఎం వారి ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో కొనుగోలు చేసిన చేపలు తీసుకుని వెళ్లారు. తానంగారి బాబు సతీమణి వెంకమ్మ ముఖ్యమంత్రి తెచ్చిన చేపలను తమ ఇంట్లో వండారు. వెంకమ్మ చేపల పులుసు పెట్టే సమయంలో సీఎం చంద్రబాబు అక్కడే ఉండి కూర వండే విధానాన్ని పరిశీలించారు. సరదాగా కొద్దిసేపు గరిటె తిప్పారు. ఇటీవల బిడ్డకు జన్మనిచ్చిన వెంకమ్మ కుమార్తెతో మాట్లాడి తల్లీబిడ్డ బాగోగుల గురించి ఆరా తీశారు. వెంకమ్మ చేపల కూర సిద్ధం చేయడంతో వారి ఇంట్లోనే కుటుంబ సభ్యులతో కలిసి కింద కూర్చుని భోజనం చేశారు. ఈ సందర్భంగా సీఎం స్వయంగా తన చేతులతో వారికి చేపల పులుసును వడ్డించారు. అనంతరం వారితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రూప్ ఫోటో దిగారు. తమ ఇంటికి వచ్చిన ముఖ్యమంత్రికి తానంగారి బాబు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# హైబ్రిడ్ మోడ్ మహానాడు

- ఎన్టీఆర్ భవన్‌లో మహానాడు తీర్మానాల కమిటి మొదటి రోజు సమావేశం
- యనమల రామకృష్ణుడు నేతృత్వంలో కమిటీ సభ్యుల చర్చ
- రెండు రోజుల పాటు 20 తీర్మానాలు ప్రవేశపెట్టే యోచన.. నేడు మరోసారి సమావేశం

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రవేశపెట్టనున్న తీర్మానాలపై పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మహానాడు తీర్మానాల కమిటీ సమావేశమైంది. యనమల రామకృష్ణుడు నేతృత్వంలో 17 మంది సభ్యులతో కమిటీ వివిధ అంశాలపై చర్చించింది. రెండు రోజుల మహానాడులో దాదాపు 20 తీర్మానాలు ప్రవేశపెట్టే యోచనలో ఉన్నట్లు కమిటీ తెలిపింది. ఎన్టీఆర్ జన్మదినం, పార్టీ సంస్థాగత బలోపేతం, యువతకు ప్రోత్సాహం, సూపర్ సిక్స్ పథకాల అమలు, కేంద్ర సహకారం వంటి అంశాలపై తీర్మానాలు తీసుకురానున్నారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం, ఆర్థిక పరిస్థితులు, రాష్ట్ర అభివృద్ధికి ప్రతిపక్షాలు అడ్డుపడుతున్న తీరు వంటి అంశాలపై కూడా మహానాడులో చర్చించనున్నారు. చివరగా రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. తీర్మానాల అంశాలను ఖరారు చేసేందుకు కమిటీ నేడు మరోసారి సమావేశం కానుంది. అనంతరం వాటిని పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశంలో అధిష్ఠానానికి సమర్పించనున్నారు.

ఈ సమావేశంలో మహానాడు తీర్మానాల కమిటి కన్వీనర్ యనమల రామకృష్ణుడు, కో కన్వీనర్లు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, గురజాల మాల్యాద్రి, మంత్రులు నిమ్మల రామానాయుడు, ఎస్. సవితమ్మ, వంగలపూడి అనిత, సభ్యులు వర్ల రామయ్య, నక్కా ఆనందబాబు, కూన రవికుమార్, పంచుమర్తి అనురాధ, పర్చూరి అశోక్‌బాబు, టి.కృష్ణయ్య, నీలాయపాలెం విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.








# కృష్ణమ్మ ఒడినుంచి..
# పడవల వందనం!







- రెండో ఏడాది 'మత్స్యకారుల సేవలో' నిధులు విడుదల
- వంద బోట్లపైనుంచి కృతజ్ఞతలు చెప్పిన మత్స్యకారులు
- తలుపులు తెరిచే ఉంటాయని లోకేష్ భరోసా
- గంగపుత్రుల మనసు గెలిచిన లోకేష్ ఆతిథ్యం

అమరావతి (చైతన్య రథం): ఇదొక అరుదైన కృతజ్ఞత. మరో ఆత్మీయ ఆతిథ్యం. రెండింటి కలయికకు కృష్ణమ్మ వేదిక అయ్యింది. కూటమి ప్రభుత్వం రెండో ఏడాది 'మత్స్యకారుల సేవలో' నిధులు విడుదల చేయడంతో కృష్ణానదిలో పెద్ద సంఖ్యలో బోట్లు, పడవలతో సీఎం ఇంటి వరకూ వచ్చి చంద్రబాబు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వెంకటపాలెం, తుమ్మలపాలెం, సీతానగరం, కుమ్మరపాలెంలకు చెందిన మత్స్యకారులు సుమారు వంద బోట్లలో వచ్చారు. మత్స్యకారులను ఇంట్లోంచి చూసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వారికి అభివాదం చేస్తూనే.. రమ్మంటూ వారిని తన ఇంటికి ఆహ్వానించారు. మత్స్యకారులంతా సీఎం ఇంటికి వచ్చారు.

### మత్స్యకారుల ప్రేమాభిమానాలు మరువలేం

కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడానికి వచ్చిన మత్స్యకారులను అభినందించిన మంత్రి లోకేష్ మాట్లాడుతూ "గంగపుత్రులు.. అభిమాన మిత్రులు. యువగళం పాదయాత్ర జువ్వలదిన్నె చేరుకున్నప్పుడు మత్స్యకారుల పట్టుదల, ఐకమత్యం చూశాను. ఊరంతా ముగ్గులు వేశారు. నేను వచ్చేంతవరకూ ఆ ముగ్గులపై ఎవ్వరినీ నడవనీయలేదు. ఊరంతా శుభ్రం చేసి, రంగురంగుల ముగ్గులతో ఒక పండగలా నాకు స్వాగతం పలికారు. అంతా కలిసి ఒక్క మాట అనుకుంటే, దానిపై నిలబడతారు. మత్స్యకారుల నుంచి ఈ మాటపై నిలబడే తత్వం అందరం అలవర్చుకోవాలి." అని కొనియాడారు.

### మత్స్యకారుల పిల్లలకు మెరుగైన ఉద్యోగాలు

"వైసీపీ పాలనలో రాష్ట్రం ఎంత ధ్వంసమైందో అందరూ చూశారు. ప్రతీ ఒక్కరూ బాధితులయ్యారు. కంపెనీలు తరలిపోయాయి. రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తూనే, ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నాం. గత ప్రభుత్వం చేసిన తప్పులు సరిదిద్దుకుంటూ ఇవన్నీ చేస్తున్నాం. మత్స్యకారుల కష్టం నేను కళ్లారా చూశాను. ఇన్ని కష్టాలు పడినా, పిల్లలను బాగా చదివిస్తున్నారు. పిల్లలకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రపంచం మొత్తం తిరిగి కంపెనీలు తీసుకొస్తున్నాం. ఇందులో భాగంగానే జువ్వలదిన్నెలో డిఫెన్స్ కంపెనీకి శంకుస్థాపన చేశాం." అని లోకేష్ తెలియజేశారు. తమిళ జాలర్లు మన వైపు రాకుండా, వాళ్లకు మనకు మధ్య సర్వేలెన్స్ కోసం అటానమస్ పెట్రోలింగ్ బోటును సాగర్ డిఫెన్స్ కంపెనీ ఏర్పాటు చేయబోతోందని తెలిపారు.

### మా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి

మత్స్యకారులకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య అయినా ఎప్పుడూ మా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని లోకేష్ భరోసా ఇచ్చారు. ఇంట్లో కూర్చోబెట్టుకుని మత్స్యకారులందరితోనూ ఆప్యాయంగా మాట్లాడిన మంత్రి.. ఫోటోలు దిగారు. తాము సీఎంకు కృతజ్ఞతలు చెప్పడానికి వస్తే.. మంత్రి లోకేష్ తమకు ఆత్మీయ ఆతిథ్యం అందించారని మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేశారు.








# బుల్లెట్ ప్రూఫ్ వాహనం వెనక్కి..

- భద్రతా వ్యవస్థ కుదింపు.. ఎస్కార్ట్‌కు దూరం
- సొంత వాహనంలోనే నియోజకవర్గ పర్యటనలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నిర్ణయం

విశాఖపట్నం(చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ ఇంధన పొదుపుపై ఇచ్చిన పిలుపు, ముఖ్యమంత్రి చంద్రబాబు సూచిస్తున్న బాధ్యతాయుత విధానాలకు అనుగుణంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తన కాన్వాయ్‌ను తగ్గించుకున్నారు. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకూడదన్న ఉద్దేశంతో తనకు కల్పించిన వై-కేటగిరీ భద్రతలో భాగంగా ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని విని యోగించకూడదని నిర్ణయించి ఆ వాహనాన్ని పోలీస్ శాఖకు తిరి గి పంపించారు. అదేవిధంగా 2ప్లస్2 గన్‌మెన్ల స్థానంలో 1ప్లస్1 భద్రతా సిబ్బంది సరిపోతారని సూచిస్తూ సెక్యూరిటీ వ్యవస్థను కూడా కుదించుకున్నారు. గ్రీన్ ఛానల్ సౌకర్యాలను వినియోగించ కుండా, అధిక ఎస్కార్ట్ వాహనాలకు దూరంగా ఉంటూ తన సొంత వాహనంలోనే నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గిం చాలని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సూచించారని గుర్తు చేశారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రతిఒక్కరూ దుబారా ఖర్చులు తగ్గించి పొదుపు అలవాటు చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచనలు మేరకు ప్రజలందరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలి. "నా దేశం-నా బాధ్యత" అనే భావన ప్రతిఒక్కరిలో రావాలి. సీఎం ఇచ్చిన పిలుపు స్ఫూర్తితోనే తాను కూడా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ప్రతిఏటా తెలుగుదేశం పార్టీ ఎంతో ఘనంగా నిర్వహించే మహానాడును కూడా ఈసారి సాంకేతిక వినియోగానికి ప్రాధాన్యం ఇస్తూ ఈ-డిజిటల్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.



# మత్స్యకారులకు ఉరితాడు బిగించింది జగన్‌రెడ్డే

- 217 జీవోతో వారి జీవనోపాధి దెబ్బకొట్టారు
- నాడు వేట నిషేధ సమయంలో రూ.10 వేలే
- నేడు వారి రూ.20 వేలకు పెంచి ఇస్తున్నాం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకారుల సేవలో
- 16,737 మంది లబ్ధిదారులకు చేయూత

శ్రీకాకుళం(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం రాక్షస పాలనలో కేవలం రూ.10 వేలు మాత్రమే వేట నిషేధ సమయంలో ఇచ్చి చేతులు దులుపుకున్నారని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు విమర్శించారు. నేడు మత్స్యకారుల సేవలో పేరిట విడు దల చేయనున్న ఆర్థిక సాయం కేవలం సాయం మాత్రమే కాదని అది వారి ఆత్మ గౌరవ ప్రతీక అని అభివర్ణించారు. గత ప్రభుత్వం నిర్ణయం కారణంగా జీఓ నంబర్ 217 అన్నది మత్స్యకారులకు ఉరితాడుగా మారిందని ఆవేదన చెందారు. జగన్‌రెడ్డి నిర్వాకం కారణంగా ఆ రోజు ఆయనకు సంబంధించిన దళారులు బాగు పడ్డారని ధ్వజమెత్తారు. మత్స్యకార



సొసైటీలకు చెరువులు, రిజర్వా యర్లు అప్పగిస్తే వాటిని ఆన్‌లైన్ వేలం పేరిట తన పార్టీ దళారుల కు కట్టబెట్టారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేట నిషేధ సమయంలో (ఏప్రిల్ 14 నుంచి జూన్ 15 వరకూ..లీన్ మంత్) సంబంధిత మత్స్యకారుల కుటుంబాలను ఆదుకునేందుకు అదేవిధంగా సముద్రంలో మత్స్య సంపదను పెంచేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా అర్హత గల కుటుంబానికి రూ.20 వేల చొప్పున మత్స్యకారుల సేవలో పథకం పేరిట మంగళవారం నిధులు విడుదల చేశామని తెలిపా రు. ముఖ్యంగా తీర ప్రాంతాల అభివృద్ధి పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గత ప్రభుత్వంలో ఉచిత చేపపిల్లల పంపిణీ నిలిపివేసి కులవృత్తిని నాశనం చేశారు.. మత్స్యకార భరోసా పేరిట తూతూ మంత్రంగా సాయం అందించి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. ఆ రోజు జీఓ నంబర్ 30 తీసుకుని వచ్చి తెలివిగా రైతు భరోసా లేదా వాహన మిత్ర పొందితే వేట నిషేధ సమయంలో భృతి ఇవ్వకూడదన్న నిబంధన విధించి మత్స్యకార భరోసాకు దూరం చేశారని వివరించారు. 2014 - 19 మధ్య సమయంలో మత్స్యకారులకు వర్తింప జేసిన చంద్రన్న బీమాను అటకెక్కించారని విమర్శించారు.

**రెండేళ్లలో రూ.505 కోట్ల సాయం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మత్స్యకారుల కష్టాలను గుర్తించి 2025 ఏప్రిల్ 26న రూ.258.36 కోట్లతో 1,21,443 మంది మత్స్యకారులకు ఒక్కొక్క కుటుంబానికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందించిందని, అలానే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 1.30 లక్షల మందికి రూ.262 కోట్లు నేరుగా జమచేస్తున్నామని వెల్లడించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మత్స్యకారుల సేవలో పేరిట అదనంగా 28 కోట్లు అదనంగా అందించినట్లు తెలిపారు.

## పాలకొల్లులో రూ.13 కోట్లతో రోడ్లకు శంకుస్థాపనలు

**- పాల్గొన్న మంత్రులు నిమ్మల, బీసీ జనార్దన్‌రెడ్డి**



పాలకొల్లు(చైతన్యరథం): నియోజకవర్గంలో మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు మంగళవారం పర్యటిం చారు. రూ.13 కోట్లతో ఆర్‌అండ్‌బీ ప్రధాన రోడ్లకు శంకు స్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృ ద్ధికి, సంక్షేమానికి సమప్రాధాన్యమిస్తూ దూసుకుపోతోంది. ఐదేళ్ల జగన్ అరాచక పాలనలో ప్రగతి పాతికేళ్లు వెనక్కి పోగా, 22 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రగతి పరుగులు పెడు తోంది. అబ్రక దబ్ర అంటూ మాయల మరాఠీ పాలన సాగిం చిన వైకాపాకు, అన్ని రంగాలలో పారదర్శంగా అభివృద్ధి చేస్తున్న కూటమి పాలనకు వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. పూర్తి కాని అనేక ప్రాజెక్టులకు ఉత్తుత్తి ప్రారం భోత్సవాలు చేసి జాతికి అంకితం చేసి జగన్ చరిత్రహీను డయ్యాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో చంద్రబాబు నీరుపారించి సస్యశ్యామలం చేస్తుంటే... జగన్ గొడవలతో రక్తం పారించా లనుకుంటున్నాడు. కక్షలు, కార్పణ్యాలు, పగలు, ప్రతీకారాలే తమ ఎజెండా అంటూ వైసీపీ నాయకులు బాహాటంగానే ప్రకటిస్తున్నారు. జగన్ పార్టీ గొడ్డలి పార్టీగా రూపాంతరం చెందడం గురించి ప్రజలు గమనిస్తున్నారు. గత పాలనలో రోడ్లు మాట అంటుంచి కనీసం గుంతలు కూడా పూడ్చలేదు. రాష్ట్రం లో ఏ మూలకెళ్లినా రోడ్లన్నీ అద్దాల్లా మారాయని ప్రజలే చెబు తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి రాక్షస మూక లాగా వైసీపీ నాయ కులు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు.

# తెలంగాణలో ఏపీ వక్ఫ్‌బోర్డు రికార్డుల బదిలీ

- పదేళ్లుగా పెండింగ్ సమస్యకు పరిష్కారం
- సీఎం చంద్రబాబు చొరవతో సానుకూలం
- బకాయి నిధుల సాధనకూ చర్యలు
- ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర విభజన అనంతరం ఏపీ వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన కీలక రికార్డులు, ఫైళ్లు, సర్వే ఫారంలు, జిల్లా వారీ గెజిట్లు, బోర్డు తీర్మానాల ప్రతులు, ఇతర ముఖ్య పత్రాలు గత పదేళ్లుగా తెలంగాణ వక్ఫ్ బోర్డు పరిధిలోనే ఉండిపోయిన విషయం తెలిసిందే. వక్ఫ్ చట్టం-1995 కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విభజన మార్గదర్శకాల ప్రకారం ఏపీకి సంబంధించిన అన్ని రికార్డులు, ఆస్తుల వివరాలు, సంబంధిత నిధులు ఏపీ వక్ఫ్ బోర్డుకు బదిలీ కావాల్సి ఉంది. గత కొన్నేళ్లుగా ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. అయితే తాను ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ అంశాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను తాను స్వయంగా కలిసి ప్రత్యేక దృష్టి సారించినట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి ఫరూక్ ప్రత్యేకంగా స్పందించి జోక్యం చేసుకోవడంతో పాటు సమస్య పరిష్కారానికి సహకారం అందించారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చివరకు ఓ మెమో ద్వారా హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు రికార్డు గదిని విడుదల చేసి తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సీఈవో అప్పగించాలని ఆదేశాలు జారీ చేయడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. తెలంగాణ వక్ఫ్‌బోర్డు వద్ద ప్రస్తుతం ఏపీ వక్ఫ్‌బోర్డుకు సంబంధించి మొత్తం 2971 ఫైళ్లు, 8 సర్వే కమిషనర్ రిపోర్ట్ పుస్తకాలు, 3 గెజిట్లు ఉన్నాయని తెలిపారు. రికార్డు రూమ్‌ను ఖాళీ చేసి రికార్డులను తెలంగాణ సీఈవోకు అందించిన తర్వాత ఏపీ రికార్డులను స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఇప్పటికే ఏపీ వక్ఫ్‌బోర్డు తరపున అధికార బృందాలను పంపించి రికార్డుల గుర్తింపు, ఇన్వెంటరీ, స్వీకరణ ప్రక్రియను వేగవంతం చేసినట్లు చెప్పారు. అదేవిధంగా ఏపీ వక్ఫ్‌బోర్డుకు రావాల్సిన బకాయి నగదు నిల్వలు, డిపాజిట్లు, ఇతర ఆర్థిక బకాయిలు రూ.55.5 కోట్లు ఉన్నాయని తెలిపారు. ఈ కీలక రికార్డులు వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, న్యాయపరమైన కేసుల నిర్వ హణ, సర్వే ధృవీకరణ, కేంద్ర ప్రభుత్వ ఉమీద్ పోర్టల్‌లో వివరాల అప్‌లోడ్‌కు అత్యంత అవసరమని పేర్కొన్నారు. రికార్డులతో పాటు ఏపీ వక్ఫ్ బోర్డుకు రావాల్సిన బకాయి నగదు నిల్వలు, డిపాజిట్లు, ఇతర ఆర్థిక అంశాలను కూడా తిరిగి సాధించేందుకు చర్యలు కొనసాగుతు న్నాయని వెల్లడించారు. ఆ బకాయిలను కూడా త్వరలోనే ఏపీ వక్ఫ్ బోర్డుకు తీసుకువచ్చేందుకు అన్ని స్థాయిల్లో చర్చలు, పరిపాలనా చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. ఏపీకి చెందిన ప్రతి వక్ఫ్ ఆస్తి, ప్రతి రికార్డు, ప్రతి రూపాయి ప్రజల హక్కు అని, వాటిని పూర్తిస్థాయిలో తిరిగి సాధించేందుకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## పర్యాటకాభివృద్ధికి రూ.428 కోట్లు

- ఏపీకి మంజూరు చేసిన కేంద్రం
- 8 ప్రాజెక్టుల పనులకు విడుదల

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్రం నుంచి 8 పర్యాటక ప్రాజెక్టులకు రూ.428 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. సూర్యలంక బీచ్, బొర్రా గుహలు, అఖండ గోదావరి, గండికోట, అన్నవరం, సింహాచలం, అహోబిలం, నాగార్జునసాగర్‌ల వద్ద ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తోంది. పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఆ పనులను పర్యవేక్షిస్తున్నారు. వచ్చే జూలై నాటికి వాటిని పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు.

# మత్స్యకారులకు చేయూతపై విషప్రచారమా?

- ఖాతాల్లో డబ్బు పడుతుంటే ఓర్వలేకపోతున్నారు
- అబద్ధాలతో మభ్యపెట్టాలనుకోవడం సిగ్గుచేటు
- వేట నిషేధ భృతిని రూ.20 వేలకు పెంచాం
- టీడీపీ హయాంలోనే డీజిల్ సబ్సిడీ పెంచాం
- మృతిచెందిన కుటుంబాలకు పరిహారం ఇస్తున్నాం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కావలి(చైతన్యరథం): కుక్క తోక వంకర..వైసీపీ నేతల బుద్ధి చిందర వందర అని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజలకు మంచి జరు గుతుంటే జీర్ణించుకోలేక అబద్ధాలు, విషప్రచారాలతో రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు వైసీపీ నేతలకు అలవాటేనని ధ్వజమెత్తారు. మత్స్యకారుల ఖాతాల్లో కోట్ల రూపాయల సంక్షేమ నిధులు నేరుగా జమ అవుతుంటే.. వాస్తవాలను వక్రీకరించి ప్రభుత్వంపై బురదజల్లడం వైసీపీకి, వారి మానస పుత్రిక, అబ ద్ధాల నిండు కుండ సాక్షి దినపత్రికకు అలవాటుగా మారిందన్నారు. గతంలో మత్స్యకారులను మోసం చేసి ఇప్పుడు వారిపై ప్రేమ నటించడం ప్రజలను మభ్యపెట్టే రాజకీయ డ్రామా తప్ప మరొకటి కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. మత్స్యకారుల సంక్షేమంపై అసత్యాలు ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందాల ని చూస్తున్న వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మంత్రి హెచ్చరించారు. గత ఐదేళ్లలో మత్స్య కారులను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూసిన వారు ఇప్పుడు మత్స్యకారుల సంక్షే మంపై మాట్లాడటం హాస్యాస్పదం. మా ప్రభుత్వం మాటలు కాదు... నేరుగా మత్స్యకారుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తోంది. గతంలో కేవలం బియ్యం పంపిణీతో సరిపెట్టారని, 2014-15లో రూ.2 వేల నగదు, 2016-18 మధ్య రూ.4 వేల సహాయం ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదని గుర్తు చేశారు. 2019లో వేట నిషేధ భృతిని రూ.10 వేలకు పెంచాం. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దాన్ని రూ.20 వేలకు పెంచి మత్స్యకార కుటుంబాలకు నిజమైన అండగా నిలిచిందని మంత్రి తెలిపారు. 2025-26 సంవత్సరంలో 1,21,433 మత్స్యకార కుటుంబాలకు రూ. 242.866 కోట్లు చెల్లించామని, 2026-27 సంవత్సరానికి మొత్తం 1,52,248 మంది మత్స్యకారులను గుర్తించి, అందులో 1,30,796 మందికి భృతి చెల్లింపుల కోసం సిఫార్సు చేశామని వెల్లడించారు. ఇందుకోసం రూ.261.592 కోట్ల బడ్జెట్ ప్రతి పాదించగా, ఇప్పటివరకు రూ.254.886 కోట్లు విడుదలైనట్లు తెలిపారు.

**డీజిల్ సబ్సిడీ పెంచింది టీడీపీ ప్రభుత్వమే**

కూటమి ప్రభుత్వం మత్స్యకారుల గడపకు సంక్షేమాన్ని తీసుకెళుతోంది. జాబితాలను పారదర్శకంగా ప్రచురిస్తూ ఫిర్యా దుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను కూడా ఏర్పాటు చేశాం. డీజిల్ సబ్సిడీపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. 2018-19 వరకు లీటరుకు కేవలం రూ.6.03 మాత్రమే సబ్సిడీ ఇచ్చాం. 2019 నుంచి దాన్ని రూ.9కు పెంచింది మా ప్రభుత్వమే. మోటరైజ్డ్ పడవలకు నెలకు 300 లీటర్లు, మెకనైజ్డ్ పడవలకు నెలకు 3000 లీటర్ల వరకు, వేట నిషేధ కాలం మినహా సంవ త్సరానికి 10 నెలల పాటు సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు.

హెచ్ఎస్‌డీ స్మార్ట్‌కార్డుల ద్వారా కొనుగోలు సమయంలోనే నేరు గా సబ్సిడీ అందే విధంగా వ్యవస్థను పారదర్శకంగా మార్చాం. రాష్ట్రవ్యాప్తంగా 98 హెచ్ఎస్‌డీ అవుట్‌లెట్లు, అందులో 8 ఆఫ్ కాఫ్ అవుట్‌లెట్ల ద్వారా సబ్సిడీ డీజిల్ అందుబాటులో ఉందని తెలిపారు. ప్రస్తుతం 21,093 చేపల వేట పడవలు హెచ్ఎస్‌డీ డీజిల్ సబ్సిడీ పొందుతున్నాయని, 2025-26లో ఈ సంఖ్య 21,935కు చేరిందని తెలిపారు. 2019-20 నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ.183.04 కోట్ల డీజిల్ సబ్సిడీ మత్స్య కారులకు అందించామని తెలిపారు.

**మత్స్యకారుల కుటుంబాలకు పరిహారం**

ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల కుటుంబా లకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు నిలిచిపోయాయన్న ఆరోపణలను కూడా ఆయన ఖండించారు. 2024-25లో 63 క్లెయిమ్‌లకు రూ.3.15 కోట్లు, 2025-26లో 113 క్లెయిమ్‌లకు రూ.5.65 కోట్లు చెల్లించామని తెలిపారు. 50 ఏళ్లు పైబడిన మత్స్యకారు లకు నెలకు రూ.4 వేల సామాజిక భద్రతా పింఛన్ అందిస్తు న్నామని తెలిపారు. 68,632 మంది లబ్ధిదారులకు రూ.330 కోట్లు చెల్లించామని తెలిపారు. రూ.2,419.61 కోట్లతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. విశాఖ, కాకినాడ, నిజాంపట్నం, మచిలీపట్నం తదితర ప్రాంతాల్లో మత్స్య మౌలిక సదుపాయాల అభివృద్ధి కొనసాగుతోందన్నారు. అబద్ధాలు, అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే రోజులు ముగిశాయి. గణాంకాలు, పారదర్శకత, ప్రత్యక్ష లబ్ధితో కూటమి ప్రభుత్వం మత్స్యకారుల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తోంది. మత్స్యకారుల సంక్షేమంపై ఎవరైనా విషప్రచారం చేస్తే ప్రజల ముందే అసలు నిజాలు బయటపెడతామని హెచ్చరించారు.

# ఆదరణ 3.0తో శాశ్వత ఉపాధి

- ఆధునిక పనిముట్లను అందజేస్తాం
- వృత్తి నైపుణ్యం పెంచుకునేలా శిక్షణ
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి(చైతన్యరథం): ఆదరణ 3.0 పథకం ద్వారా బీసీలకు శాశ్వత ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ పథ కం ద్వారా ఆధునిక పనిముట్లు అందజేస్తామని వివరించారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి మంగళవారం ఆదరణ 3.0 పథకం అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తొలుత ఆదరణ 3.0 పథకం అమలులో భాగంగా కులవృత్తులకు ఎటువంటి ఆధు నిక పరికరాలు ఇవ్వనున్నారో వివరించారు. యువతకు కూడా ఉపాధి లభించేలా యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ బీసీలకు ఆర్థిక మేలు కలిగించడంతో పాటు వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దా లన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. గతంలో ఆదరణ 1, ఆదరణ 2 పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేశారు. ఇప్పుడు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుడుతున్నారని, ఇందుకోసం రూ.1000 కోట్లు వెచ్చిస్తున్నారని వెల్లడించారు. వ్యక్తిగతంగా, గ్రూపులుగా లబ్ధి కలిగేలా ఆదరణ యూనిట్ల ఏర్పాటు చేయనున్న ట్లు వెల్లడించారు. కుల వృత్తిదారులకు ఆధునిక పనిముట్లు అందజేయనున్నామన్నారు. లబ్ధిదారులకు వృత్తి నైపుణ్యం పెంచు కునేలా శిక్షణ అందజేస్తామన్నారు. లబ్ధిదారులకు రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ఆదాయం వచ్చేలా యూనిట్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆదరణ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం ప్రభుత్వమే కల్పిస్తుందని తెలిపారు. ఇప్పటికే అన్ని బీసీ కులాల కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో ఆదరణ 3.0 పథ కంపై అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. యూనిట్ల మంజూరులో వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని సవిత వెల్లడించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఇతర అధికారులు, వివిధ బీసీ కార్పొరేష న్ల చైర్మన్లు పేరేపి ఈశ్వర్, మల్లెల ఈశ్వరరావు, ఆకాశపు స్వామి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండ

**- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**

**- తీర ప్రాంత గ్రామాల్లో పర్యటన**



కొండపి(చైతన్యరథం): నియోజకవర్గంలోని పాకల, ఊళ్లపా లెం మత్స్యకార గ్రామాల్లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మంగళవారం పర్యటించారు. వేట నిషేధ భృతి నిధుల విడుదలతో మత్స్యకారులు సంబరాలు చేసు కోగా మంత్రి ఆ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని మంత్రి వివరించారు. ఎన్నికల్లో చెప్పిన మాటకు కట్టుబడి మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఆర్థిక భరోసా ఇస్తున్నాం. మత్స్యకారుల సేవలో పథకంతో 1,30, 796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్లు లబ్ధి చేకూ రింది. మత్స్యకారులకు 60 శాతం సబ్సిడీతో మెకనైజ్డ్ బోట్లు ఇస్తాం. పొరుగు రాష్ట్రాల బోట్లు మన జలాల్లోకి ప్రవేశించ కుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటాం. జువ్వల దిన్నెలో రూ.288 కోట్లలో షిప్పింగ్ హార్బర్ నిర్మిస్తున్నాం, 87% పనులు పూర్తయ్యాయి. షిప్పింగ్ హార్బర్ పూర్తి చేసి మత్స్యకా రుల జీవితాల్లో సీఎం చంద్రబాబు వెలుగులు నింపేందుకు కంకణం కట్టుకున్నారు. మత్స్యకారులకు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

# మోడల్ స్కూల్స్‌లో కాంట్రాక్ట్ సిబ్బంది సేవల పొడిగింపు

అమరావతి(చైతన్యరథం): ఏపీ మోడల్ స్కూల్స్‌లో కాంట్రాక్ట్ సిబ్బంది సేవలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పొడిగించింది. 123 మంది ఫిజికల్ డైరెక్టర్లు, 120 మంది కంప్యూటర్ టీచర్ల సేవలను పునరుద్ధరించింది. 2026 జూన్ 1వ తేదీ నుంచి 2027 ఏప్రిల్ 30వ తేదీ వరకు 11 నెలల పాటు సేవలకు అనుమతి ఇచ్చింది. అకడమిక్ ఇయర్ 2026-27 కోసం కాంట్రాక్ట్ సిబ్బందికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఒక నెల విరామంతో సేవల కొనసాగింపునకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జీఓ ఆర్టీ నంబర్-51ను స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ విడుదల చేసింది. ఈ మేరకు ఫైనాన్స్ శాఖ అను మతితో ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

**- ఎన్టీఆర్ వైద్యసేవ అనుబంధ ఆస్పత్రులకు నిధులు**

**- రూ.919.13 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు**

**- బకాయిల చెల్లింపునకు చర్యలు**




అమరావతి (చైతన్యరథం): ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు అను బంధ ఆస్పత్రులకు రూ.919.13 కోట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. బకాయిల చెల్లింపుల హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. ట్రై-పార్టీ బిల్ డిస్కౌంటింగ్ విధానంలో నిధులు విడుదల చేసినట్లు వివరించారు. 785 ప్రైవేట్ ఆస్పత్రులు బిల్ డిస్కౌంటింగ్‌కు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఆస్పత్రుల ఖాతాల కు ఇప్పటికే రూ.919.13 కోట్లు జమ చేశామని మంత్రి సత్యకు మార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సీఈఓ చక్రధరబాబు.. మంత్రికి నివేదిక అందజేశారు. ఆస్పత్రుల విజ్ఞప్తి మేరకు వేగంగా బకాయిలు చెల్లించామని తెలిపారు. ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేశారని తెలిపారు. ట్రస్టు - ఆస్పత్రులు - పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ మధ్య ఒప్పందాలు జరిగాయని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేట్ ఆస్పత్రులకు మొత్తం రూ.5,556 కోట్లు చెల్లించామని తెలిపారు. అదనంగా మరో రూ.919.13 కోట్లు విడుదల చేశామని వివరిం చారు. ఆరోగ్య సేవల బలోపేతానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# పల్లె ప్రగతికి పారదర్శక సర్వే

- గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన
- జియోట్యాగ్‌తో రోడ్ల పర్యవేక్షణ, డూప్లికేషన్‌కు చెక్
- గిరిజన ప్రాంతాలకు మ్యాజిక్ డ్రైన్స్ విస్తరణ
- పరిమితి మేరకే ఉపాధి హామీ నిధులు
- వీబీ జీ రామ్ జీ పనులకు కార్యాచరణ
- ప్రత్యేక సమీక్షలో పవన్‌కళ్యాణ్ ఆదేశం



అమరావతి(చైతన్యరథం): గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం అత్యంత పారదర్శకంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు ఏమిటి? ఇంకా ఎలాంటి అవసరాలు ఉన్నా యనే వివరాలు, పంచాయతీ భూములు, పోరంబోకు స్థలాలు, పశువుల మేత మైదానాలు, స్మశాన వాటికల పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ సర్వే నివేదికలు ఆధారంగా గ్రామాల్లో భూములకు రక్షణ కల్పించడంతో పాటు ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించేలా నూతన ఆదాయ వనరులను సృష్టించవచ్చని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో మంగళవారం క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. పల్లె పండుగ 1, 2 కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో జరుగుతున్న ప్రగతిపై సుదీర్ఘంగా చర్చించారు. పల్లె పండుగ తొలి విడతలో అనుకున్నట్లుగానే పూర్తిగా 4 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం పూర్తయింది. అలాగే రెండో విడతలో 2,750 కిలోమీటర్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టు కోగా, అంతకంటే ఎక్కువగా 3,580 కిలోమీటర్ల మేర రోడ్లను నిర్మించాం. మొదటి విడతలో 22,500 గోకులాలు నిర్మించాలనే లక్ష్యానికి గానూ 22,514 పూర్తి చేశాం. రెండవ విడతలో 15 వేల లక్ష్యానికి గానూ 15,303 గోకులాలు నిర్మించాం. పశువుల తాగునీటి అవసరాల కోసం 15 వేల లక్ష్యానికి 15,188 నీటి తొట్టెలు నిర్మించాం. మొదటి విడతలో 20 వేల ఫార్మ్ పాండ్స్ లక్ష్యానికి 21 వేలు పూర్తి చేశాం. రెండో విడతలో ఈ పనులను భారీగా పెంచి 81 వేలు లక్ష్యానికి 86 వేలు ఫార్మ్ పాండ్స్ కుంటలు తవ్వించాం. గ్రామాల్లో మురుగునీటి సమస్య నివారణకు పల్లె పండుగ 2.0 కింద సరికొత్తగా 59 కిలోమీటర్ల మేర మ్యాజిక్ డ్రైన్స్ నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే క్షేత్రస్థాయిలో 32.30 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు.

### మ్యాజిక్ డ్రైన్లను విస్తరించాలి

గ్రామాల్లో మురుగునీటి సమస్యను శాశ్వతంగా అరికట్టేందుకు మ్యాజిక్ డ్రైన్స్ విధానాన్ని మరింత ఎక్కువ గ్రామాల్లో ప్రవేశపె ట్టాలి. నల్లరేగడి నేలలు, డెల్టా ఏరియాల్లో నీరు ఎక్కువగా నిల్వ ఉంటుంది కాబట్టి అక్కడి భూములకు తగినట్లుగా ఈ మ్యాజిక్ డ్రైన్లను నిర్మించాలి. కొండలు, గుట్టలతో కూడిన మారుమూల గిరిజన గ్రామాల్లో కూడా పరిశుభ్రతను పెంచేందుకు ఈ సరికొత్త డ్రైనేజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలి. ఈ పనులు చాలాకాలం మన్నేలా, శాస్త్రీయంగా ఉండటం కోసం నిపుణులైన ఇంజనీర్లు, పారిశుధ్యం-ప్రజారోగ్య నిపుణులు సలహాలు, సూచన లు కచ్చితంగా తీసుకోవాలని సూచించారు.

### రోడ్ల నాణ్యతపై రాజీపడొద్దు

గ్రామాల్లో నిర్మించే సీసీ రోడ్లు దీర్ఘకాలం మన్నేలా ఉండాలి. రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి. పల్లె ప్రజలకు నాణ్యమైన, దీర్ఘకాలం మన్నే రహదారులను అందించడమే లక్ష్యంగా రోడ్లకు జియో మానిటరింగ్ సిస్టమ్‌ను తీసుకొచ్చాం. రోడ్ల పర్యవేక్షణ, డూప్లికేషన్‌కు చెక్ పెట్టేందుకు ఈ డిజిటల్ పద్ధతి సహాయపడుతుంది. ఏ గ్రామంలో ఏ ప్రాంతంలో ఎంతవరకు రోడ్డు పనులు జరిగాయో శాటిలైట్, జియో ట్యాగింగ్ ద్వారా క్షేత్రస్థాయిలో కచ్చితంగా తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికత ద్వారా సేకరించిన వివరాల ఆధారంగా ఆయా గ్రామాల్లోని రోడ్ల ను ఇతర ముఖ్యప్రాంతాల రోడ్లతో సులభంగా అనుసంధానం చేయవచ్చు. ప్రజలు కూడా రోడ్ల యొక్క ప్రస్తుత స్థితిగతులను ఆన్‌లైన్ ద్వారా నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

నిర్దేశించిన పనులకే అనుమతులు

ఉపాధి హామీ నిధులను ప్రభుత్వ నిర్దేశించిన బడ్జెట్ పరిమితి వరకే జిల్లా కలెక్టర్లు మంజూరు చేయాలి. అంతకు మించి అదనం గా ఇవ్వడం వల్ల ప్రభుత్వ లెక్కలకు, క్షేత్రస్థాయి ఖర్చులకు పొంత`న లేకుండా పోయి నిధుల దుర్వినియోగానికి, ఆడిట్ ఇబ్బందు లకు దారితీస్తుంది. అలాగే ఉపాధి హామీ మార్గదర్శకాల ప్రకారం అనుమతించిన పనులను మాత్రమే గ్రామాల్లో చేపట్టాలి. ప్రభుత్వ నిబంధనల జాబితాలో లేని ఎలాంటి ఇతర పనులను ఉపాధి హామీ కింద చేయడానికి వీలు లేదు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (వీబీ-జీ రామ్ జీ) చట్టాన్ని స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో పనులను సమర్థవంతంగా చేపట్టేందుకు తగిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో పంచా యతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్‌దండే, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ పాల్గొన్నారు.

# ఐదేళ్లు ప్రజల జేబులు ఖాళీ చేసి ఇప్పుడు డ్రామాలా

## వైసీపీ కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజం



మంగళగిరి (చైతన్యరథం): పెట్రోలు, డీజిల్ ధరలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ధర్నాలను చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోంది... ఇదంతా ఒక పెద్ద డ్రామాలా ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన దోపిడీని ఎండగట్టారు. 'జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2024కు ముందు పెట్రోల్, డీజిల్ ధరల్లో ఈ దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను నెం.1 స్థానంలో నిలబెట్టారు. అడ్డగోలుగా రోడ్ సెస్ వేసి వ్యాట్ పెంచి సామాన్య ప్రజలపై భారం మోపాడు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు దేశవ్యాప్తంగా ఒక 3 రూపాయలు, ఈరోజు ఒక 97 పైసలు పెంచిన మాట నిజమే. కానీ, దాన్ని పట్టుకుని మీరు ఈరోజు రోడ్లెక్కి ధర్నాలు చేస్తారా? అసలు ఆనాటి మీ బాదుడుకు, ఈనాటి మీ ధర్నాలకు ఏమైనా సంబంధం ఉందా.' అని ప్రశ్నించారు.

### రాష్ట్రాన్ని లూటీ చేశారు

'ఆనాడు జగన్ రెడ్డి పెంచిన ధరలతో సరిహద్దు జిల్లాల ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఆ రోజుల్లో విజయవాడ, విశాఖల్లో లీటరు పెట్రోల్ ధర 111.50 నుంచి 112 ఉండేది. అదే సమయంలో తెలంగాణలో 109, కర్ణాటకలో 101 మాత్రమే. అంటే మన పక్కనున్న కర్ణాటక కంటే ఏపీలో లీటరుకు 11 ఎక్కువ వసూలు చేశారు. నేను నా కుమారుడి ఇంటికి బెంగళూరు వెళ్లేటప్పుడు.. వస్తూ వస్తూ చిత్తూరు బార్డర్ అవతల ఉన్న కర్ణాటక లాస్ట్ పెట్రోల్ బంకులో కార్ ఫుల్ ట్యాంక్ చేయించుకుని వచ్చేవాడిని. ఎందుకంటే లీటర్‌కు 11 మిగిలితే... ఒక 50 లీటర్లు కొట్టిస్తే ఇంచుమించు 550 రూపాయలు మిగిలేవి. అంత దారుణంగా రాష్ట్రాన్ని లూటీ చేశారు. వైసీపీ హయాంలో ఆంధ్రాలో డీజిల్ ధర 99.50 ఉంటే, కర్ణాటకలో 87.89, తెలంగాణలో 97.82, తమిళ నాడులో మనకంటే 5 తక్కువగా ఉండేది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక.. ఈ రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వంలో పెట్రోల్ మీద గానీ, డీజిల్ మీద గానీ ఒక్కటంటే ఒక్క పైసా కూడా రేటు పెంచలేదు. మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి పెంచిన పాత ధరల పాపమే ఇప్పటికీ కొనసాగుతుంటే.. ఆ ధరల మీదే మీరు ఈరోజు సిగ్గులేకుండా ధర్నాలు చేస్తున్నారు' అని ధ్వజమెత్తారు.

### కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం

పొరుగున ఉన్న తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాల్లో లేని విధంగా.. ఏపీలో విస్కీ, బ్రాందీ, బీర్లపై 'జగనన్న టాక్స్' పేరుతో రేట్లను విపరీతంగా పెంచేశారు. రేట్లు పెంచితే జనం మందు తక్కువ తాగుతారనే వింత సాకుతో ఇష్టం వచ్చినట్టు రేట్లు పెంచి బాదారు. ఇక్కడ రేట్లు భరించలేక, నచ్చిన బ్రాండ్లు దొరక్క జనం పక్క రాష్ట్రాల నుంచి తెచ్చుకోవడం మొదలుపెట్టారు. అది గమనించి మొదట బోర్డర్లలో 'మూడు బాటిళ్లకు మించి తేవద్దు' అని రూల్ పెట్టారు. ఆ తర్వాత ఆ చట్టాన్ని కూడా మార్చేసి పక్క రాష్ట్రం నుంచి ఒక్క బాటిల్ కూడా తెచ్చుకోకుండా ఆంక్షలు పెట్టారు. మందు తాగే అలవాటు ఉన్నవాళ్లకు తమకు నచ్చిన బ్రాండ్ ఎంచుకునే స్వేచ్ఛ లేకుండా చేశారు. "మేం ఏ బ్రాండ్ స్లిప్ వేసి అమ్మితే.. అదే తాగాలి.. మేం చెప్పిన మందే కొనాలి" అంటూ నాసిరకం, కల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారు. గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో 30వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోగా లక్షల మంది ఆసుపత్రుల పాలయ్యారు.

### వైసీపీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు

మీ హయాంలో ఇన్ని అరాచకాలు చేసి జనాన్ని ఇబ్బంది పెట్టి.. ఈరోజు ఏ మొహం పెట్టుకుని రోడ్లెక్కి ధర్నాలు చేస్తున్నారు? జనం మధ్యలోకి వెళ్లడానికి మీకు అస్సలు సిగ్గు అనిపించడం లేదా? గత ఐదేళ్లలో వైసీపీ చేసిన దుర్మార్గాలు, అరాచకాలను గుర్తు చేసుకుంటే.. ఆ పార్టీని వెంటనే రద్దు చేయాలి. అసలు రాజకీయాల్లో ఉండే అర్హతనే ఆ పార్టీ కోల్పోయింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2012 నుంచి 13 సీబీఐ కేసుల్లో, రూ.43వేల కోట్ల అవినీతి ఆరోపణల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులు మొదలై ఇప్పుడు 15వ సంవత్సరం నడుస్తోంది. ఇదేమీ చిన్న విషయం కాదు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కింది కోర్టులు ఈ కేసుల విచారణను వేగవంతం చేస్తాయని, త్వరలోనే న్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రజలంతా ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. అడ్డగోలుగా రేట్లు పెంచి అరాచకాలు చేసిన మీరే.. ఈరోజు రోడ్లెక్కి ధర్నాలు చేస్తుంటే సిగ్గుతో తలదించుకోవాలి. మేము బటన్ నొక్కి (నవరత్నాల డబ్బులు) ఇస్తున్నాం కాబట్టి.. ప్రజలు మా కాళ్ల కింద పడి ఉండాలి" అనే అహంకారంతో ఆనాడు వైసీపీ ప్రభుత్వం వ్యవహరించింది. ఇన్ని దారుణాలు చేసి ఈరోజు మళ్లీ మీరే రోడ్లెక్కి నీతులు చెబుతుంటే నవ్వాలో, ఏడవాలో ప్రజలకు అర్థం కావట్లేదు. జనం అంతా గమనిస్తున్నారు. రాబోయే రోజుల్లో మీకు మళ్లీ గట్టిగా బుద్ధి చెప్తారు. నిన్న వైసీపీ చేసిన కార్యక్రమాలు సూపర్ సక్సెస్ అని చెప్పుకుంటున్నారు కానీ, నిజానికి అవి అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. ఏ జిల్లాలో చూసినా వంద, నూట యాభై మంది జనాన్ని పోగేయడమే గగనమైపోయింది. ధర్నాలు చేస్తుంటే మీవాళ్లే ఒకరి చెవులో ఒకరు గుసగుసలాడుకుంటున్నారు. "అయ్యా.. అసలు ధరలు పెంచింది మనమే కదా, ఇప్పుడు ఈ ధర్నాలేంటి? ఏంది మనకి ఈ కర్మ" అని సొంత పార్టీ వాళ్లే తలలు పట్టుకుని వెనక్కి వచ్చేస్తున్నారు. ఇదీ ఈరోజు వైసీపీ పరిస్థితి' అని చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

చైతన్యరథం

# ఎంఎస్ఎంఈ పార్కులను త్వరగా పూర్తిచేయాలి

- రెండునెలల్లో కొలిక్కితెచ్చి నివేదిక పంపాలి
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశం
- 25న సీఎం చంద్రబాబు ఈవెంట్‌పై చర్చ



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ దశల్లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం మంగళగిరి ఏపీఐఐసీ కార్యాలయంలో ఎంఎస్ఎంఈ పార్కులపై జరిగిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ వివిధ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న పార్కుల పురోగతి, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. చాలా జిల్లాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల పనులు నత్తనడకగా ఉన్నా యని.. వచ్చే రెండు నెలల్లో వాటిని ఓ కొలిక్కి తేవాలని సూచించా రు. పార్కుల్లో రహదారులు, విద్యుత్, డ్రైనేజ్‌తో పాటు పూర్తి మౌలిక సౌకర్యాలు కల్పించేలా జిల్లా అధికారులు హెడ్ ఆఫీస్ చీఫ్ ఇంజనీర్లతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని ఆదేశించా రు. ఏపీఐఐసీ జోనల్ అధికారులు పార్కులను సందర్శించి పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు హెడ్ ఆఫీస్‌తో సమన్వయం చేసుకుం టూ నివేదికలు పంపాలని ఆదేశించారు. పూర్తయిన, నిర్మాణ దశలో ఉన్న పార్కుల స్థితిగతులను ఎప్పటికప్పుడు డ్యాష్‌బోర్డులో పొందుపరచాలని వీసీఎండీని ఆదేశించారు. 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఔత్సాహికులకు నిర్ణీత సమయంలో అందుబాటులోకి తీసుకువచ్చే విషయంలో ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగా ఏపీఐఐసీ, పరిశ్రమల శాఖ వేగంగా పనిచేయాలని ఆదేశించారు. అలాగే ఈ నెల 25న విజయవాడ స్వరాజ్ మైదానంలో ముఖ్య మంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగే ఎంఎస్ఎంఈ కార్యక్రమ నిర్వహణపై ఏపీఐఐసీ, ఎంఎస్ఎంఈ తీసుకోవాల్సిన కార్యాచరణ సమీక్షించారు. అదేరోజు మరిన్ని ఎంఎస్ఎంఈ పార్కులను ముఖ్యమంత్రి ప్రారంభించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందు బాటులోకి తీసుకువస్తారని ప్రకటించారు. ఈ సమీక్షలో వీసీఎండీ దినేష్‌కుమార్, ఏపీఎంఎస్ఎండీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో విశ్వ, సెక్రటరీ ఇండస్ట్రీస్ యువరాజ్, ఏపీఐఐసీ ఇంజనీ రింగ్ సిబ్బందితో పాటు, జిల్లా జోనల్ మేనేజర్లు ఆన్‌లైన్‌లో సమీక్షలో పాల్గొన్నారు.

# వైసీపీ అరాచకానికి నిదర్శనం సుబ్రహ్మణ్యం హత్య

- వారి కుటుంబానికి అండగా ఉంటాం
- అనంత్‌బాబుకు కఠిన శిక్ష పడాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు




విశాఖపట్నం (చైతన్యరథం): వైసీపీ మాజీ ఎమ్మెల్సీ అనంత్ బాబు చేతిలో కిరాతకంగా హత్యకు గురైన దళిత యువకుడు సుబ్రహ్మణ్యంకు గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నివాళులర్పించారు. గాజువాక నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత యువకుడు, డ్రైవర్ సుబ్రహ్మణ్యంను అత్యంత అమానుషం గా హత్య చేసి "డోర్ డెలివరీ" చేసిన ఘటన వైసీపీ పాలనలో సాగిన అరాచకాలకు పరాకాష్టగా నిలిచిందని తీవ్రంగా విమ ర్శించారు. అధికార అహంకారంతో చట్టాలను చేతుల్లోకి తీసుకు ని దళిత బిడ్డ ప్రాణాన్ని బలిగొన్న ఈ ఘటనను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. ఈ ఘటనకు ప్రధాన కారకుడైన అనంత్‌బాబుకు చట్టపరంగా కఠిన శిక్ష పడాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నేరస్తులకు అండదండలు ఉండేవని, అధికార పార్టీ నేతలకో చట్టం.. సామాన్య ప్రజలకు మరో చట్టం అన్నట్లుగా నాటి పాలన సాగిందని విమర్శించారు. దళితుల ఓట్లతో గెలిచి వారిపైనే నేరాలకు పాల్పడిన పార్టీ వైసీపీ అని ధ్వజమెత్తారు. దళిత సంక్షేమం పేరుతో మోసపూరిత రాజ కీయాలు చేస్తూ, ఆచరణలో మాత్రం దళితులను అణగదొక్కిన చరిత్ర జగన్‌రెడ్డి ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. చట్టాలకు, రాజ్యాంగానికి విలువ ఇవ్వకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడిన వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు ఇప్పటికే గట్టి తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం సామాన్యులు, బడుగు బలహీన వర్గాల రక్షణకు కట్టుబడి ఉందని, దళితులకు పూర్తి న్యాయం జరిగేలా ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశా రు. సుబ్రహ్మణ్యం కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు.

# ఏపీ మోడల్‌కు కేంద్రం ఆమోదం

- 10 శాతం బ్రోకెన్ రైస్‌కు అంగీకారం
- వచ్చే ఖరీఫ్ నుంచి దేశవ్యాప్తంగా అమలు
- ప్రజలకు మరింత నాణ్యమైన బియ్యం సరఫరా
- ఉప్పుడు బియ్యం సేకరణకు ప్రభుత్వం నిర్ణయం
- రక్షణ దళాల 'స్టోర్స్'లో అరకు కాఫీకి చర్యలు



న్యూఢిల్లీ/అమరావతి(చైతన్యరథం): కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని మంత్రి నాదెండ్ల మనోహర్ ఢిల్లీలో కలిసి ముఖ్యమైన అంశాలపై చర్చించారు. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ), కేంద్ర ప్రజా పంపిణీ వ్యవస్థ, ఆహార శాఖ ఉన్నతాధికారులతో కూడా ఏపీ మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా 'ప్రజా పంపిణీ వ్యవస్థ' ద్వారా సరఫరా చేసే బియ్యంలో '10 శాతం' నూకల (బ్రోకెన్ రైస్) విధానానికి కేంద్రం అంగీకారం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతంగా అమలు చేసిన 10 శాతం నూకల పైలట్ ప్రాజెక్టును కేంద్ర ఉన్నతాధికా రులతో సమగ్రంగా చర్చించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రజలకు అత్యంత నాణ్యమైన బియ్యం సరఫరా చేయ డమే లక్ష్యంగా ఈ విధానానికి కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి దేశ వ్యాప్తంగా 10 శాతం నూకల విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అమలవుతున్న 25 శాతం నూకల విధానానికి బదులుగా 10 శాతం నూకల విధానం అమలు చేయడం ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన బియ్యం సరఫరా అవుతుందని తెలి పారు. బియ్యం పంపిణీ సక్రమంగా సద్వినియోగం అయ్యేలా చూడటమే ప్రధాన లక్ష్యంగా ఏపీలో ఈ విధానాన్ని విజయవంతం గా అమలు చేశామన్నారు. ఏపీ స్ఫూర్తిగా నిలిచి దేశవ్యాప్తంగా ఈ విధానం అమలు కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఏపీలో వచ్చే ఖరీఫ్ పంట సన్నద్ధతపైనా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో చర్చించినట్లు చెప్పారు. పౌరసరఫరాల విభాగం ద్వారా బయటకు వెళ్లే ప్రతి బియ్యం బస్తాను గుర్తించేలా చర్యలు తీసుకున్నట్లు తెలి పారు. ఈ రబీ సీజన్‌లో ఏపీ నుంచి పెద్ద మొత్తంలో ఉప్పుడు బియ్యం(బాయిల్డ్ రైస్) దిగుబడి అయిందన్నారు. దీనిలో భాగంగా 2 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరణకు కేంద్రం ఇప్పటికే అంగీకారం తెలిపిందని అన్నారు. మరో 2 లక్షల మెట్రిక్ టన్నుల ఉప్పుడు బియ్యం సేకరించేందుకు కూడా కేంద్రం అంగీక రించినట్లు చెప్పారు. రక్షణ దళాలకు చెందిన అన్ని 'స్టోర్స్'లో అరకు కాఫీ లభించేలా చర్యలు తీసుకుంటామని కేంద్రం హామీ ఇచ్చిందని మనోహర్ వెల్లడించారు.

# ఆరోగ్య వివరాల డిజిటలైజేషన్‌లో ఏపీ భేష్

- ఈ ప్రిస్క్రిప్షన్, ల్యాబ్‌టెస్టుల్లో ముందంజ
- ఎన్ఐసీ జాతీయస్థాయి అధికారుల ప్రశంసలు

అమరావతి (చైతన్యరథం): రోగుల ఆరోగ్య వివరాలను డిజిట లీకరణ (ఈ-హాస్పిటల్) చేయడంలో పొరుగు రాష్ట్రాలతో పోల్చితే ఏపీ ప్రభుత్వం ముందంజలో ఉందని వైద్య, ఆరోగ్య శాఖ, జాతీయ సూచన విజ్ఞాన కేంద్రం (నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్) వెల్లడించింది. ఓపీ, ఐపీ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఇ-ప్రిస్క్రిప్షన్, అభా ఐడీల నేరుగా అనుసంధానం చేయడంలో ముందు ఉన్నట్లు తెలిపింది. విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాల యంలో బుధవారం వైద్య, ఆరోగ్య శాఖ, ఎన్ఐసీ ఆధ్వర్యంలో బోధనాసుపత్రులు, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ ఆసుపత్రుల సూపరిం టెండెంట్లు, వైద్యులు, సీనియర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్లకు ఈ-హాస్పిటల్ విధానం అమలు, ఉపయోగాలపై రెండురోజుల కార్య శాల మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఎన్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సి.జె.ఆంటోనిలి (హెడ్ ఆఫ్ గ్రూపు), డిపార్ట్ మెంట్ హెచ్‌వోడీ రవీంద్రకుమార్ మాట్లాడుతూ 'నెక్స్ట్ జెన్ ఈ హాస్పిటల్ హెచ్ఎంఐఎస్' (ఆన్‌లైన్ వెబ్ అప్లికేషన్)లో రోగుల వివరాలను పక్కగా నమోదుచేయడం ద్వారా దేశంలో ఎక్కడికి వెళ్లినా రోగి అనుమతితో ఏబీడీఎం నిబంధనలకు అనుగుణంగా ఉండే ఆసుపత్రులలో అభా నెంబరుతో ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల ఆధారంగా చికిత్స పొందే అవకాశం ఉందని చెప్పారు. "దేశ వ్యాప్తంగా 4,003 ప్రభుత్వ ఆసుపత్రులు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద 'నెక్స్ట్ జెన్ ఈ-హాస్పిటల్ హెచ్ఎంఐఎస్'కు అనుసంధానం అయ్యాయి. ఇందులో రాష్ట్రం నుంచి బోధనాసు పత్రులు, ఇతర స్పెషాలిటీ ఆసుపత్రులు 39, జిల్లా 9, ఏరియా 54, కమ్యూనిటీ ఆసుపత్రులు 179 ఉన్నాయి. ఈ ఆసుపత్రులకు వచ్చే రోగులు ఓపీ, ఐపీలో పొందుతున్న చికిత్స వివరాలు, ల్యాబ్, రేడియాలజీ పరీక్షల వివరాలు ఆన్‌లైన్ నమోదవుతున్నాయి. ఇలాంటి చర్యల్లో రాష్ట్రంలో ముందంజలో ఉంది. ఈ విధానం ప్రారంభమైనప్పటి నుంచి ఓపీలో 60.1 కోట్ల వరకు దేశ వ్యాప్తం గా రిజిస్ట్రేషన్లు జరిగితే ఇందులో రాష్ట్ర వాటా 10% (6.17 కోట్లు) వరకు ఉంది. ఐపీడీ కేటగిరిలో 1.82 కోట్ల రిజిస్ట్రేషన్లు జరిగితే ఇందులో 35.36 లక్షలు రాష్ట్రం నుంచి (20%) వరకు ఉన్నాయి. రాష్ట్రంలో సగటున ప్రతిరోజూ 10 వేల ఐపీడీ కేసులు రిజిస్ట్రేషన్లు (అడ్మిషన్లు) జరుగుతున్నాయి. రేడియాలజీ విభాగంలో 1.62 కోట్ల వరకు పరీక్షలు జరిగితే ఇందులో 50% రాష్ట్రం నుంచి జరుగుతున్నాయి. 4.88 కోట్ల ల్యాబ్ టెస్టుల ఫలితాలను ఆన్‌లైన్‌లో రికార్డు చేశారు. ఇందులో రాష్ట్రం నుంచి 3.52 కోట్లు (72%) వరకు జరిగాయి.

### 'ఈ-ప్రిస్క్రిప్షన్లో 70% నమోదు

జాతీయ స్థాయిలో ఈ ప్రిస్క్రిప్షన్ విధానం అమలులో రాష్ట్రం మరింత ముందంజలో ఉంది. జాతీయ స్థాయిలో 2.91 కోట్ల ప్రిస్క్రిప్షన్లను ఎలక్ట్రానిక్ విధానంలో ఇవ్వగా రాష్ట్రంలో ఈ సంఖ్య 70% (2.03 కోట్లు) ఉంది అభా ఆధారంగా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను సృష్టించడంలో ఏపీ మంచి పురోగతి సాధిస్తోందని వివరించారు.

### స్పీచ్ టూ టెక్స్ట్

రోగికి, వైద్యులకు మధ్య జరిగే సంభాషణల ఆధారంగా రోగికి ఉన్న వ్యాధులను గుర్తించి వారి వైద్య రికార్డులను సృష్టించడానికి, వైద్యులు భౌతికంగా రాయవలసిన పని లేకుండా ఉపయోగించే సాఫ్ట్‌వేర్ అందుబాటులో ఉంచామని వివరించారు. వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ నెక్స్ట్ జెన్ అప్లికేషన్ ద్వారా వైద్య సిబ్బందిలో జవాబుదారీతనాన్ని పెంచుతున్నామని తెలిపారు. ఎన్ఐసీ రాష్ట్ర సూచన, విజ్ఞాన కేంద్రం ఆఫీసర్ సుబ్బా రావు మాట్లాడుతూ 'స్పీచ్ టూ టెస్టు' (రోగులు, వైద్యుల మధ్య జరిగే సంభాషణ) గుంటూరు, విజయవాడ జీజీహెచ్‌లలో జరుగు తుందని తెలిపారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి, విజయవాడ జీజీహెచ్లో ఫుల్లీ ఆటోమేటిక్ ఎనలైజర్స్ ద్వారా జరిగే రకరకాల పరీక్షల ఫలితాలు నేరుగా సదరు వైద్యులకు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈ సదస్సులో డీఎంఈ రఘునం దన్, అదనపు డీఎంఈ డాక్టర్ రాధికారెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సదస్సులో వివిధ ఆసుపత్రుల సూపరింటెం డెంట్లు నెక్స్ట్ జెన్ ఈ-హాస్పిటల్ విధానం అమలు, ఉపయోగాలు, సాంకేతిక సమస్యలు, పరిష్కారం గురించి అడిగి తెలుసుకున్నారు.




# తిరుపతిలో మత్స్యకారుల సేవలో ప్రారంభం

**- 3,099 మంది లబ్ధిదారుల ఖాతాల్లో నగదు**

**- పాల్గొన్న మంత్రి అనగాని సత్యప్రసాద్**

తిరుపతి(చైతన్యరథం): మత్స్యకార సేవలో పథకం కింద చేపల వేట నిషేధ కాలంలో జీవనోపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబా లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం మత్స్య కారుల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంట గ్రామం నుంచి లాంఛనంగా ప్రారంభించగా జిల్లా కలెక్టరేట్ నుంచి మంత్రి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ ఎల్.సు బ్బారాయుడు, చంద్రగిరి, శ్రీకాళహస్తి, గూడూరు, వెంకటగిరి, సత్యవేడు ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, పాశం సునీల్‌కుమార్, కురుగొండ్ల రామకృష్ణ, ఆదిమూలం, తుడా చైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డి తదితరులు వర్చువల్‌గా పాల్గొని వీక్షించారు. ఈ పథకం ద్వారా 2026-27 సంవత్సరానికి సంబంధించి తిరుపతి జిల్లాలో 3,099మంది మత్స్యకారులకు మొత్తం రూ.6.19కోట్లు డిబిటి ద్వారా రైతుల ఖాతాలకు



నేరుగా జమ అవుతు న్నాయి. మత్స్యకారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం పొందుతున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ సముద్ర మత్స్య సంపద సంరక్షణ, చేపల జాతుల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి సంవత్స రం ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజులపాటు సముద్ర చేపల వేట నిషేధ కాలాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కాలంలో జీవనో పాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలకు "మత్స్యకార సేవలో" పథకం ద్వారా రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకా రుల హక్కులను హరించే విధంగా ఉన్న జీవో నెం.217ను రద్దు చేసి చెరువుల హక్కులను పునరుద్ధరించామని చెప్పారు. ట్రాన్స్‌పాండర్లు, బోట్లు, నెట్లు, ఎరేటర్లు తదితర పరికరాలను సబ్సిడీపై అందిస్తున్నామని తెలిపారు.

**జిల్లాలకు హైస్పీడ్ బోట్లు**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల తమిళనాడు బోట్ల అక్రమ ప్రవేశాలను అరికట్టేందుకు ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించి ప్రతి జిల్లాకు ఒకటి నుంచి రెండు హైస్పీడ్ బోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 650 హార్స్ పవర్ సామర్థ్యంతో ఉన్న ఈ బోట్లను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. బోట్ల నిర్వహణ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పుడిరాయ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, అదే ప్రాంతంలో రూ.24 కోట్లతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటు కోసం టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

# కొడాలి నాని, వల్లభనేని వంశీ అనుచరుల కిడ్నాప్, దౌర్జన్యం

- **గ్రీవెన్స్‌లో గుడివాడ వాసి ఫిర్యాదు**
- **వైసీపీ నేతల భూదాహం... సీలింగ్ భూమిలో అక్రమ నిర్మాణాలు**
- **తప్పుడు రికార్డులతో భూమి ఆక్రమణ... న్యాయం చేయాలని వినతి**
- **నకిలీ పత్రాలతో వారసత్వ భూమి కబ్జా.. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**
- **అర్జీలు స్వీకరించిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం**
- **సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన లంకపల్లి పురుషోత్తం అర్జీ... 2019 నవంబరు 4న గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, కనుమూరి రాజబాబు ప్రధాన అనుచరులైన పండు నాగార్జున, ముత్యాల రాజేష్, పండు నాగరాజు అనే వ్యక్తులు మరికొంతమంది రౌడీమూకలతో కలిసి వచ్చారు. హనుమాన్ జంక్షన్, పెరికీడు గ్రామాలకు చెందిన రౌడీలు నన్ను బలవంతంగా కిడ్నాప్ చేశారు. గుడివాడ నుంచి కారులో హనుమాన్ జంక్షన్‌లోని పండు నాగార్జునకు చెందిన పడవలు తయారు చేసే షెడ్డుకు తరలించారు. అక్కడ బంధించి విచక్షణారహితంగా కొట్టి తీవ్రంగా గాయపరిచారు. ఆపై బెదిరించి బలవంతంగా కొన్ని ప్రామిసరీ నోట్లపైన, ఖాళీ కాగితాలపైన సంతకాలు చేయించుకున్నారు. ఈ దౌర్జన్యంపై గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం.96/2019 కింద కేసు నమోదైంది. అయినా అప్పటి గుడివాడ వన్ టౌన్ సీఐ వాడపల్లి దుర్గారావు పూర్తిగా నాటి ఎమ్మెల్యే కొడాలి నాని కనుసన్నల్లో పనిచేస్తూ నాకు న్యాయం చేయాల్సింది పోయి రివర్స్ లో టార్చర్ పెట్టారు. అధికార బలంతో అక్రమార్కులకు అండగా నిలబడి నన్ను మానసికంగా, శారీరకంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు. వారిపై చర్యలు తీసుకుని నా సమస్యను పరిష్కరిం చాలని అభ్యర్థించాడు.

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం ఈదటం గ్రామానికి చెందిన రమేష్ విన్నపం... మా తాత మాపా సోమయ్యకు 1977లో అప్పటి ప్రభుత్వం సర్వే నెం.286/2లో 1.22 ఎకరాల సీలింగ్ భూమిని సాగు నిమిత్తం మంజూరు చేసింది. నాటి నుంచీ మా కుటుంబం ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. కొంతకాలం క్రితం తాత సోమయ్య అనారోగ్యంతో మరణించారు. కుటుంబం ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందుల్లో ఉన్న సమయాన్ని ఆసరాగా చేసుకుని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పాల్మాన్‌పేట గ్రామానికి చెందిన కొందరు పెద్దలు రాజకీయ బలంతో ఆ భూమిని కబ్జా చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఆ సీలింగ్ భూమిలో ఏకంగా ఏడు ఇళ్లు నిర్మించేశారు.

మార్కాపురం జిల్లా రాచర్లకు చెందిన పుల్లయ్య విజ్ఞప్తి... నా తండ్రి నుంచి పుల్లలచెరువు గ్రామ పరిధిలోని సర్వే నెం.166లో 1.48 ఎకరాల భూమి నోటరీ ద్వారా సంక్రమించింది. దానికి సంబంధించి 1-బి, అడంగల్ రికార్డుల్లో మా పేరే అనుభవదారుడిగా ఉంది. అయితే పక్కనే సర్వే నెం.165/6లో భూమి ఉన్న రంగస్వామి అనే వ్యక్తి నాకు చెందిన 1.48 ఎకరాల భూమిని ఆక్రమించుకోవాలని చూస్తూ 2022 నుంచి



నిరంతరం గొడవలకు దిగాడు. ఈ భూమి వివాదంపై బాధితుడు 2022లో కోర్టును ఆశ్రయించాడు. ప్రస్తుతం గిద్దలూరు కోర్టులో (రా.వా. చీశీ. 299/2022) ఈ కేసు విచారణలో ఉంది. కేసు నడుస్తుండగానే మార్కాపురం, రాచర్ల మండలానికి చెందిన కొందరు రెవెన్యూ అధికారులు సదరు రంగస్వామి దగ్గర భారీగా లంచం తీసుకున్నారు. అధికారుల సహకారంతో రంగస్వామి నా భూమిని కూడా కలిపేసుకుని మొత్తం 3.34 ఎకరాలుగా తప్పుడు రికార్డులు సృష్టించి అక్రమంగా సాగు చేస్తున్నాడు.

నెల్లూరుకు చెందిన బాబురావు విజ్ఞప్తి...మా తాత మార్తు మస్తాన్‌నాయుడు పేరు మీద నెల్లూరు బిట్-1 కొత్తుల పరిధిలోని సర్వే నెం.1903/2లో 4.47 ఎకరాలు, సర్వే నెం.1903/2లో 4.34 ఎకరాలు భూమి ఉంది. నిబంధనల ప్రకారం ఈ భూమి వారసత్వ ఆస్తిగా మస్తాన్‌నాయుడు కుమారులకు, వారి వారసులైన నాకు చెందాల్సి ఉంది. అయితే ఈ కుటుంబంతో ఎలాంటి సంబంధం లేని మారు పేరమ్మ, మార్తు భాస్కర్, మాత్తు భాస్కర్, మురళి, మాత్తు ఉష అనే వ్యక్తులు ఈ భూమిపై కన్నేశారు. వీరికి స్థానికంగా ఉండే మలినేని మారుతిప్రసాద్, మలినేని దశయ్య, మన్నెం గోపి, తూమాటి రామారావు, మాత్తు ప్రసాద్ పూర్తిగా సహకరించి తప్పుడు పత్రాలతో దౌర్జన్యంగా ఈ భూమిని ఆక్రమించుకున్నారు. మా తాతల కాలం నాటి న్యాయబద్ధమైన ఆస్తిని అక్రమార్కులు లాక్కున్నారు. దీనికి సంబంధించిన అన్ని దస్తావేజులు, అసలైన కాగితాలు నా వద్ద భద్రంగా ఉన్నాయి.

గుంటూరుకు చెందిన లావణ్య అర్జీ... అగతవరప్పాడు గ్రా మంలో మాకు న్యాయబద్ధమైన స్థలాలు ఉన్నాయి. వాటిపై కన్నేసిన దర్శి భాస్కరరావు, దర్శి గీతిక భారీ కుట్రకు తెరలేపారు. అప్పటికే మరణించిన ప్రమ్ముగాని రామకృష్ణ అనే వ్యక్తి పేరు మీద నకిలీ ఆధార్ కార్డు, ఇతర నకిలీ పత్రాలు సృష్టించారు. వాటిని ఉపయోగించి పెదకాకాని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో 2936/2023, 2937/2023 నంబర్లతో అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ప్రస్తుతం ఈ దొంగ దస్తావేజులను చూపిస్తూ అగతవరప్పాడులోని మా స్థలాలను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. నకిలీ డాక్యుమెంట్లలో ఉన్న చుట్టుపక్కల హద్దులకు, సరిహద్దు రైతులకు మా వద్ద ఉన్న అసలైన లింక్ డాక్యుమెంట్లలోని వివరాలకు ఎక్కడా ఎలాంటి సంబంధం లేదు. ఇది ముమ్మాటికీ ఫోర్జరీ, ల్యాండ్ గ్రాబింగ్ (భూ ఆక్రమణ) వ్యవహారమే.

గుంటూరు జిల్లా పెద కాకానికి చెందిన భీమవరపు బ్రహ్మారెడ్డి విజ్ఞప్తి... నాకు కుమారుడు భీమవరపు శివనాగిరెడ్డి, కుమార్తె భారతి ఉన్నారు. వాళ్లిద్దరికీ వివాహాలు జరిపించి నా కొడుకుపై నమ్మకంతో నంబూరు గ్రామంలో 6 సెంట్ల పెంకుటిల్లును 29-10-1998న కొడుకు శివనాగిరెడ్డి పేరున రిజిస్ట్రేషన్ చేశారు. నాకున్న 40 సెంట్ల వ్యవసాయ పొలాన్ని కూడా 14-12-2010న కొడుకు పేరిట రాసిచ్చాను. ఆస్తి మొత్తం చేతికి వచ్చే వరకు బ్రహ్మారెడ్డిని ఎంతో ప్రేమగా చూసుకున్న కొడుకు శివనాగిరెడ్డి, భార్య నాగేశ్వరమ్మ.. రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాక పూర్తిగా మారిపోయారు. ముసలితనంలో ఉన్న బ్రహ్మారెడ్డి ఆరోగ్యాన్ని, కనీస అవసరాలను పట్టించుకోవడం మానేశారు. "ఎందుకు నన్ను ఇలా వదిలేశారు?" అని ప్రశ్నిస్తే భార్య, కొడుకు కలిసి నన్ను శారీరకంగా, మానసికంగా హింసించడం మొదలుపెట్టారు. విచక్షణారహితంగా కొట్టి ఇంట్లోంచి నడిరోడ్డుపైకి గెంటేశారు. నా భార్య, కొడుకు నుంచి నాకు ప్రాణహాని ఉంది.

అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం వి.మాడుగులకు చెందిన దేముడమ్మ అర్జీ.... 1979లో నా సొంత డబ్బులతో ఇంటి స్థలం కొనుగోలు చేశాను. అసలైన దస్తావేజులు, చుట్టుపక్కల హద్దుల వివరాల కాగితాలు నా వద్ద భద్రంగా ఉన్నాయి. పరిస్థితి ఇలా ఉండగా మా గ్రామానికి చెందిన సరోజని అనే ఆమె ఇద్దరు కొడుకులు జాగాని మమ్ము, జాగాని చిన్న, గొలజీని సతీష్, అతని భార్య లీల అనే ఈ రెండు కుటుంబాల సభ్యులు కలిసి నా ఇంటిపై కన్నేశారు. ఈ స్థలం మాదేనంటూ నన్ను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న విషయాన్ని ఆసరాగా చేసుకుని నన్ను ఇంట్లో ఉండనివ్వకుండా మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారు. ఒంటరిదాన్ని చేసి నా కులం పేరు తీస్తూ అసభ్య పదజాలంతో ఇష్టమొచ్చినట్టు తిడుతున్నారు. ఈ విషయంపై స్థానిక మండల రెవెన్యూ ఆఫీసు చుట్టూ తిరిగినా నాకు ఎలాంటి న్యాయం జరగలేదు.

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం వేదాంతపురం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అర్జీ... ఐఐఎఫ్ఎల్ బ్రాంచ్‌లో సుమారు 37 కాసుల బంగారం తాకట్టు పెట్టి రూ.13లక్షలు గోల్డ్ లోన్ తీసుకున్నాను. ఆ బ్రాంచ్ మేనేజర్ ఉద్దగిరి చైతన్య రాము నా ప్రమేయం, అనుమతి లేకుండా ఆ బంగారాన్ని అక్రమంగా రిలీజ్ చేశాడు. దాన్ని వేరే ఖాతాల పేరు మీద పెట్టి నా పేరుతో లోన్ మొత్తాన్ని రూ.33లక్షలు పెంచి ఆ డబ్బుతో పరారయ్యాడు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు.

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన సత్యవతి అర్జీ... నా భర్త చంచలపు రామలింగేశ్వరరావు 29-08-1999న మరణించారు. నాకు ఇద్దరు కుమార్తెలు... సుగంధ మేరి రత్నకుమారి, దివ్య వున్నారు. నా కుటుంబానికి వారసత్వంగా వ్యవసాయ భూమి వచ్చింది. సర్వే నెం.76-1, 76-2, 79-2ల్లో 2 ఎకరాల 25 సెంట్లు భూమి ఉంది. వీటికి సంబంధించిన అసలు పట్టాదారు పాసుపుస్తకాలు గతంలో దురదృష్టవశాత్తూ పోయాయి. ప్రస్తుతం ఈ భూమిపై పూర్తి హక్కులు కలిగి ఉండి, ప్రభుత్వానికి క్రమం తప్పకుండా నేనే పన్నులు చెల్లించుకుంటూ సాగు చేసుకుంటున్నాను. నా భర్త మరణించినందున ఈ భూమిని నా పేరిట, నా ఇద్దరు కుమార్తెల పేరిట ఆన్‌లైన్‌లో మార్పు చేసి కొత్త పాసు పుస్తకాలు మంజూరు చేయాలి.

బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన రాజేశ్వరి వినతి... నెల్లూరు బిట్-1, కొత్తూరు పరిధిలోని సర్వే నెం.1903/2లో నా తండ్రి రుద్రపాటి వెంకయ్యనాయుడుకి 4.47 ఎకరాల భూమి ఉంది. నా తండ్రికి ఇద్దరు కుమార్తెలం. చట్టప్రకారం వారసత్వంగా ఈ 4.47 ఎకరాల భూమి మాకు చెందాలి. కానీ అసలు కుటుంబంతో ఎలాంటి సంబంధం లేని రుద్రపాటి లత అనే మహిళ పేరిట అందులోని 2.24 సెంట్ల భూమిని అక్రమంగా బదలాయించడం జరిగింది. ఈ పెద్ద భూకబ్జాకు కామరపూడి గ్రామానికి చెందిన మలినేని మారుతి ప్రసాద్, వులినేని దశయ్య సూత్రధారులుగా వ్యవహరించారు. వీరికి స్థానిక రెవెన్యూ అధికారులైన వీఆర్వో శివ, అప్పటి తహసీల్దారు కృష్ణప్రసాద్ పూర్తిస్థాయిలో సహకరించా రు. లంచాలకు లొంగి అక్రమంగా కాగితాలు సృష్టించి ఈ ఆక్రమణకు పాల్పడ్డారు.

పై వాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థనలు అందించారు.

# పాస్టర్‌పై దాడి డ్రామా బట్టబయలు

**- అభినవ దర్శన్ బృందం నాటకంగా గుర్తింపు**

**- సోషల్‌మీడియాలో ఆధారాల సేకరణ**

**- ప్రచారంలో కుట్రకోణంపై పోలీసుల దర్యాప్తు**



అమరావతి(చైతన్యరథం): పాడేరులో కడపకు చెందిన పాస్టర్‌పై దాడి అంటూ వైరల్ అయిన ఘటన పెద్ద డ్రామాగా నిర్ధారణ అయింది. కొందరు వ్యక్తులు కారుపై దాడి చేస్తూ పాస్టర్‌ను చంపేందుకు ప్రయత్నించినట్లు సోషల్‌మీడియాలో వచ్చిన వీడియోను పాస్టర్ అభినయ్ దర్శన్‌తో పాటు ఆరుగురు కలిసి ఆడిన డ్రామాగా పోలీసులు తేల్చారు. అందుకు సంబంధించిన ఆధారాలు సేకరించారు. ఇన్‌స్టాగ్రామ్ ఆడియోలు, వీడియోలు, వైద్యుల నివేదికలు ద్వారా డ్రామా బట్టబయలు అయింది. స్వయంగా అల్లూరి ఎస్పీ పర్యవేక్షణలో జరిగిన దర్యాప్తులో "అటాక్ డ్రామా" వెలుగుచూసింది. భరోసా పార్టీ అధ్యక్షుడిగా చెప్పుకునే కడపకు చెందిన అభినయ దర్శన్ అనుచరులతో కలిసి ఈ నాటకం ఆడినట్లుగా గుర్తించారు. సోమవారం మధ్యాహ్నం పాడేరు నియోజకవర్గం జీకే వీధి మండలం చింతపల్లి సబ్ డివిజన్‌లో ఈ ఘటన జరిగింది. అటవీ ప్రాంతంలో కారుపై రాళ్లతో దాడి చేసి పాస్టర్‌పై హత్యాయత్నం జరిగినట్లుగా నమ్మించేందుకు వారి బృందం ప్లాన్ చేసింది. ఇందుకు సంబంధించి అనుమానం వచ్చిన పోలీసులు విచారణ చేయడంతో వారి డ్రామా బట్టబయలైంది. ఒక నిందితుని భార్య సోషల్ మీడియా ఖాతా ద్వారా పోలీసులు ఆధారాలు సేకరించారు. ఎక్కడ దాడి చేయాలి..ఎలా దాడి చేయాలి.. ఎలా సీన్ క్రియేట్ చేయాలి అనేది నిందితుల ఆడియో మెసేజ్ ద్వారా వెల్లడయ్యాయి. పాస్టర్‌పై దాడి అంటూ ప్రచారం వెనుక ఉన్న కుట్ర, ఘటన వెనుక ఎవరున్నారు అనే విషయాలు వెలికి తీస్తున్నారు. గాయాలు కాకపోయినా హత్యాయత్నం అంటూ చిన్న గాయం చేసుకుని చేసిన డ్రామాను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. కారులో వచ్చిన ముగ్గురు, దాడి చేసినట్లు నటించిన మరో ముగ్గురుని ప్రశ్నిస్తున్నారు. మొత్తం డ్రామా వెనుక ఎవరెవరు ఉన్నారు..వీటి ప్రధాన లక్ష్యం ఏమిటి..సహకరించింది ఎవరు అనే అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు. సమాజంలో అపోహలు సృష్టించేలా, వివిధ మతాల మధ్య వైషమ్యాలు పెంచేలా చేసిన డ్రామాపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

## టెన్త్, ఇంటర్‌లో ప్రతిభచాటిన

# పోలీసు సిబ్బంది పిల్లలకు సన్మానం





**- పాల్గొన్న హోంమంత్రి అనిత**

**- శ్రీకాళహస్తిలో కార్యక్రమం**

శ్రీకాళహస్తి(చైతన్యరథం): ఇటీవల విడుదలైన పదవ తరగతి, ఇంటర్ పరీక్ష ఫలితాల్లో తిరుపతి జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన పోలీస్ సిబ్బంది పిల్లలకు సన్మాన కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొని పాల్గొన్నారు. మెరిట్ విద్యార్థులను అభినందించారు. శ్రీకాళహస్తిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కూడా పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్ పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో అహర్నిశలు శ్రమిస్తూ.. తమ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దడం ఎంతో అభినందనీయమని అనిత ప్రశంసించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో అత్యుత్తమ ప్రభుత్వ విద్యా బోధనను ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థులు గొప్ప ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు.

# భూముల రీ సర్వేలో మన్యం ముందంజ

**- వీడియో కాన్ఫరెన్స్‌లో సీసీఎల్‌ఏ జయలక్ష్మి**




పార్వతీపురం (చైతన్యరథం): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రీసర్వేలో పార్వతీపురం మన్యం జిల్లా ముందంజలో ఉందని సీసీఎల్‌ఏ జి.జయలక్ష్మి తెలిపారు. భూ రికార్డులు, పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఖాతాల సవరణ పురోగతిపై మంగళ వారం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, జేసీలతో సమీక్షించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా ఉన్న గ్రామాలు, ఖాతాల సంఖ్య, ముద్రణకు సిద్ధంగా ఉన్న రికార్డులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలపై చర్చించారు. భూ రికార్డుల ముద్రణ ప్రక్రియలో 94.71 శాతంతో రాష్ట్రంలోనే రెండో స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా నిలిచిందని ఆమె తెలిపారు. పెండింగ్ సమస్యలను యుద్ధప్రాతి పదికన పరిష్కరించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, సకాలంలో పాస్ పుస్తకాలు అందించాలని సూచించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో పార్వతీపురం, పాలకొండ ఐటీడీఏ పీవోలు ఆర్.వైశాలి. పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

### బర్డ్ ఐ వ్యూ కలిగి ఉండాలి: కలెక్టర్

రోజువారీ విధుల్లో రెవెన్యూ అధికారులు కేవలం ఒక ఫైల్‌కో, ఒక గ్రామానికో పరిమితం కాకూడదని కలెక్టర్ తెలిపారు. మండ లం, జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పనులపై బర్డ్‌ఐ వ్యూ కలిగి ఉండాలని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. డీఎల్ఆర్ ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా మ్యుటేషన్లు పెండింగ్‌లో ఉండరాదన్నారు. 56 గ్రామాల్లో త్వరితగతిన ఈకేవైసీ పూర్తి చేయాలనిఆదేశించారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఏకకాలంలో ఈ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ పనుల్లో ప్రజా భాగస్వామ్యాన్ని పెంచాలని పిలుపు నిచ్చారు. భూ రికార్డులకు సంబంధించిన కాపీలను ముందుగా డోర్‌టు డోర్ పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జేసీ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో కె.హేమలత తదితరులు పాల్గొన్నారు.

# భానుడి భగభగలు



**- నేడు 47 డిగ్రీలకు చేరే అవకాశం**

**- 71 మండలాల్లో తీవ్ర వడగాల్పుల హెచ్చరిక**

అమరావతి (చైతన్యరథం): కోస్తా జిల్లాల్లో ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతుందని, బుధవారం కూడా ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. మంగళవారం పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 45.6, నెల్లూరు జిల్లా గూడూరులో 44.9, కృష్ణా జిల్లా కంకిపాడులో 44.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలోని 28 జిల్లాలకు గాను 23 జిల్లాల పరిధిలోని మొత్తం 233 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని ఆయన వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా పల్నాడు జిల్లాలో 26, నెల్లూరులో 25, ప్రకాశంలో 23, మార్కాపురంలో 20, కృష్ణాలో 18, తిరుపతిలో 17, నంద్యాలలో 14, ఎన్టీఆర్‌లో 13, బాపట్లలో 13, విజయనగరం జిల్లాలోని 12 మండలాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు వివరించారు.

బుధవారం నాడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45-47 డిగ్రీల వరకు, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 43-44 డిగ్రీల వరకు, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 41-43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు.

గురువారం శ్రీకాకుళం జిల్లాలోని 18 మండలాలు, విజయనగరం 6, పోలవరం 4, విశాఖ 4, అనకాపల్లి 20, కాకినాడ 9, కోనసీమ 7, పశ్చిమ గోదావరి1, ఏలూరు 1, కృష్ణా 1... మొత్తంగా 71 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, మరో 277 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని వెల్లడించారు.

వడగాల్పులు వీచే మండలాల పూర్తి వివరాలు లింక్‌లో:
https://apsdma.ap.gov.in/files/0cd68b560e3f1b3cb6387332ec4b03d2.pdf

మంగళవారం పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 45.6, నెల్లూరు జిల్లా గూడూరులో 44.9, కృష్ణా జిల్లా కంకిపాడులో 44.5, మార్కాపురం జిల్లా పెదచెర్లోపల్లిలో 44.2, ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో 44.1, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 43.2, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో 43.1, గుంటూరు జిల్లా పాండ్రపాడులో 43, నంద్యాల జిల్లా సంజామలలో 42.9, అనకాపల్లి జిల్లా దేవరాపల్లి 42.8, తూర్పు గోదావరి జిల్లా బ్రాహ్మణగూడెం, మన్యం జిల్లా సాలూరు, తిరుపతి జిల్లా బోనుపల్లె, వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో 42.7 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.

ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీలైనంత వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు బయటకు రాకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎండలో బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచించారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

మరోవైపు కర్ణాటక, రాయలసీమ మీదుగా దక్షిణ కోస్తాంధ్రపై ఉన్న ఉపరితల ఆవర్తనం వరకు ద్రోణి విస్తరించి ఉందని ఏపీఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రాయలసీమలో చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## మోదకొండమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి గుమ్మిడి

●అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

●ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు



పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులోని గిరిజన ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ తల్లిని రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద పండితులు మంత్రికి ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలకై ప్రార్థన. పూజా కార్యక్రమాల అనంతరం మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మీడియాతో మాట్లాడారు. గిరిజన ప్రాంత ప్రజల గుండెల్లో కొలువై ఉన్న మోదకొండమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు పొందేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో గిరిజన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి, మారుమూల గ్రామాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆమె పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి (చైతన్యరథం): కదిరి రూరల్ కుమ్మర వాండ్లపల్లి గ్రామంలో గత నెల 15వ తేదిన దురదృష్టవ సంఘటనలో కాపాడడానికి వెళ్ళి మృత్యు బారిన పడిన దుర్గం. మహబూన్ని, విశ్వనాథ్‌రెడ్డి, షేక్ అస్లాం భాష, మధుసూదన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని మంగళవారం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మార్వోరెడ్డి శేఖర్, ఆర్ ఐ విజయ్ కుమార్, రూరల్ కన్వీనర్ హరి, భార్గవ, సురేష్ రెడ్డి, ప్రేమలత, కదిరి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, తదితర కదిరి రూరల్ మండలం నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యకారులతో ప్రగడ నాగేశ్వరరావు సమావేశం



ఎలమంచిలి (చైతన్యరథం): నియోజకవర్గంలో రాంబిల్లి మండలం వెంకయ్య పాలెం గ్రామంలో మృత్యుకార సేవలో పథకంలో భాగంగా రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మంగళవారం మత్స్యకారుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని తెలియజేశారని, ఇప్పటికే గతంలోనూ అందజేశారని, మంగళవారం నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో నారా చంద్రబాబునాయుడు చేతుల మీదగా 262 కోట్ల రూపాయలు ఈ ఏడాది మత్స్యకార సేవ పథకంలో భాగంగా విడుదల చేయడం జరిగిందన్నారు. 1,30,796 మత్స్యకార కుటుంబాలకు ఈ పథకం కింద లబ్ధి చేకూరాతుందని, అదేవిధంగా బోట్లకు మరియు వలలకు మరియు పనిముట్లను త్వరలోనే అందిస్తున్నామని, కూటమి ప్రభుత్వంలో మత్స్యకార సోదరులకు అండదండగా ఉంటున్నామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మా యువ నాయకులు మరియు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో మత్స్యకారులకు నష్టపోకుండా ఉండేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని, కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటే నెరవేరుస్తుందని, సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, స్థానిక సంస్థల ఎన్నికల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, మండల అధ్యక్షులు లాలం శ్రీ భరత్, చింతకాయల కాశీరావు, మైలపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఐదేళ్ల పాలన దళితుల చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయం

● మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే గణబాబు



విశాఖపట్నం (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ అవినీతి, అరాచక పాలనలో రాష్ట్రంలోని దళిత సమాజం తీవ్ర అవమానాలు, అణచివేత, దౌర్జన్యాలు ఎదుర్కొంటూ నరకయాతన అనుభవించిందని ప్రభుత్వం విప్ మరియు విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం నాడు గోపాలపట్నంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్ పాలనలో దళితులపై జరిగిన క్రూరమైన దాడులు, హత్యల వివరాలతో కూడిన అధికారిక కరపత్రాలను ఆయన విడుదల చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ... జగన్మోహన్‌రెడ్డి దళిత వ్యతిరేక విధానాలకు డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యంల ఉదంతాలే సజీవ సాక్ష్యాలని పేర్కొన్నారు. డాక్టర్ సుధాకర్ వేధింపుల పర్వం (మే 2021): నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో సుదీర్ఘంగా 20 ఏళ్లకు పైగా విశేష సేవలందించి, ప్రజల్లో ఎంతో మంచి వైద్యుడిగా పేరు తెచ్చుకున్న దళిత డాక్టర్ సుధాకర్‌ను కరోనా విపత్తు సమయంలో కనీస ప్రాణరక్షణ కోసం మాస్కులు, పీపీఈ కిట్లు అడిగినందుకు అప్పటి ప్రభుత్వం అమానుషంగా వేధించింది. ఆయనపై రాజకీయ ముద్ర వేసి సస్పెండ్ చేయడమే కాకుండా, నడిరోడ్డుపై అర్ధనగ్నంగా మార్చి, చేతులు వెనక్కి విరిచి కట్టి బంధించి లాఠీలతో కొట్టారు. తీవ్ర మానసిక శోభకు గురిచేసి, చివరకు 2021 మే 21న ఆయన మరణించేలా చేశారు. ఈ నెల 21తో ఆయన కన్నుమూసి ఐదేళ్లు అవుతున్నా ఆ కుటుంబానికి జరిగిన అన్యాయం విస్మరించలేనిది. గత ఐదేళ్లలో దళిత సమాజంపై జరిగిన వ్యవస్థీకృత దాడుల ఖచ్చితమైన కేంద్ర ప్రభుత్వ మరియు ఎన్‌సిఆర్‌బి లెక్కలను ఎమ్మెల్యే గణబాబు ఈ సందర్భంగా మీడియా ముందుంచారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 220 మంది దళితులు దారుణంగా హత్యకు గురయ్యారు. దళితులపై జరిగిన అధికారిక దాడుల సంఖ్య 56,981కి చేరింది. అదే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో (2014-19) కేవలం 8,211 కేసులు ఉంటే, వైసిపి హయాంలో దాడులు ఏకంగా 10 రెట్లు పెరిగాయి.

## వైసీపీ హయాంలో 10 రెట్లు పెరిగిన దాడులు: ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల



ఎస్.కోట (చైతన్యరథం): గత వైసీపీ ఐదేళ్ల తుగ్లక్ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని, "నా ఎస్సీలు, నా ఎస్టీలు" అంటూనే జగన్ రెడ్డి దళిత సమాజం గొంతు కోశారని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎస్.కోట ఎస్సీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, వైసీపీ హయాంలో దారుణంగా హత్యకు గురైన దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం సంస్మరణ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె, టీడీపీ ఐదేళ్ల పాలనలో కేవలం 8,211 దాడులు జరిగితే, వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో అవి ఏకంగా 56,981 కి చేరాయని, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వమే రాజ్యసభలో లెక్కలతో సహా వివరించిందని గుర్తుచేశారు. జగన్ రెడ్డి తన హయాంలో దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అచ్చెన్నలతో పాటు 200 మందికి పైగా దళితులను ఊచకోత కోయించారని ఆమె మండిపడ్డారు. దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలబెట్టిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని ఎన్‌సీఆర్‌బీ నివేదికలు స్పష్టం చేస్తున్నాయని ఎమ్మెల్యే లలితకుమారి పేర్కొన్నారు.

## దళితులను నమ్మించి మోసం చేసిన ఘనుడు జగన్ రెడ్డి : ఎమ్మెల్యే తోయక




పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ క్యాంపు కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో మంగళవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని ఆరోపించారు. "నా ఎస్సీలు, నా ఎస్టీలు" అంటూ దళితులను నమ్మించి మోసం చేశారని, ఐదేళ్ల పాలనలో 200 మందికి పైగా దళితులు హత్యలకు గురయ్యారని పేర్కొన్నారు. దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ అచ్చన్న ఘటనలు జగన్ పాలనలో దళితుల పరిస్థితిని ప్రతిబింబిస్తున్నాయని ఆమె విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో వెల్లడించిన గణాంకాల ప్రకారం టీడీపీ పాలనలో 8,211 దాడులు జరిగితే, వైసీపీ పాలనలో 56,981 దాడులు నమోదయ్యాయని తెలిపారు. 2014-19 కాలంతో పోలిస్తే వైసీపీ హయాంలో దళితులపై దాడులు పది రెట్లు పెరిగాయన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే దళితుల సంక్షేమం గుర్తుకొస్తుందని విమర్శించారు.

## జగన్ పాలనలో దళితులకు న్యాయం జరగలేదు : ఎమ్మెల్యే ఎంజీఆర్

●దళితులపై జరిగిన అఘాయిత్యాలను ప్రజలు మరవరు

●ఎస్సీ సంక్షేమానికి భారీ నిధులు కేటాయించిన ప్రభుత్వం ఎన్డీఏ కూటమిదే



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గం హిరమండలం మండలం పాత కొమనాపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో గత వైసీపీ పాలనలో దళితులపై జరిగిన అఘాయిత్యాలను నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు తీవ్రంగా ఖండించారు. జగన్ పాలన దళితులకు నరకయాతనగా మారిందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 2021 మే 21న నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందించిన దళిత వైద్యుడు డాక్టర్ సుధాకర్‌ని మానసికంగా వేధింపులకు గురిచేసి బలి తీసుకున్న ఘటనను గుర్తు చేశారు. అలాగే 2022 మే 19న దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్య ఘటన రాష్ట్రాన్ని కుదిపేసిందన్నారు. పోస్టుమార్టం నివేదికలో ఒంటిపై 31 చోట్ల తీవ్ర గాయాలు ఉన్నట్లు బయటపడినా, నిందితులపై కఠిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. దళితులపై దాడులు, మహిళలపై అత్యాచారాలు, భూముల ఆక్రమణలు గత ప్రభుత్వ హయాంలో పెరిగిపోయాయన్నారు. 2019-2024 మధ్య దళితులపై జరిగిన ఘటనలు వైసీపీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దళితుల ఆత్మగౌరవం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం కట్టుబడి పనిచేస్తోందన్నారు. 2026-27 బడ్జెట్‌లో ఎస్సీ సంక్షేమానికి రూ.22 వేల కోట్ల నిధులు కేటాయించడం దళితుల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత వ్యతిరేకి జగన్మోహన్ రెడ్డి : మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం (చైతన్యరథం): "నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన అయిదేళ్ల పాలనలో 200 మందికి పైగా దళితులను హతమార్చారు. దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రమణ్యం, డాక్టర్ అచ్చెన్న ఘటనలే నిదర్శనం." అని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. జగన్ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో లెక్కలతో సహా వివరించింది. టీడీపీ పాలనలో 8,211 దాడులు జరగగా.. వైసీపీ పాలనలో 56,981 దాడులు జరిగాయి. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.27 వేల కోట్లు, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.5 వేల కోట్లు.. మొత్తం రూ.33 వేల కోట్లను మళ్లించి దళితులకు అన్యాయం చేశారు. దీని వల్ల ఎస్సీ, ఎస్టీలు కోట్లాది రూపాయల బ్యాంకు సబ్సిడీ రుణాలు కోల్పోయారు. అన్నమయ్య జిల్లాలో జగన్ సైకో మూకలు ఒక అధికారిపై విచక్షణరహిత దాడులకు పాల్పడ్డారు. వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, అతని అనుచరులు 20 మందితో వచ్చి ఎంపీడీఓ జవహర్ బాబుపై దాడి చేయడం సిగ్గుచేటు. జగన్మోహన్ రెడ్డికి దళితుల గురించి మాట్లాడే హక్కు లేదు. డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును జగన్మోహన్ రెడ్డి వెంటేసుకుని తిరుగుతున్నారు. తాడిపత్రిలో దళిత సీఐను వైసీపీ నేతలు కులం పేరుతో దూషించి బలవన్మరణానికి పాల్పడేలా చేశారు. కోడి కత్తి డ్రామాలో దళితుడైన జనుపల్లి శ్రీనివాస్‌ను అయిదేళ్ల పాటు జైల్లో పెట్టి ఆ కుటుంబాన్ని కష్టాల పాలు



చేశారు. వైసీపీ పాలనలో అక్రమ ఇసుక దందాను ప్రశ్నించిన వరప్రసాద్ అనే వ్యక్తికి శిరోముండనం చేశారు. నాణ్యత లేని మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్న వైనాన్ని సోషల్ మీడియాలో వైరల్ చేసిన మరుసటి రోజున చిత్తూరు జిల్లాకు చెందిన వైసీపీ కార్యకర్త ఓం ప్రతాప్ అనుమానాస్పదంగా మృతి చెందడం ఆ పార్టీ దారుణాలకు పరాకాష్ట. ఈ నిజాలన్నింటినీ గుర్తించే గత ఎన్నికల్లో దళితులు జగన్మోహన్ రెడ్డికి గుణపాఠం నేర్పారు.

## దళిత ద్రోహి జగన్‌రెడ్డి.. వైసీపీ పాలనలో దళితులకు రక్షణ కరువు

**• ధ్వజమెత్తిన కాకినాడ టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు కొల్లాబత్తుల అప్పారావు, అంబటి చిన్న**



కాకినాడ (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దళిత ద్రోహి అని, ఆయన ఐదేళ్ల పాలనలో దళితుల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని కాకినాడ జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, కాకినాడ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబటి చిన్న, టీడీపీ నాయకులు సబ్బతి పనేశ్వరరావు, చట్ర ఇమ్మనేయులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో దళితులపై జరిగిన దాడులు, అన్యాయాలను తీవ్రంగా ఖండించారు. కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసమే దళితులను వాడుకునే జగన్‌కు వారి గురించి మాట్లాడే అర్హత లేదని వారు స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో దళితులపై జరిగిన దారుణాల్లో దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య ఘటన అత్యంత దారుణమైనదని నాయకులు గుర్తుచేశారు. జగన్ సొంత పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబు ఒక దళితుడిని దారుణంగా చంపి, ఆ మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసినా కనీస చర్యలు తీసుకోలేదని వారు మండిపడ్డారు. పైగా అటువంటి నేరస్తుడికి అభయమిస్తూ, జగన్ రెడ్డి తన వెంటేసుకుని తిరగడం దళిత సమాజాన్ని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సింహాచలం గోశాలకు ఎమ్మెల్యే జ్యోత్యుల నెహ్రూ వరిగడ్డి విరాళం



జగ్గంపేట (చైతన్యరథం): గోమాత సంరక్షణకు తమ నిబద్ధతను చాటుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో సింహాచలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ గోశాలలకు మూడు లారీల వరిగడ్డిని మంగళవారం తరలించారు. జగ్గంపేట చైతన్య స్కూల్ ఆవరణ నుండి జరిగిన ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొని లారీలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... "గోమాతను పూజించడం మన సంస్కృతి. గోసేవ చేస్తే ఆ భగవంతుడి ఆశీస్సులు లభిస్తాయి. సనాతన ధర్మ పరిరక్షణలో గోసంరక్షణ కీలకం" అని అన్నారు. ఇప్పటివరకు తమ ఫౌండేషన్ ద్వారా టీటీడీ గోశాలలకు 180 లారీలు, అన్నవరం దేవస్థానం గోశాలకు 8 లారీలు, పీఠం, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గోశాలలకు మూడేసి లారీలు, సింహాచలం అప్పన్న గోశాలకు 3 లారీల వరిగడ్డిని అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ గోసేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కోర్పు సాయి తేజ, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, బుర్రి సత్తిబాబు, బస్వాచన బాబు, మారిశెట్టి రాధా తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

**•రూ. 20,000 చొప్పున కోనసీమ జిల్లా మత్స్యకారుల ఖాతాల్లోకి వేట నిషేధ భృతి: ఎమ్మెల్యే ఆనందరావు**



అమలాపురం (చైతన్యరథం): డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ వేదికగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో "మత్స్యకారుల సేవలో" కార్యక్రమం ఘనంగా జరిగింది. సముద్రంలో వేట సాగిస్తూ జీవనం సాగించే మత్స్యకారులకు వేట నిషేధ కాలంలో ప్రభుత్వం అందించే "వేట నిషేధ భృతి" పంపిణీ కార్యక్రమం మంగళవారం స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి మరియు వారి అభ్యున్నతికి సంపూర్ణంగా కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మత్స్యకార శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల ప్రయోజనాలే ధ్యేయంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. సముద్రంలో వేట నిషేధించిన కాలంలో మత్స్యకార కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా అర్హులైన 12,016 మంది లబ్ధిదారులకు, ఒక్కొక్కరికి రూ. 20,000 చొప్పున మొత్తం రూ. 24.032 కోట్లను నేరుగా వారి ఖాతాల్లోకి విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు. మత్స్యకారుల భద్రత, ఉపాధిని మరింత మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం ద్వారా ఇన్సూరెన్స్ (భీమా) సౌకర్యంతో పాటు, సబ్సిడీపై బోట్లు మరియు వలలను అందజేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## పెట్రోల్, డీజిల్ ధరలపై వైసీపీ నిరసనలు హాస్యాస్పదం
## మండిపడ్డ కొత్తపేట టీడీపీ ఎమ్మెల్యే బండారు



కొత్తపేట (చైతన్యరథం): పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై నిరసనల పేరుతో వైసిపి నాయకులు రిక్షాలు తొక్కి ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో ఆయన ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు. 2019 నుంచి 24 వరకు జగన్ పాలనలో డీజిల్ రేట్లు 22 నుంచి 27 శాతానికి, పెట్రోల్ రేట్లు 31 నుంచి 35 శాతానికి పెరిగాయన్నారు. వైసిపి పాలన ఐదేళ్లలో ఒక్క లీటర్ పెట్రోల్ ధర 2019 తో పోలిస్తే 41 రూపాయలు పెరిగిందన్నారు. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలతో పాటు వైసిపి ప్రభుత్వం సైతం సెస్ పేరుతో పెట్రోల్ ధర భారాన్ని ప్రజలపై వేసిందన్నారు. ఈ సందర్భంగా అప్పట్లో తెలుగుదేశం పార్టీ నిరసన తెలియజేస్తే అప్పటి మంత్రి కొడాలి నాని ఏకవచనంతో మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై నిరసనలు తెలియజేస్తే వెళ్ళి కేంద్రం వద్ద చేయాలి కానీ రాష్ట్రంలో చేస్తారా? అంటూ దుర్భాషలాడిన వీడియోలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయన్నారు. ఇప్పుడు పెరిగిన ధరలు ఎవరు పెంచారో వైసీపీ నాయకులు గమనించకుండానే రిక్షాలు తొక్కడం సరైనదేనా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ఒక్క రూపాయి కూడా పెట్రోల్ ధర గాని డీజిల్ ధర కాని పెంచలేదన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో దేశంలోనే అత్యధికంగా పెట్రోల్, డీజిల్ రేట్లు మన రాష్ట్రంలో పెరిగాయన్నారు. ఒక్క రోడ్డు కూడా నిర్మించకుండా, గుంతలయినా పూడ్చకుండా రోడ్ డెవలప్మెంట్ సెస్ పేరుతో పెట్రోల్, డీజిల్ పై పన్నులు వేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. పక్క రాష్ట్రాలతో పోల్చితే అప్పట్లో మన రాష్ట్రంలోనే లీటరుకు రూ.5నుంచి రూ.10 వరకు ధరలు అధికంగా ఉండేవన్నారు. అటువంటిది ఇప్పుడు డ్రామాలు చేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఇంధన ధరలు ఎందుకు పెరిగాయో ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా మధ్య జరిగిన యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయన్నారు. ప్రతిపక్షంగా ఏదో తమ ఉనికి కాపాడుకోవడం కోసం ఇక్కడి నాయకులు హడావుడి చేస్తున్నారన్నారు. ఈ అంశాలన్నీ ప్రజలు పరిశీలిస్తున్నారన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు డ్రామాలు కట్టి పెట్టాలన్నారు. లేకుంటే వారు మరింతగా ప్రజల్లో పలచన అయ్యే అవకాశం ఉందన్నారు.

## వైసీపీ హయాంలోనే ఎస్సీలపై దౌర్జన్యకాండ

**•మండిపడ్డ పశ్చిమగోదావరి జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా సాయిబాబు**



భీమవరం (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఎస్సీలపై అన్యాయాలతో అనేక అక్రమాలకు పాల్పడి దౌర్జన్యకాండ హత్యా రాజకీయాలతో నిర్వహించారని పశ్చిమగోదావరి జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా సాయిబాబు విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్సీ ముఖ్య నాయకుల సమావేశంలో సాయిబాబు మాట్లాడుతూ... వైసీపీ ఎమ్మెల్సీ డ్రైవర్ సుబ్రహ్మణ్యంను అత్యంత దారుణంగా హింసించి హత్య చేసి అతని శవాన్ని ఇంటికి పార్సిల్ చేశారని, దళిత డాక్టర్ సుధాకర్ కోవిడ్ సమయంలో ఆనాటి వైసీపీ ప్రభుత్వం మాస్క్ సరఫరా చేయలేకపోతున్నారని ప్రశ్నించినందుకు డాక్టర్ సుధాకర్‌ను ఉద్యోగం నుండి సస్పెండ్ చేయించి పిచ్చివానిగా ముద్రించి బహిరంగ వేధింపులకు గురిచేసి అంతమొందించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలల్లో ప్రశ్నించిన దళితులపై ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసులతో వేధించారని అనేకమంది దళిత నాయకులను కక్షపూరితంగా వేధించి హత్య రాజకీయాలు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులపై జరిగిన దౌర్జన్యం మారణకాండపై దళిత సోదరులకు తెలిసేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రచారం నిర్వహించనున్నామన్నారు. ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పితాని మోహన్, తణుకు ఏఎంసి చైర్మన్ కొండేటి శివ, టీడీపీ నాయకులు కలిసెతి దయానందమూర్తి, కొల్లి అప్పారావు, దిడ్ల రవికుమార్, మల్లిపూడి ప్రసాద్, వత్తా చంద్రశేఖర్, ఉప్పల పండు, ముప్పిడి నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

### రాజానగరం ఎస్.సి.సెల్ ఆధ్వర్యంలో వీధి సుబ్రమణ్యంకు నివాళి

రాజానగరం (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం 2022లో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు హతమార్చిన దళిత యువకుడు వీధి సుబ్రమణ్యం వర్ధంతిని టీడీపీ నాయకులు నిర్వహించారు. సుబ్రమణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నిందితుడు అనంతబాబుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్.సి.సెల్ అధ్యక్షులు కొండ సుబ్బారావు, రాష్ట్ర ఎస్.సి.సెల్ కార్యదర్శి వీధి జాన్, మాజీ సర్పంచ్ బండి వీర్రాజు, మద వెంకన్న, పల్లకడియం ఉప సర్పంచ్ వేమవరపు నారాయుడు, మహాసేన రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గుంగులూరి రామకృష్ణ, మండల దళిత నాయకులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ

**●గన్నవరంలో సి-డాక్ కేంద్రం ఏర్పాటుపై కీలక చర్చలు**



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గాన్ని ఐటీ, ఉపాధి రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కృషి చేస్తున్నారు. గన్నవరంలో ప్రతిష్టాత్మక సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి-డాక్) కేంద్రం ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటుకై మంగళవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేకంగా కలిసి చర్చించారు. గన్నవరంలో సి-డాక్ బృందం పర్యటించి కేంద్రం ఏర్పాటు కోసం చర్చలు జరిపిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో స్వయంగా మాట్లాడి ప్రాజెక్టు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. దేశంలోనే 13వ సి-డాక్ కేంద్రంగా గన్నవరం ఎంపిక కానుండగా, ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.200 కోట్ల నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. సి డాక్ ఏర్పాటు అయితే స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలతో భాగస్వామ్యం కుదుర్చుకుని విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వీఎల్ఎస్ఐ వంటి ఆధునిక సాంకేతిక విభాగాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తారనీ యార్లగడ్డ తెలిపారు. భగవంతుడి దయతో, మంత్రి నారా లోకేష్ కృషితో అతి త్వరలోనే సి-డాక్ కేంద్రం గన్నవరానికి వస్తుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## దళితులపై వైసీపీ అరాచకాలను ఎవ్వరు మరిచిపోలేదు

**●ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ**

విజయవాడ (చైతన్యరథం): వైసీపీ పాలనలో దళితులు, మహిళలు, బలహీన వర్గాలపై జరిగిన దౌర్జన్యాలను ప్రజలు ఎప్పటికీ మరవలేరని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ ఆటోనగర్‌లోని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో వైసీపీ మాజీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్యకు గురై నాలుగేళ్లు పూర్తైన సందర్భంగా గద్దె అనురాధ అధ్యక్షతన సుబ్రహ్మణ్యం సంస్మరణ కార్యక్రమం నిర్వహించి వైసిపి దళితులకు చేసిన ద్రోహాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వీధి సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వీధి సుబ్రహ్మణ్యం ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ... వైసీపీ పాలనలో దళితులపై జరిగిన దాడులు, హత్యలు, అవమానకర ఘటనలు రాష్ట్ర చరిత్రలో మచ్చగా నిలిచిపోయాయని అన్నారు. వీధి సుబ్రహ్మణ్యం హత్య ఘటన రాష్ట్ర ప్రజలను తీవ్రంగా కలచివేసిందన్నారు. దళితులపై కపట ప్రేమ నటించే జగన్మోహన్ రెడ్డి ఆనాడు బాధిత కుటుంబాన్ని కనీసం పరామర్శించలేదని, పైగా నిందితులను అధికార పార్టీ ప్రోత్సహించారని దీన్ని రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదన్నారు.

## వైసీపీ వ్యవహారశైలీ రాజకీయ కపటత్వానికి పరాకాష్ట

**●మండిపడ్డ ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్**



గుంటూరు (చైతన్యరథం): పెట్రోల్, డీజిల్ ధరలపై వైసీపీ చేస్తున్న ప్రచారం పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ కుట్ర అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు, యుద్ధ పరిస్థితులు, డాలర్ మారకం విలువల ప్రభావంతో ఇంధన ధరలు మారుతుంటే.. దాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టేసి సోషల్ మీడియాలో అబద్ధాల ప్రచారం చేయడం వైసీపీ దివాళా రాజకీయాలకు నిదర్శనం అని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై భారాల వర్షం కురిపించిన వైసీపీ.. ఇప్పుడు ప్రజల పక్షాన మాట్లాడుతున్నట్టు నటించడం రాజకీయ కపటత్వానికి పరకష్టమన్నారు. ఐదేళ్లు ప్రజలను పీల్చి పిప్పి చేసి ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందన్నారు. ఆదాయం పెంచకుండా అప్పులు తెచ్చి బటన్ కార్యక్రమాలు, సొంత మీడియా ప్రచారాలు, రాజకీయ మాయాజాలాలకు వేల కోట్లు ఖర్చు పెట్టి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే పెట్రోల్ పై వ్యాట్ను 31% నుంచి 35%కి, డీజిల్ పై 22.25% నుంచి 27%కి పెంచి సామాన్యుడి నడ్డి విరిచింది వైసీపీ కాదా? అంతటితో ఆగకుండా లీటర్‌కు అదనంగా ఫిక్సడ్ వ్యాట్, రోడ్డు సెస్సులు వేసి ప్రజల జేబులు ఖాళీ చేశారన్నారు. రోడ్ల అభివృద్ధి పేరుతో లీటర్ పెట్రోల్, డీజిల్‌పై మొదట రూ.1, ఆ తర్వాత రూ.2 చొప్పున అదనపు సెస్ విధించి వేల కోట్లు వసూలు చేశారు. కానీ రాష్ట్రంలో గుంతలు లేని రోడ్డు ఎక్కడా కనిపించలేదు. "రోడ్డు సెస్సు డబ్బుఎక్కడికి పోయింది?" అని ప్రజలు అడుగుతుంటే వైసీపీ నేతల వద్ద సమాధానం లేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కష్టపడుతుంటే.. తట్టుకోలేక గొడ్డలి పార్టీ నిత్యం విష ప్రచారం చేస్తోందని దేగల ప్రభాకర్ మండిపడ్డారు.

## వినుకొండలో జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): స్థానిక గంగినేని కళ్యాణ మండపంలో వినుకొండ నియోజకవర్గ విలేకర్ల ఆత్మీయ సమావేశం మంగళవారం ఘనంగా జరిగింది. జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పారెల్ల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు ఒక బలమైన వారధిలా పనిచేస్తూ సమాజానికి ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. జర్నలిజంలో నైతిక విలువలు అత్యంత ప్రధానమైనవని, ఎటువంటి ఒత్తిడులకు లొంగకుండా, నైతికతను కాపాడుకుంటూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టులకు సమాజంలో ఎల్లప్పుడూ ఉన్నతమైన గౌరవం ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎంతో మేధావులని, అన్ని రంగాలకు సంబంధించిన సమాచారం వారికి ఉంటుందని, సమాజంలోని లోటుపాట్లను, ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన గొప్ప బాధ్యత వారిపై ఉందన్నారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొంటూ, జర్నలిస్టులు ఇల్లు నిర్మించుకునే కాలనీలలో మౌలిక వసతుల కల్పనతో పాటు అర్హత కలిగిన వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. వినుకొండలో ప్రెస్ క్లబ్ శాశ్వత భవన నిర్మాణానికి అవసరమైన స్థల సమీకరణ చేయడంతో పాటు, భవన నిర్మాణానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సోదరులకు ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా కలిగిన ఇన్సూరెన్స్ పత్రాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్ మక్కిన మల్లికార్జునరావు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో జర్నలిజంలో ఎన్నో మార్పులు సంభవించాయని, జర్నలిస్టుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని అన్నారు. సమావేశం అనంతరం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు జర్నలిస్టులందరినీ ఆత్మీయంగా పలకరించి, వారి క్షేమసమాచారాలను అడిగి తెలుసుకుని, వారితో కలిసి భోజనం చేశారు.

## మహిళా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక గ్రీవెన్స్

**●మహిళల జీవనోపాధికి తోపుబండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న పేదల సంక్షేమం కోసం తన వంతు సహాయాన్ని అందిస్తాన్ని, ఇందులో భాగంగా మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో 3 మహిళలకు వారి జీవనోపాధి కోసం తోపుబండ్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల సమస్యలను నేరుగా తెలుసుకుని, వెంటనే పరిష్కార మార్గాలు చూపించే ఉద్దేశంతో ప్రతి మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... గుంటూరు పశ్చిమలో మహిళలకు అండగా నిలవడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జీవనోపాధి కోసం టిఫిన్ బండ్లు, కూరగాయల బండ్లు, పూల వ్యాపారం చేసుకునేందుకు బండ్లు కావాలని గత రెండు వారాలుగా మహిళలు విజ్ఞప్తి చేశారని తెలిపారు. వారి అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైన బండ్లను సిద్ధం చేసి ఈ వారం మహిళలకు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## దళితులపై అణచివేతకు పాల్పడ్డ జగన్ : మండిపడ్డ ఎమ్మెల్యే నక్కా ఆందబాబు




వేమూరు (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితులపై జరిగిన అమానుష ఘటనలను ఖండిస్తూ మంగళవారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుబ ఆధ్వర్యంలో ఎస్సీ నాయకులు కొవ్వొత్తులతో, సంస్మరణ బోర్డులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ జగన్ పాలన ఐదేళ్లలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. "మా ఎస్సీలు, మా ఎస్టీలు, మా బీసీలు" అంటూ అధికారంలోకి వచ్చిన జగన్, అదే వర్గాల ప్రజలపై అణచివేతకు పాల్పడ్డారని విమర్శించారు. జగన్ పాలనలో 200 మందికి పైగా దళితులు హత్యకు గురయ్యారని, రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు, అక్రమ కేసులు పెరిగిపోయాయని తెలిపారు. డాక్టర్ సుధాకర్ ఘటన, డ్రైవర్ సుబ్రహ్మణ్యం ఘటన, డాక్టర్ అచ్చెన్న ఘటన వంటి సంఘటనలు జగన్ ప్రభుత్వంలో దళితుల పరిస్థితికి నిదర్శనమని అన్నారు. డాక్టర్ సుధాకర్‌ను రోడ్డుపై అవమానకరంగా లాక్కెళ్లడం, డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని అనుమానాస్పద పరిస్థితుల్లో కోల్పోవడం వంటి ఘటనలు దళిత సమాజాన్ని తీవ్రంగా కలచివేశాయని పేర్కొన్నారు.

## డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంకు నివాళులు అర్పించిన నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు



నరసన్నపేట (చైతన్యరథం): గత వైసీపీ పాలనలో దళితులపై అనేక అకృత్యాలు జరిగాయని, ఈ జగన్మోహన్ రెడ్డి నేరాస్తులను కాపాడుతున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. జలుమూరు మండలం, జలుమూరు ఎస్సీ కాలనీలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ... మా ఎస్సీలు, మా ఎస్టీలు, మా బీసీలు అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అదే వర్గాల ప్రజలపై అణచివేతకు పాల్పడ్డారని విమర్శించారు. జగన్మోహన్రెడ్డి పాలనలో 200 మంది పైగా దళితులు హత్యకు గురయ్యారని, రాష్ట్రవ్యాప్తగా దళితులపై దాడులు, అక్రమ కేసులు పెరిగిపోయాయని గుర్తు చేశారు. డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం డాక్టర్ అచ్చన్న వంటి సంఘటనలను జగన్ ప్రభుత్వంలో దళితులు పరిస్థితికి నిదర్శనమని అన్నారు. డాక్టర్ సుధాకర్ రోడ్డుపై అవమానకరంగా లాక్కెల్లి, డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని అనుమానాస్పతి పరిస్థితి పరిస్థితిలో కోల్పోవడం వంటి సంఘటనలు దళిత సమాజానికి తీవ్రంగా కలచివేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దళిత సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని 2026 -27 బడ్జెట్లో ఎస్సీ సంక్షేమానికి భారీ కేటాయింపులు చేయడం, జగన్మోహన్రెడ్డి రద్దు చేసిన 18 దళిత పథకాలను పునరుద్ధించడం, దళిత యువతకు ఉపాధి అవకాశ కల్పించినందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయం అన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# మత్స్యకారుల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్న ప్రభుత్వం మనదే

## ●కోవూరు నియోజకవర్గంలోని 3,392 మత్స్యకార కుటుంబాలకు రూ.6.78 కోట్ల ఆర్థిక సాయం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



కోవూరు (చైతన్యరథం): మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమం మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా, వారి ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా ముందుకు సాగుతోందన్నారు. మంగళవారం కావలి మండలం తుమ్మలపెంటలో జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా 1.30 లక్షల మత్స్యకార కుటుంబాలకు వేట నిషేధ భృతిగా రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని కొల్లిమిట్ట పాళెం గ్రామంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆమె నేరుగా సీఎం కార్యక్రమం నుంచి కొల్లిమిట్ట పాళెం వెళ్లారు. మత్స్యకార కుటుంబాలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టపడుతున్నారని ఆమె పేర్కొన్నారు. వేట నిషేధ కాలమైన ఏప్రిల్ 14 నుంచి జూన్ 15 వరకు 61 రోజులు సముద్రంపై ఆధారపడి జీవించే గంగపుత్రుల కుటుంబాల చాలా ఇబ్బందులు పడుతాయని తెలిపారు. ఈ సమస్యలను గుర్తించి ప్రభుత్వం ఈ భృతిని అందిస్తోందన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి 2014లోనే చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని, అంతకుముందే అన్నగారు, తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు మత్స్యకారుల అభ్యున్నతికి విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో మత్స్యకారులకు కేవలం రూ.10 వేల భృతి మాత్రమే అందించారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దాన్ని రూ.20 వేలుకు పెంచిందని వివరించారు. అలాగే ప్రమాద బీమాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి మత్స్యకార కుటుంబాలకు మరింత భరోసా కల్పించిందని తెలిపారు. దేవుడి దయవల్ల ప్రమాదాలు జరగకూడదని కోరుకుంటున్నామని, ఒకవేళ అనుకోని ప్రమాదాలు జరిగితే, కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండేందుకు ప్రభుత్వం వెంటనే బీమా సాయం అందజేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమ బోట్ల సమస్యతో స్థానిక మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వలలు చిరిగిపోవడం వల్ల వేటకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ సమస్యను మొట్టమొదట తానే అసెంబ్లీలో ప్రస్తావించినట్లు గుర్తుచేశారు. ఇటీవల జరిగిన దురదృష్టకర ఘటన అనంతరం ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టిందన్నారు. మత్స్యకారులకు భద్రత కల్పించిందని చెప్పారు.

**రూ.10 వేలుగా ఉన్న భృతిని రూ.20 వేలుకు పెంచిన ఘనత చంద్రబాబుదే**

గత ప్రభుత్వంలో రూ.10 వేలుగా ఉన్న వేట నిషేధ భృతిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రూ.20 వేలకు పెంచిందని, అదే విధంగా రూ.5 లక్షలుగా ఉన్న మత్స్యకార బీమాను రూ.10 లక్షలకు రెట్టింపు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. పోయిన సంవత్సరం మొదటిసారి రూ.20 వేలు ఇచ్చారని, ఈ సంవత్సరం 2026లో మే 19న రూ.286 కోట్లు నేరుగా మత్స్యకారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం రూ.28 కోట్లు అదనంగా అందజేశారని వివరించారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ప్రతి మత్స్యకార కుటుంబానికి మేలు జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు.

**ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు... మత్స్యకారుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం**

కోవూరు నియోజకవర్గంలో మొత్తం 755 బోట్లను గుర్తించి, అర్హులైన 3,392 మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున మొత్తం రూ.6 కోట్ల 78 లక్షల 40 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విడవలూరు మండలంలో 428 బోట్లకు సంబంధించిన 2,081 కుటుంబాలకు రూ.4 కోట్ల 16 లక్షల సాయం, ఇందుకూరుపేట మండలంలో 327 బోట్లకు చెందిన 1,311 కుటుంబాలకు రూ.2 కోట్ల 62 లక్షల 20 వేల సాయం అందిందని పేర్కొన్నారు. ఈ సాయం కేవలం ఆర్థిక విషయం మాత్రమే కాదు, మత్స్యకారుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని ఎమ్మెల్యే నొక్కిచెప్పారు. మత్స్యకారులు అంటే గర్వంగా చెప్పుకునే స్థాయికి తీసుకెళ్తున్నారని, నాడు వ్యాపారులకు కూలీలుగా ఉన్న మత్స్యకారులను ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 'తీరం మనదే, బోటు మనదే, వేట మనదే ఇది సీబీఎన్ మాట' అని ముఖ్యమంత్రి తుమ్మలపెంటలో చెప్పిన మాటల స్ఫూర్తి ఇదేనని పేర్కొన్నారు. మత్స్యకార కార్పొరేషన్ కమిటీ ఏర్పాటు చేయాలని తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని, ఆయన పరిశీలిస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

# దళితుల ద్రోహి జగన్ : గంధమనేని

## ● వీధి సుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళులర్పించిన టీడీపీ నాయకులు



జీడీ నెల్లూరు (చైతన్యరథం): దళిత ద్రోహి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎస్ఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు అన్నారు. మంగళవారం ఎస్ఆర్ పురం మండలం కటికపల్లి పంచాయతీలో వైసీపీ మాజీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం సంస్మారణ సభ నిర్వహించారు. వీధి సుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వంలో దళితులపై దాడులు దౌర్జన్యాలు హత్యలు చేసి హత్య రాజకీయాన్ని ప్రోత్సహించింది. వైసీపీ ప్రభుత్వమని తెలిపారు. వీధి సుబ్రహ్మణ్యం డ్రైవర్గా పనిచేస్తున్నప్పుడు అతన్ని చంపి డోర్ డెలివరీ చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి అని తెలియజేశారు. గత మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి నాపైన సుమారు 18 కేసులో పెట్టారు మాట్లాడితే కేసులు.. అలా గ్రామాల్లో విరిగితే కేసులు పెట్టి నన్ను ఇబ్బంది చేసిన ధైర్యంగా ఎదుర్కొన్నానని జయశంకర్ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం, సహకార సంఘ చైర్మన్ నిరంజన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి బాబు నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్, మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు, మాజీ ఎంపీటీసీ కేఎం రవి, మాజీ జిల్లా కార్యనిర్వక కార్యదర్శి శేఖర్, ప్రసాద్ నరేష్, ఉదయ్, జలంధర్ నాయుడు, మాజీ ఎంపీటీసీ వెంకటరమణ, మాజీ యువత అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి... నోమేష్ రెడ్డి, త్యాగరాజు నాయుడు జగదీష్ నాయుడు బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలకు ఎమ్మెల్యే ముత్తుముల పరిష్కారం

## ● కంబం పట్టణంలో 132/33 కేవీ సబ్ స్టేషన్‌లో నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



గిద్దలూరు (చైతన్యరథం): నియోజకవర్గం కంబం పట్టణంలోని 132/33 సబ్ స్టేషన్‌లో నూతన 50 ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కంబం మండల పరిసర ప్రాంతాలలో రైతులు మరియు సామాన్యులు అగ్రికల్చర్ ద్వారా లోడ్ ఎక్కువ అవుతూ విద్యుత్ సరఫరా, కొరతను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే 50 ఎంవీఏ ట్రాన్స్ ఫార్మర్‌ను సర్వీస్‌లోకి తీసుకుని ప్రారంభించారు. ఈ ట్రాన్స్ ఫార్మర్ ద్వారా మరో 10 సంవత్సరాల వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, కంబం మండల, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిబలిజలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం : మంత్రి వాసంశెట్టి

## ● ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అధ్యక్షతన కూటమి పార్టీల నాయకుల సమావేశం



ఆచంట (చైతన్యరథం): ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ నివాసంలో తెలుగుదేశం, కూటమి పార్టీల శెట్టిబలిజ, గౌడ నాయకులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ రాష్ట్ర కార్మిక, వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శెట్టిబలిజ జాతి సంక్షేమం, అభివృద్ధి మరియు ఆత్మగౌరవ పరిరక్షణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. శెట్టిబలిజలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేయాలనే స్పష్టమైన సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మద్యం దుకాణాల్లో శెట్టిబలిజలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా వేలాది గీత కార్మిక కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించామని, విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ అందించడం ద్వారా పేద శెట్టిబలిజ యువతకు ఉన్నత విద్య అవకాశాలు మరింత చేరువయ్యాయని పేర్కొన్నారు. శెట్టిబలిజ యువత రాజకీయంగా ఎదగడానికి, ప్రభుత్వ పదవుల్లో అవకాశాలు పొందడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అలాగే శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకులు, సేవామూర్తి కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించేందుకు జీవో జారీ చేయడం జాతి చరిత్రకు, ఆత్మగౌరవానికి ప్రభుత్వం ఇచ్చిన గౌరవమన్నారు. శెట్టిబలిజల సేవలను గుర్తించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచే నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరు శెట్టిబలిజ జాతి ఉన్నంతకాలం సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందన్నారు. గత వైసీపీ పాలనలో బీసీలను, ముఖ్యంగా గీత కులాలను రాజకీయ ప్రయోజనాల కోసమే ఉపయోగించుకున్నారని విమర్శించారు. కానీ తెలుగుదేశం పార్టీ పాలనలోనే గీత కులాలకు రాజకీయ గుర్తింపు, ఆర్థిక ప్రోత్సాహం, సామాజిక గౌరవం లభించాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా శెట్టిబలిజల సంక్షేమం, యువత భవిష్యత్తు, ఉపాధి అవకాశాలు మరియు రాజకీయ సాధికారత కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు.



# సామర్లకోటలో దళిత నాయకుల నిరసన

## ●అనంతబాబును వెంటనే ఉరితీయాలి... దళితులపై జగన్‌ది కపటి ప్రేమ



సామర్లకోట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, నిమ్మకాయల రంగనాథ్, పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ ఆదేశాల మేరకు మంగళవారం సామర్లకోట పట్టణంలోని బలుసులపేటలోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత నాయకులు, యువకులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. దళిత నాయకులు గుడాల శంకర్, కలవల బుజ్జి, మొండెం సరయ్య, దాట్ల శ్రీను, ఇంజుమల్ల బాలకృష్ణ తదితరులతో కలిసి కాపవరపు కుమార్ కేకే ఆధ్వర్యం వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో దళిత నాయకులు, యువకులు పాల్గొని "అనంతబాబును వెంటనే ఉరితీయాలి", "దళితులపై జగన్ కపటి ప్రేమ నశించాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాపవరపు కుమార్ కేకే మాట్లాడుతూ... రాష్ట్రంలో 2019 నుండి 2024 వరకు దళితులపై అనేక దాడులు, అన్యాయాలు జరిగాయని ఆరోపించారు. సుమారు 56 వేల మందికి పైగా దళితులు వివిధ రకాల అన్యాయాలకు గురయ్యారని, వేల సంఖ్యలో దళితులపై దాడులు, హత్యలు జరిగాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో అనంతబాబును కాపాడేందుకు మాజీ ముఖ్యమంత్రి, గత ప్రభుత్వం వ్యవహరించిందని తీవ్రంగా విమర్శించారు.

# రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

●అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

●క్యాంప్ కార్యాలయంలో పి.ఆర్.ఐ అధికారులతో సమావేశం

●గ్రామాల వారిగా చేసిన అభివృద్ధిపై నివేదిక సిద్ధం చేయాలన్న సునీత



రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, పూర్తి చేసిన పనులకు ప్రారంభోత్సవాలు సిద్ధం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో పి.ఆర్.ఐ ఇంజనీర్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్, కనగానపల్లి, ఆత్మకూరు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న రోడ్ల పురోగతి గురించి చర్చించారు. ఇప్పటికే పూర్తయిన రోడ్లను ఎప్పుడు ప్రారంభించాలన్నది, ఇంకా ఏ గ్రామంలో రోడ్లు నిర్మించాలన్నది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలాలు గ్రామాల వారీగా, మండల కేంద్రాలకు, ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి అవసరమైన లింకు రోడ్లను గుర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాల జాబితాను తయారు చేయాలని, సీఎంఆర్ఎఫ్‌తో పాటు వ్యక్తిగతంగా సాయం చేసిన వాటి గురించి కూడా పూర్తిస్థాయిలో నివేదిక సిద్ధం చేయాలన్నారు.

**ఎమ్మెల్యే సునీత చొరవతో ఆత్మకూరులో తాగునీటి సమస్యకు పరిష్కారం**

గత కొన్ని రోజులుగా ఆత్మకూరు మండల కేంద్రంలోని పలు కాలనీల్లో తాగునీటి సమస్య నెలకొంది. సోమవారం రాత్రి ఎమ్మెల్యే సునీత ఆత్మకూరు మండల కేంద్రానికి వెళ్లిన సమయంలో స్థానికులు ఈ సమస్యను తెలియజేశారు. వెంటనే ఆమె జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందిని వివరించారు. జిల్లా కలెక్టర్, డిపిఓ సమస్యపై స్పందించారు. మంగళవారం ఉదయం స్థానిక అధికారులు ట్యాంకర్ల ద్వారా సమస్య ఉన్న ప్రాంతాలలో నీటిని అందించారు. సమస్య చెప్పిన వెంటనే... ఎమ్మెల్యే సునీత స్పందించారని ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# జగన్‌రెడ్డి పాలనలో దళితులపై పెద్దఎత్తున దాడులు

● నంద్యాలలో దళిత అమరులకు నివాళులర్పించిన టీడీపీ నేతలు



నంద్యాల (చైతన్యరథం): నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ ఆధ్వర్యంలో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చేత దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్యకు గురైన ఘటనను స్మరించుకుంటూ, ఆయనకు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ మరియు దళిత సంఘ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ... జగన్‌రెడ్డి పాలనలో దళితులపై దాడులు, హత్యలు అత్యధికంగా జరిగాయని ఆరోపించారు. వైసీపీ నాయకుల చేత వీధి సుబ్రహ్మణ్యం హత్యకు గురై "డోర్ డెలివరీ" చేసిన ఘటన రాష్ట్రాన్ని కలచివేసిందన్నారు. అలాగే కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. వీరు కేవలం బాధితులు మాత్రమే కాదని, దళిత అమరులని కొనియాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 200 మందికి పైగా దళితులు హత్యలకు గురయ్యారని, దళితులకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళిత సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. దళిత మహిళలపై అత్యాచారాలు, అన్యాయాలు పెరిగినా వైసీపీ నాయకత్వం స్పందించలేదని మండిపడ్డారు. సామాజిక న్యాయం పేరుతో అధికారంలోకి వచ్చి, దళితుల హక్కులను కాలరాశారని విమర్శించారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, అదే దళిత సమాజాన్ని అణగదొక్కడం దుర్మార్గమని అన్నారు. దళితులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోలేదని, దళితులకు ఇచ్చిన హామీల అమలులో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. జగన్ ప్రభుత్వ పాలన అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా సాగిందని, నిరుద్యోగం, భూమి సమస్యలు, విద్యా అవకాశాల లోపం దళిత యువత భవిష్యత్తును దెబ్బతీసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం జరగలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు అడ్వకేట్ బాలస్వామి, బెనర్జీ, లక్ష్మణ్ దండోరా, మాజీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల. శ్రీరాములు, జిల్లా కార్యదర్శి సౌభాగ్య పాల్గొన్నారు.

# మోటార్‌సైకిల్ తయారీ హబ్‌గా ఏపీ

●2,508 కోట్ల పెట్టుబడితో 3 వేల ఉద్యోగాలు... ఏపీ ఆటోమొబైల్ రంగంలో మరో కీలక మైలురాయి



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఆటోమొబైల్ రంగంలో మరో కీలక మైలురాయిని చేరుకునే దిశగా అడుగులు వేస్తోంది. ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ రాష్ట్రంలో భారీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో ఏపీ దేశంలో ప్రముఖ మోటార్‌సైకిల్ తయారీ హబ్‌గా ఎదుగుతోంది. ఈ ప్రాజెక్టుతో రాష్ట్రానికి సుమారు రూ.2508 కోట్ల పెట్టుబడి రానుండగా, వేలాది ఉద్యోగ అవకాశాలు కూడా లభించనున్నాయి. తిరుపతి జిల్లా సత్యవేడు ప్రాంతంలో ఈ కొత్త తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. తమిళనాడుకు వెలుపల రాయల్ ఎన్‌ఫీల్డ్ ఏర్పాటు చేస్తున్న తొలి పెద్ద ఉత్పత్తి కేంద్రం ఇదే కావడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూములను కేటాయించినట్లు తెలుస్తోంది. వనెల్లూరు, రాళ్లకుప్పం గ్రామాల పరిధిలో వందల ఎకరాల్లో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. ఈ ప్రాజెక్టు రెండు దశల్లో అమలు కానుంది. మొదటి దశలో తయారీ యూనిట్‌తో పాటు వెండర్ పార్క్‌ను అభివృద్ధి చేయనుండగా, రెండో దశలో పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించనున్నారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత సంవత్సరానికి సుమారు 9 లక్షల మోటార్‌సైకిళ్ల తయారీ సామర్థ్యం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రాయల్ ఎన్‌ఫీల్డ్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 14.6 లక్షల యూనిట్లుగా ఉంది.

ఈ పెట్టుబడితో ప్రత్యక్షంగా, పరోక్షంగా మూడు వేలకుపైగా ఉద్యోగాలు సృష్టించబడనున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. కొన్ని నివేదికలు ఈ సంఖ్య 5 వేల వరకు ఉండొచ్చని పేర్కొన్నాయి. ముఖ్యంగా తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఆటోమొబైల్ అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లు, లాజిస్టిక్స్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందే అవకాశముంది. ఈ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక మండలి ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఆకర్షణపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఫలితంగానే ఈ భారీ పెట్టుబడి రాష్ట్రానికి వచ్చిందని అధికారులు చెబుతున్నారు. మంత్రి నారా లోకేష్ కూడా ఈ ప్రాజెక్టును రాష్ట్ర ఆటోమొబైల్ రంగానికి కీలక ముందడుగుగా అభివర్ణించారు. ఇటీవల ఎలక్ట్రానిక్స్, బ్యాటరీ తయారీ, ఈవీ రంగాల్లో కూడా ఏపీకి భారీ పెట్టుబడులు రావడం గమనార్హం. చిత్తూరు జిల్లాలో క్యాథోడ్ మెటీరియల్ ప్లాంట్‌కు రూ.2550 కోట్ల పెట్టుబడి రావడం తర్వాత, ఇప్పుడు మోటార్‌సైకిల్ తయారీ రంగంలో కూడా పెద్ద సంస్థలు ఆసక్తి చూపడం రాష్ట్ర పరిశ్రమల వృద్ధికి ఊతమిస్తోంది.

ఈ ప్రాజెక్టు అమలుతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారత ఆటోమొబైల్ తయారీ మ్యాప్‌లో కీలక స్థానాన్ని సంపాదించనుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ప్రత్యేకించి చెన్నై-తిరుపతి పారిశ్రామిక కారిడార్‌కు ఇది మరింత బలం చేకూర్చే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మీ ధర్నాలు చూసి... మీ పార్టీ నేతలే నవ్వుకుంటున్నారు : సోమిరెడ్డి

అమరావతి (చైతన్యరథం): పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైసీపీ నేతలు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలు పూర్తిగా విఫలమయ్యాయని టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఈ ఆందోళనల్లో మీ పార్టీ వాళ్లే పాల్గొన లేదనే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. సోమవారం మీరు చేపట్టిన ధర్నాలు చూసి.. మీ పార్టీ నేతలే నవ్వుకుంటున్నారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. మంగళవారం రాజధాని అమరావతిలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్ ధరలు జగన్ ప్రభుత్వ హయాంలోనే పెంచారని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు మీరే ఆందోళన చేయడం ఏమిటని వైసీపీ నేతలను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. మీ పార్టీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి పెంచిన ధరలపై మీరే ఆందోళన చేస్తారా? అంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. టీడీపీ ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు అవుతుందని పేర్కొన్నారు. ఈ సమయంలో పెట్రోల్, డీజిల్‌పై తాము నయాపైసా పెంచామా? అని వైసీపీ నేతలను సూటిగా ఆయన ప్రశ్నించారు. అసలు విషయాలు తెలుసుకోకుండా వైసీపీ నేతలు రోడ్డెక్కి ఆందోళన చేయడం సిగ్గు చేటని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభివర్ణించారు. గతంలో మీ ప్రభుత్వం పెంచిన ధరలపై మీరే ఆందోళన చేయడాన్ని ప్రజలంతా గమనిస్తున్నారనే విషయాన్ని తెలుసుకోవాలంటూ వైసీపీ కేడర్‌కు ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. అసలు వైసీపీకి రాజకీయ పార్టీగా ఉండే అర్హత లేదన్నారు. వైసీపీ హయాంలో అరాచకాలకు అంతే లేకుండా పోయిందన్నారు. వైసీపీ అరాచకాలను ప్రజలు ఎప్పటికి మర్చిపోలేరని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు.

# రోడ్డు ప్రమాద మృతులకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి (చైతన్యరథం): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని మంగళవారం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అందజేశారు. కదిరి రూరల్ కుమ్మర వాండ్లపల్లి గ్రామంలో గత నెల 15వ తేదిన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యు బారిన పడిన దుర్గం. మహబూన్ని, విశ్వనాథ్ రెడ్డి, షేక్ అస్లాం భాష, మధుసూదన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందించిన 5లక్షల ఆర్థిక సహాయం అందజేశామని, బాధిత కుటుంబానికి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మార్వో రెడ్డి శేఖర్, ఆర్ ఐ విజయ్ కుమార్, రూరల్ కన్వీనర్ హరి, భార్గవ, సురేష్ రెడ్డి, ప్రేమలత, కదిరి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ కదిరి రూరల్ మండలం నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ నిర్వహించిన మొక్కుబడి నిరసనలు... తన ఉనికిని కాపాడుకోవడానికే!

●అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు



అనంతపురం (చైతన్యరథం): పెట్రోలు డీజిల్ పైన కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన మూడు రూపాయలు ధరలకు వ్యతిరేకంగా వైసీపీ గత సోమవారం నిరసనకి పిలుపు ఇవ్వడం హాస్యాస్పదం, సిగ్గుచేటని అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2019 నుంచి 24 వరకు పదిసార్లు పెట్రోల్ ధరల పెంచిన వైసీపీ... ఈరోజు మాట్లాడే నైతిక హక్కు మీకుందా? అని ఘాటుగా ప్రశ్నించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనలో పెరిగిన ధరలు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం కాదని... పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల ప్రభావంతో పెరిగిన క్రూడ్ ఆయిల్ ధరల వల్ల కేంద్ర ప్రభుత్వం ఆయిల్ కంపెనీల నష్టాలను తగ్గించడానికి ధరలు పెంచామే తప్ప... ప్రజలను ఇబ్బంది పెట్టడం కోసం కాదని తెలిపారు. గత రెండు నెలలుగా అన్ని దేశాలు పెట్రోల్ డీజిల్ సరఫరా సక్రమంగా లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్న కనీస అవగాహన వైసీపీ నాయకులకు లేకపోవడం శోచనీయం. మీ ఉనికిని కాపాడుకోవడానికి పనికిరాని విషయానికి రోడ్డు మీదకు వస్తామంటే ప్రజలు అంగీకరించే పరిస్థితి లేదని వైసీపీ గుర్తుంచుకోవాలని హితవు చెప్పారు.

# యూకే-బోర్హామ్‌వుడ్ మేయర్‌గా 23ఏళ్ల ప్రవాస భారతీయుడు

**ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల రాజకీయాల్లో ప్రవాస భారతీయులు తమదైన ముద్ర వేస్తున్న తరుణంలో బ్రిటన్ వేదికగా మరో ఘనత నమోదైంది. తుషార్‌కుమార్ అనే భారత సంతతి యువకుడు కేవలం 23 ఏళ్ల వయసులోనే బ్రిటన్ చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కుడైన మేయర్‌గా ఎన్నికై సరికొత్త రికార్డు సృష్టించారు. ఎల్‌స్ట్రీ-బోర్హామ్‌వుడ్ కౌన్సిల్ మేయర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు.**

## అతి పిన్న వయసులోనే ఉన్నత శిఖరాలకు చేరుకున్న తుషార్ కుమార్



**బ్రిటన్:** అంతర్జాతీయ వేదికలపై భారత సంతతి వ్యక్తులు తమ ప్రతిభతో అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తూనే ఉన్నారు. తాజాగా బ్రిటన్ మేయర్‌గా మన దేశానికి చెందిన ఓ 23 ఏళ్ల యువకుడు ఎన్నికై అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. తూర్పు ఇంగ్లండ్‌లోని ప్రతిష్ఠాత్మక 'ఎల్‌స్ట్రీ-బోర్హామ్‌వుడ్' టౌన్ కౌన్సిల్‌కు ఆయన నూతన మేయర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బోర్హామ్‌వుడ్‌లోని ఫెయిర్‌వే హాలులో అత్యంత వైభవంగా జరిగిన 'మేయర్ మేకింగ్ సెర్మనీ' అధికారిక కార్యక్రమంలో ఈ నియామకాన్ని ఖరారు చేశారు. యూకే చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో మేయర్‌గా ఎన్నికైన ఇతని పేరు తుషార్ కుమార్.

### పొలిటికల్ సైన్స్ విద్యార్థి నుంచి మేయర్ వరకు...

బ్రిటన్‌లోని ప్రముఖ అధికారపక్షమైన 'లేబర్ పార్టీ' సభ్యుడిగా ఉన్న తుషార్‌కుమార్‌కు రాజకీయాలంటే చిన్నప్పటి నుంచే మక్కువ ఎక్కువ. అందుకే లండన్‌లోని ప్రఖ్యాత 'కింగ్స్ కాలేజ్' నుంచి పొలిటికల్ సైన్స్‌లో ఉన్నత విద్య అభ్యసించారు. చదువుకునే రోజుల్లోనే స్థానిక పౌర, సమాజ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఈ క్రమంలో 2023లో మొదటిసారిగా ఎల్‌స్ట్రీ-బోర్హామ్‌వుడ్ కౌన్సిల్‌లో సభ్యుడిగా చేరారు. తన పని తీరుతో అందరినీ ఆకట్టుకుని.. మేయర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు డిప్యూటీ మేయర్‌గా కూడా విజయవంతంగా సేవలు అందించారు.

తుషార్‌కుమార్‌కు కేవలం రాజకీయాల్లోనే కాకుండా పాలనాపరమైన ఇతర రంగాల్లోనూ మంచి అనుభవం ఉంది. బ్రిటన్ ప్రభుత్వానికి చెందిన 'డిపార్ట్‌మెంట్ ఫర్ వర్క్ అండ్ పెన్షన్స్' (డీడబ్ల్యూపీ) సంస్థకు ఆయన సలహాదారుగా వ్యవహరించారు. ఎల్‌జీబీటీక్యూ ప్లస్ (ఎల్‌జీబీటీక్యూ ప్లస్) హక్కుల కోసం పనిచేసే ఒక ప్రముఖ సామాజిక సంస్థలో రీసెర్చ్ అనలిస్ట్‌గా కూడా విధులు నిర్వర్తించారు.

### యువతకు స్ఫూర్తిగా నిలుస్తా: తుషార్‌కుమార్

ఇది నాకు దక్కిన అద్భుతమైన గౌరవం. లండన్ కింగ్స్ కాలేజీలో పొలిటికల్ సైన్స్ చదవడం నుంచి ఈ రోజు నేను ఎంతో ప్రేమించే నగరానికి మేయర్‌గా సేవ చేసే స్థాయికి రావడం నిజంగా ఒక కలలా అనిపిస్తోంది. ఇంత చిన్న వయసులోనే నన్ను నమ్మి ఈ బాధ్యతను అప్పగించి, నా రాజకీయ ప్రయాణంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నేను డిప్యూటీ మేయర్‌గా ఉన్నప్పుడు ఎన్నో సలహాలు, సూచనలు ఇచ్చిన మాజీ మేయర్ కౌన్సిలర్ డాన్ ఓజారోకు నా ప్రత్యేక ధన్యవాదాలు. నా పదవీ కాలంలో నగర ప్రజలతో నిరంతరం మమేకమవుతాను. స్వచ్ఛంద సంస్థలకు, కమ్యూనిటీ గ్రూపులకు పూర్తి ప్రోత్సాహం అందిస్తాను. నా ఈ విజయం మరింత మంది యువతీ, యువకులు రాజకీయాల్లోకి వచ్చేలా, ప్రజా సేవలో భాగస్వామ్యమయ్యేలా స్ఫూర్తి ఇస్తుందని ఆశిస్తున్నాను.




# అమెరికాలో మన మామిడి పండ్లకు భలే క్రేజ్

**ధర ఎంతైనా తగ్గేదేలే అంటున్న ప్రవాసులు, అమెరికన్లు**

**'మ్యాంగో డిప్లమసీ' అంటూ భారత కాన్సులేట్ జనరల్ వ్యాఖ్య**

**సియాటిల్ మార్కెట్లలో గంటల వ్యవధిలోనే అమ్ముడైన కేసర్ రకం**

**యూఎస్ఏ:** అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో భారతీయ మామిడి పండ్లకు మునుపెన్నడూ లేని విధంగా విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. రుచిలో రారాజులైన మన దేశానికి చెందిన ఆల్ఫాన్సో, కేసర్ వంటి విశిష్ట రకాల కోసం అక్కడి ప్రజలు ఎగబడుతున్నారు. ఇటీవల వాషింగ్టన్‌లోని ప్రముఖ సియాటిల్ సూపర్ మార్కెట్లలోకి అమ్మకానికి వచ్చిన కేసర్ మామిడి పండ్ల స్టాక్ కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే పూర్తిగా అమ్ముడైపోవడం గమనార్హం. సూపర్ మార్కెట్ల ముందు అమెరికన్లు క్యూ కట్టి మరీ మామిడి పండ్లను కొనుగోలు చేస్తున్న దృశ్యాలకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. దీనిని బట్టి సాధారణ అమెరికన్లు సైతం ఇప్పుడు భారతీయులలాగే మ్యాంగో ప్రియులుగా మారిపోతున్నారని స్పష్టమవుతోంది. ఈ మేలి రకం మామిడి పండ్లను సుదూర తీరాలైన అమెరికాకు సురక్షితంగా చేర్చడంలో కీలక పాత్ర పోషించిన సియాటిల్‌లోని భారత కాన్సుల్ జనరల్ ప్రకాష్ గుప్తా, ఈ అద్భుత పరిణామాన్ని ఇరు దేశాల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసే "మ్యాంగో డిప్లమసీ (మామిడి పండ్ల దౌత్యం)"గా అభివర్ణించారు. అంతర్జాతీయ మార్కెట్లో సుమారు 12 పండ్లు ఉండే ఒక చిన్న మామిడి బాక్సు ధర ఏకంగా 60 డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.5వేలు) పలుకుతున్నా కొనడానికి ఎవరూ వెనుకాడకపోవడంతో డిమాండ్ ఏమాత్రం తగ్గట్లేదు. ఇంత భారీ ధర ఉన్నప్పటికీ వీటిని అక్కడ నివసిస్తున్న ప్రవాస భారతీయుల కంటే అమెరికా స్థానికులే విరివిగా కొనుగోలు చేస్తున్నారని విక్రయదారులు సగర్వంగా చెప్తున్నారు. అసలు భారత్ నుంచి విమానాల్లో మామిడి పండ్ల లోడు బయల్దేరకముందే అమెరికాలో ఈ బాక్సులన్నీ ఆన్‌లైన్ ద్వారా అడ్వాన్స్ బుకింగ్ అయిపోతున్నాయని ప్రముఖ అంతర్జాతీయ పత్రిక 'వాల్‌స్ట్రీట్ జర్నల్' తన తాజా ప్రత్యేక కథనంలో వెల్లడించింది.



# 'టాల్' ఆధ్వర్యంలో లండన్‌లో ఉత్సాహంగా... బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**యూకే:** యునైటెడ్ కింగ్‌డమ్‌లోని తెలుగు సమాజంలో క్రీడా ఉత్సాహాన్ని పెంపొందిస్తూ 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్' (TAL) ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2026 ఫైనల్స్ స్లౌలోని హెర్షెల్ గ్రామర్ స్కూల్‌లో అత్యంత వైభవంగా ముగిసింది. తెలుగు కమ్యూనిటీకి చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారులను, అభిమానులను ఒకే వేదికపైకి తెచ్చిన ఈ టోర్నమెంట్ రోజంతా హోరాహోరీ పోటీలు, క్రీడాస్ఫూర్తితో సాగింది. ఈ క్రీడా సంబరంలో వివిధ విభాగాల నుంచి 70 మందికి పైగా క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చాటారు.

**వివిధ విభాగాల్లో విజేతలు..**

ఈ టోర్నమెంట్‌లో అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన పురుషుల డబుల్స్ విభాగంలో అమర్-మహి జంట విన్నర్స్‌గా నిలవగా.. సంతోష్ చెబ్రోలు-ఆకాష్ గుండ్లతాటి జంట రన్నర్స్ అప్‌గా నిలిచారు. పురుషుల 40+ డబుల్స్ విభాగంలో శ్రీ-సురేష్ జోడీ విజయం సాధించగా... రవి పోతూరి-సురేందర్ మసూరం జంట రన్నరప్‌తో సరిపెట్టుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో మనోభిరామ్ వడ్డి-జ్యోత్స్న చుక్కైరా జంట టైటిల్ కైవసం చేసుకోగా అమర్-ఆశ్రిత జంట ద్వితీయ స్థానంలో నిలిచింది.

మహిళల విభాగాల్లోనూ పోటీలు ఆకట్టుకున్నాయి. డబుల్స్‌లో ఆశ్రిత-జ్యోత్స్న జంట విన్నర్స్‌గా నిలవగా... స్మిత, గీతిక జంట రన్నరప్స్‌గా నిలిచారు. 35+ డబుల్స్ విభాగంలో శిల్ప-జి శంకర్ సేట్ జోడీ విజేతలుగా, స్మిత-లక్ష్మి జంట రన్నరప్స్‌గా నిలిచారు. జూనియర్ గర్ల్స్ డబుల్స్ విభాగంలో సింధుజ దేవరకొండ- హవిషా బత్తుల అద్భుత ప్రదర్శనతో విజయం సాధించగా సంజనా పడిగల-సహస్ర నారోజు జంట రన్నరప్స్‌గా నిలిచారు.

**క్రీడాకారులకు అభినందనలు, నిర్వాహకులకు కృతజ్ఞతలు**

టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన విజేతలను, ప్రతిభ చాటిన క్రీడాకారులను 'టాల్' చైర్మన్ రవి సబ్బా ప్రత్యేకంగా అభినందించారు. స్పోర్ట్స్ ట్రస్టీ సత్య పెద్దిరెడ్డి మాట్లాడుతూ... టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అహర్నిశలూ శ్రమించిన స్పోర్ట్స్ ఇన్చార్జి సింధూర చెరకుతో పాటు బ్యాడ్మింటన్ కమిటీ సభ్యులు అనిల్ రెడ్డి, బాలాజీ కల్లూరు, మీనా దేవనబోయిన, దివ్య మూలా, రవి దేవనబోయిన, కృష్ణ కిషోర్, రాజేష్ తోలేటి, శ్రీధర్ సోమిశెట్టి, సుధాకర్ గుబ్బలలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ఈవెంట్ విజయవంతం కావడానికి స్వచ్ఛందంగా సేవలందించిన వాలంటీర్లకు చైర్మన్ రవి సబ్బాతో పాటు సహ ట్రస్టీలు అనిల్ అనంతుల, అశోక్ మాడిశెట్టి, రవి మోచెర్ల, వెంకట్ నీలా, కిరణ్ కప్పేట హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. యూకే అంతటా క్రీడలు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే లక్ష్యంతో 'టాల్' నిరంతరం ఇలాంటి సాంస్కృతిక, క్రీడా ఈవెంట్లు నిర్వహిస్తూ తెలుగు సమాజ బంధాలను మరింత బలోపేతం చేస్తోందని ప్రతినిధులు పేర్కొన్నారు.





# వీధి కుక్కలు.. ప్రజల ప్రాణాల భద్రతా అంశం

- ప్రమాదకరమైన వాటికి కారుణ్య మరణం
- పట్టుకున్న చోటే తిరిగి వదిలివేయొద్దు
- సంతానోత్పత్తి నియంత్రణకు చర్యలు
- యాంటీ రేబిస్ మందులు ఉంచాలి
- సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు





న్యూఢిల్లీ: బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలను తొలగించాలంటూ గతంలో జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. గతంలో జారీ చేసిన ఆ ఉత్తర్వులను సవరించాలని చేసిన విజ్ఞప్తిని కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. స్కూల్, కాలేజీ, రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర బహిరంగ ప్రదేశాల్లో కుక్కలను తొలగించాలంటూ జంతు ప్రేమికులు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారించింది. ఈ సందర్భంగా జంతు సంక్షేమ బోర్డు దాఖలు చేసిన అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా తన తీర్పులో.. పలు కీలక అంశాలను సుప్రీంకోర్టు ప్రస్తావించిం ది. వీధి కుక్కల సమస్యను జంతు సంక్షేమ అంశంగా కాకుండా ప్రజల ప్రాణాల భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాలని పిటిషనర్లకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా రూపొందించిన నియమావళిని సమర్ధ వంతంగా అమలు చేయడం కోసం అవసరమైన చర్యలు తీసుకో వాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు సూచిం చింది. ప్రతి జిల్లాలో కనీసం ఒక పూర్తిస్థాయి యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. జనాభా ను దృష్టిలో ఉంచుకుని అవసరమైతే జిల్లాలో ఈ కేంద్రాల సంఖ్య ను పెంచాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది. యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధనలు కచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశిం చింది. ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకుని స్కూళ్లు, కాలేజీలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లతోపాటు ఇతర ప్రదేశాల్లో కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దేశవ్యాప్తంగా యాంటీ రేబిస్ మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. రహదారులపై సంచరించే పశువుల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జాతీయ రహదారులపై తిరిగే జంతువుల సమస్యల పర్యవేక్షణ కోసం ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎన్‌హెచ్‌ఏఐను కోరింది. రేబిస్ బారిన పడిన లేదా మానవుల ప్రాణాలకు ముప్పుగా పరిణమించే ప్రమాదకర కుక్కల విషయంలో చట్టబద్ధంగా అనుమతించిన కారుణ్య మరణానికి చర్యలు తీసుకోవచ్చని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల అమలు కోసం విధులు నిర్వహించే ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వాలకు సూచించింది. విధులు నిర్వర్తించే క్రమంలో వారిపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## ఉత్తరాఖండ్ మాజీ సీఎం కన్నుమూత



*డెహ్రాడూన్: ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి మేజర్ జనరల్ (రిటైర్డ్) భువన్ చంద్ర ఖండూరి సుదీర్ఘ అస్వస్థతతో మంగళవారం కన్నుమూశారు. ఆయన వయస్సు 91 సంవత్సరాలు. మాక్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. ఉత్తరాఖండ్ రాజకీయాల్లో ప్రముఖ నేతగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా సేవలందించిన ఖండూరి మృతితో రాష్ట్రంలో విషాద ఛాయలు అలముకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ సహా పార్టీలకు అతీతంగా పలువురు రాజకీయ ప్రముఖులు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నేతగా ఖండూరి 2007 నుంచి 2009 వరకూ, తిరిగి 2011 నుంచి 2012 వరకూ రెండు సార్లు ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. 2009లో రాష్ట్రంలోని ఐదు లోక్‌సభ స్థానాల్లో పార్టీ ఓడిపోవడంతో నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేశారు. 2011లో ఆయనను తిరిగి సీఎంగా పార్టీ నియమించిం ది. కేంద్ర మంత్రిగా కూడా ఖండూరి పనిచేశారు.*

**ఖండూరి మృతి తీరని లోటు**

*జనరల్ ఖండూరి మృతికి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి సంతాపం తెలిపారు. ఆయన మృతి రాష్ట్రానికే కాకుండా జాతీయ రాజకీయ రంగానికి తీరని లోటని అన్నారు. భారత సైన్యంలో అసమాన సేవలందించారని, దేశసేవ, క్రమ శిక్షణ, అంకితభావానికి ఉదాహరణగా నిలిచారని గుర్తుచేసుకున్నారు.*

### జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యల కేసు..

## అరవింద్ కేజ్రీవాల్‌కు నోటీసులు



న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యల కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్‌కు ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. ముగ్గురికీ కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది. జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యల కేసుపై జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ రవీందర్ దుడేజాలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్‌లకు ధర్మాసనం కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది. వీరంతా నాలుగు వారాల లోపు సమాధానాన్ని దాఖలు చేయాలని కోర్టు ఆదేశిం చింది. విచారణను ఆగస్టు 4వ తేదీకి వాయిదా వేసింది.

**ఇంతకీ ఏం జరిగిందంటే..**

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసును విచారిస్తున్న జస్టిస్ స్వర్ణకాంత శర్మను ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, వారి మద్దతుదారులు టార్గెట్ చేశారు. సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు, వీడియోలు పెట్టారు. ఓ విద్యాసంస్థలో జస్టిస్ స్వర్ణకాంత శర్మ మాట్లాడిన పాత వీడియో ను ఎడిట్ చేసి, ఆమె ఓ రాజకీయ పార్టీకి అనుకూలంగా మాట్లా డుతున్నట్లుగా తప్పుగా ప్రచారం చేశారు. ఆమె ఈ కేసును నిష్పక్ష పాతంగా విచారించలేరని సోషల్ మీడియాలో పెద్దఎత్తున ప్రచా రం చేశారు. ఆ ప్రచారంపై జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఫైర్ అయ్యా రు. తనపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం సాగించారనే ఆరోపణలపై గురువారం స్వచ్ఛందంగా కోర్టు ధిక్కరణ చర్యలను ప్రారంభించారు. అదే సమయంలో ఈ కేసు విచారణ నుంచి తప్పుకొంటున్నట్టు ప్రకటించారు.





## నీట్ పేపర్ లీక్ వెనక బ్యూటీషియన్ హస్తం

**- ప్యానెల్ సభ్యురాలితో కలిసి కుట్ర**

**- పరీక్షకు 10 రోజుల ముందే లీక్**



న్యూఢిల్లీ: నీట్ పేపర్ లీకేజీ ఘటనలో సీబీఐ పురోగతి సాధిం చింది. ఈ కుట్ర వెనక పుణేకు చెందిన 46 ఏళ్ల బ్యూటీషియన్ 'కామన్ లింక్'గా వ్యవహరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ట్యూషన్ కోసం వచ్చే విద్యార్థులను, కార్పొరేట్ పాఠశాలల ఉపా ధ్యాయులను కలుపుతూ నెట్‌వర్క్ నడిపే మనీషా వాఘ్మారే అనే బ్యూటీషియన్.. అదే పరిచయాలతో నీట్ పేపర్‌ను అమ్ముకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో మనీషాను ఇప్పటికే అరెస్ట్ చేసిన సీబీఐ..ఆమె ఇచ్చిన సమాచారంతోనే కేసులో అసలు సూత్రధారుల్లో ఒకరైన ప్యానెల్ సభ్యురాలు మనీషా గురునాథ్ మందరేతో పాటు కెమిస్ట్రీ లెక్చరర్ పీవీ కులకర్ణిలను అదుపులోకి తీసుకుంది. ప్రస్తుతం వీరు దర్యాప్తు సంస్థ కస్టడీలో ఉన్నారు. ఈ ముఠా ఒక్కో విద్యార్థి వద్ద నుంచి సుమారు రూ.10 లక్షల వరకు డీల్ కుదుర్చుకుని తలా రూ.3 లక్షలు పంచుకోవాలని నిర్ణ యించుకున్నారు. పేపర్ కొనేందుకు సరైన విద్యార్థులను గుర్తించి న వాఘ్మారే.. ఈ పథకాన్ని నాసిక్‌లో కౌన్సెలింగ్ బిజినెస్ నడిపే శుభమ్‌తో పంచుకుందని సీబీఐ వెల్లడించింది. బ్యూటీషియన్ వాఘ్మారే నడిపిన నెట్‌వర్క్ ఆధారంగా మహారాష్ట్రలోని లాతూర్‌లో ఓ ప్రముఖ కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకుడు శివరాజ్‌ను సీబీఐ ఆదివారం అరెస్ట్ చేసింది. అతని నివాసంలో జరిపిన సోదాల్లో లీకైన ప్రశ్నపత్రం కనిపించినట్లు తెలుస్తోంది. పరీక్షకు 10 రోజుల ముందే సూత్రధారుల నుంచి ప్రశ్నలు, జవాబుల సెట్‌ను సంపాదించినట్లు సమాచారం. ఆ తర్వాత 'ఎంపిక' చేసుకున్న విద్యార్థులకు వారి నోట్‌బుక్‌లో చేతిరాతతో ఈ ప్రశ్నలు రాయిం చారు. పరీక్ష ముగిసిన తర్వాత వాటిని తగలబెట్టినట్లు సీబీఐ గుర్తించింది.

# విజయ్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలొచ్చు: స్టాలిన్





చెన్నై: మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తమిళనాడులో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై సంచలన కామెంట్లు చేశారు. విజయ్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలొచ్చని అన్నారు. ముందస్తు ఎన్నికలకు డీఎంకే శ్రేణులు సిద్ధంగా ఉండాలని చెప్పారు. జిల్లా సెక్రటరీలతో ఎంకే స్టాలిన్ సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. డీఎంకే లోని సీనియర్ నేతలు కూడా విజయ్ ప్రభుత్వం ఎక్కువ కాలం అధికారంలో ఉండదని అంటున్నారు. ఆదివారం డీఎంకే పార్టీ సీనియర్ నేత, తిరుచెందూర్ ఎమ్మెల్యే అనిత రాధాకృష్ణన్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ విజయ్ ప్రభుత్వం నాలుగు లేదా ఆరు నెలల్లో కుప్పకూలుతుందని అన్నారు. మళ్లీ ఎంకే స్టాలిన్ సీఎం అవుతారని చెప్పారు.

**ఎప్పుడు.. ఏమైనా జరగొచ్చు..**

2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలిచింది. విజయ్ రెండు స్థానాల్లో విజయం సాధించటంతో.. ఓ స్థానానికి రాజీనామా చేశారు. ప్రస్తుతం టీవీకే ఎమ్మెల్యేల సంఖ్య 107 మాత్రమే. వీసీకే, సీపీఐ, సీపీఎమ్, ఐయూ ఎమ్ఎల్, కాంగ్రెస్ మద్దతుతో కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 25 మంది అన్నాడీఎంకే ఎమ్మెల్యే లు విజయ్‌కి తమ మద్దతు తెలిపారు. అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు విజయ్ వైపు వెళ్లినా లాభం లేకపోవచ్చు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని స్పీకర్ లేదా కోర్టు ఎప్పుడైనా వారిని డిస్ క్వాలిఫై చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి కూటమిలోని పార్టీలే విజయ్ ప్రభుత్వానికి దిక్కు. డీఎంకే పార్టీ కూటమిలో ఏ చిన్న కలకలం సృష్టించినా ప్రభుత్వం కుప్పకూలి పోయే అవకాశం ఉంది. ప్రస్తుతం కూటమిలో ఉన్న వీసీకే పార్టీ డీఎంకే నేతృత్వంలోని లౌకిక ప్రగతిశీల కూటమిలో భాగస్వామిగా ఉంది. టీవీకే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్‌కు దగ్గరగా ఉన్నప్పుడు.. వీసీకే పార్టీ టీవీకేకు మద్దతు ప్రకటించిం ది. టీవీకేకు మద్దతు ఇచ్చినంత మాత్రాన తాము డీఎంకే కూటమిని వీడినట్లు కాదని, తమ పొత్తు కొనసాగు తుందని వీసీకే స్పష్టం చేసింది. వీసీకే సాయంతో విజయ్ ప్రభుత్వాన్ని డీఎంకే ఎప్పుడైనా కూల్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకు లు అభిప్రాయ పడుతున్నారు.



# పుతిన్ మళ్లీ ఢిల్లీకి!

## బ్రిక్స్ వేదికగా భారత్-రష్యా బంధం బలపడనుంది

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రాబోయే సెప్టెంబర్‌లో మరోసారి భారత్ పర్యటనకు రానున్నారు. గత డిసెంబర్‌లో పర్యటన పూర్తిచేసుకున్న పుతిన్, కేవలం తొమ్మిది నెలల వ్యవధిలోనే తిరిగి న్యూఢిల్లీలో అడుగుపెట్టనుండటం దౌత్యపరంగా అత్యంత ముఖ్యమైన పరిణామం.

సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు పుతిన్ హాజరవుతారని రష్యా అధికార ప్రతినిధి యూరీ ఉషకోవ్ ధృవీకరించారు. ఈ ఏడాది బ్రిక్స్ సదస్సుకు భారత్ ఆతిథ్యంతోపాటు ఛైర్మన్ పదవిలోనూ కొనసాగుతోంది. ఇదే నెల 14, 15 తేదీల్లో ఢిల్లీలో జరిగిన బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో రష్యా విదేశాంగ మంత్రి లావ్రోవ్ పాల్గొని ప్రధాని మోదీని కలిశారు. ఇరాన్, ఇథియోపియా, ఈజిప్ట్, యూఏఈ, ఇండోనేషియా చేరడంతో బ్రిక్స్ ఇప్పుడు "బ్రిక్స్ ప్లస్"గా విస్తరించింది. సౌదీ అరేబియా, అర్జెంటీనా సైతం సభ్యత్వానికి ముందుకొస్తున్నాయి.

# చమురు సంక్షోభంలో ఊరట

### రష్యా ఆయిల్ కొనేందుకు అమెరికా గ్రీన్ సిగ్నల్



ప్రపంచవ్యాప్త చమురు సంక్షోభం నేపథ్యంలో అమెరికా ట్రెజరీ శాఖ రష్యా చమురుపై ఆంక్షలను 30 రోజులపాటు తాత్కాలికంగా సడలించింది. అయితే ఇందుకు కఠినమైన షరతులు విధించింది. చమురు సంక్షోభం, అత్యవసర పరిస్థితులు ఎదుర్కొంటున్న పేద దేశాలు మాత్రమే ఇప్పటికే మార్గమధ్యలో ఉన్న రష్యా నౌకల చమురును కొనుగోలు చేయవచ్చు. కొత్త ఒప్పందాలు మాత్రం చేసుకోకూడదు. హోర్ముజ్ జలసంధి ద్వారా రవాణా దాదాపు నిలిచిపోవడంతో తీవ్ర చమురు కొరత ఎదుర్కొంటున్న భారత్‌కు ఈ నిర్ణయం పెద్ద ఊరటగా నిలిచింది. అమెరికా ఆంక్షలతో సంబంధం లేకుండా రష్యా చమురు కొంటున్నామని కేంద్రం ముందే ప్రకటించింది. ఇప్పుడు అమెరికా కూడా అనుమతివ్వడంతో భారత్ వైఖరి సరైనదేనని నిరూపితమైంది.

## శాన్ డియాగో మసీదులో మారణకాండ

### ముగ్గురు బలి, ఇద్దరు టీనేజర్ల దుండగం



అమెరికాలోని శాన్ డియాగో ఇస్లామిక్ సెంటర్‌లో ఇద్దరు టీనేజర్లు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. నిందితులు ఇద్దరూ గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆయుధాలతో వచ్చిన దుండగుడిని అడ్డుకున్న సెక్యూరిటీ గార్డు చనిపోయినప్పటికీ, ఆయన చొరవతో మరిన్ని ప్రాణాలు నిలిచాయని పోలీసులు కొనియాడారు. మసీదు ఆవరణలోని అల్ రషీద్ స్కూల్ పిల్లలంతా సురక్షితంగా ఉన్నారు. విద్వేష నేరం కోణంలో దర్యాప్తు జరుగుతున్నట్లు పోలీస్ చీఫ్ తెలిపారు.

## భారత్ సైనిక శక్తి పెరగనుంది అపాచీ-హోవిట్జర్ డీల్‌కు అమెరికా క్లియరెన్స్

భారత్-అమెరికా మధ్య సుమారు 4,000 కోట్ల రూపాయల విలువైన రెండు రక్షణ ఒప్పందాలకు అమెరికా విదేశాంగ శాఖ అనుమతి ఇచ్చింది. అపాచీ హెలికాప్టర్ సపోర్ట్ సర్వీస్ కోసం 19.8 కోట్ల డాలర్లు, అల్ట్రా లైట్ హోవిట్జర్ సపోర్ట్ కోసం 23 కోట్ల డాలర్లు వ్యయమవుతాయి. బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్, బీఏఈ సిస్టమ్స్ కంపెనీలు ఈ ఒప్పందాల్లో భాగస్వాములవుతున్నాయి. 30ఎఎ చెయిన్ గన్, హెల్‌ఫైర్ మిస్సైళ్లు, నైట్ విజన్ సెన్సార్లతో అత్యాధునికంగా ఉండే అపాచీ హెలికాప్టర్లు రాత్రి పూట, ప్రతికూల వాతావరణంలోనూ మిషన్లు నిర్వహించగలవు.



## ఇరాన్ అణు రహస్యం

### యురేనియంను అమెరికాకు కాదు, రష్యాకు ఇస్తాం



ఇరాన్ వద్ద సుమారు 400 కిలోగ్రాముల 60 శాతం శుద్ధీకరించిన యురేనియం నిల్వలున్నాయి. అణ్వాయుధ తయారీకి 90 శాతం శుద్ధీకరణ అవసరమని ఐఏఈఏ స్పష్టం చేసింది. ట్రంప్ ఆ యురేనియంను అమెరికాకు అప్పగించాలని ఒత్తిడి చేస్తుండగా, ఇరాన్ మాత్రం దాన్ని రష్యాకు ఇచ్చేందుకు ఆసక్తి చూపిస్తోంది. పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో అమెరికాకు శాంతి ప్రతిపాదన చేసిన ఇరాన్, అణ్వాయుధ కార్యక్రమాన్ని ఫ్రీజ్ చేసేందుకు సుముఖంగా ఉంది. కానీ పూర్తిగా రద్దు చేసుకోమని స్పష్టం చేసింది. యురేనియంను స్వీకరించేందుకు రష్యా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది.

## 85 ఏళ్ల భాగస్వామ్యానికి చరమగీతం

### రక్షణ మండలినుంచి అమెరికా నిష్క్రమణ!




1940నాటి ఓగ్డెన్స్‌బర్గ్ ఒప్పందంతో ఏర్పడిన అమెరికా-కెనడా ఉమ్మడి రక్షణ మండలి నుంచి అమెరికా తాత్కాలికంగా వైదొలుగుతున్నట్టు అమెరికా రక్షణ శాఖ సహాయ కార్యదర్శి ఎల్‌బ్రిడ్జ్ కోల్బీ ప్రకటించారు. రక్షణ వ్యయంపై ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవడంలో కెనడా విఫలమైందని ట్రంప్ ప్రభుత్వం నిందించింది. అధిక సుంకాలు, వ్యాపార వివాదాలతో ఇప్పటికే దెబ్బతిన్న ఇరు దేశాల సంబంధాలు ఈ నిర్ణయంతో మరింత దిగజారాయి. కెనడా ఇంకా స్పందించలేదు.

## చైనా వైఖరి మారుతోందా?

### పుతిన్ బీజింగ్ పర్యటన కీలకం



ఉక్రెయిన్ భూభాగంలో 20 శాతం రష్యా నియంత్రణలో ఉన్న నేపథ్యంలో చైనా అధినేత జిన్పింగ్ ట్రంప్‌తో జరిగిన చర్చల్లో పుతిన్ భవిష్యత్తులో పశ్చాత్తాప పడొచ్చని వ్యాఖ్యానించినట్టు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ఉక్రెయిన్ యుద్ధంపై ఎప్పుడూ బహిరంగంగా మాట్లాడని జిన్పింగ్ ఈ వ్యాఖ్యలు చేయడం చైనా వైఖరిలో మార్పుకు సూచనగా కనిపిస్తోంది. అయితే అమెరికా అధికారిక పత్రంలో దీని ప్రస్తావన లేదు. ఇదే సమయంలో ట్రంప్ బీజింగ్ వదిలిన వెంటనే పుతిన్ చైనా పర్యటనకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# పౌరులకు తుపాకీ శిక్షణ

### ఇరాన్ ఆత్మరక్షణకు సరికొత్త ప్రణాళికలు

ఎటూ తేలని యుద్ధం... తేలినా ఏమౌతుందో తెలీని పరిస్థితుల్లో ఇరాన్ ఆత్మసంరక్షణకు సరికొత్త ప్రణాళికలు రచిస్తోంది. తనపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు మునుముందు మరింత ముమ్మరం కావొచ్చన్న అంచనాలతో వీధి పోరాటాలకూ సిద్ధమవుతోంది. తుపాకుల వాడకంపై పౌరులకు శిక్షణనిస్తోంది. ఇందుకోసం 'పబ్లిక్ గన్ కియోస్క్'లనూ ఏర్పాటు చేసింది. ఒకవేళ అమెరికా భూతల పోరుకు దిగితే.. అగ్రరాజ్య బలగాలతో వీధుల్లో ముఖాముఖి తలపడటానికి పౌరులనూ రంగంలోకి దించాలన్నది ఇరాన్ ఆలోచన!

**బులెటిన్లు.. బులెట్లు**

ఇరాన్ అధికారిక టీవీ ఛానల్‌లో వార్తా బులెటిన్ల ప్రసారంతోపాటు తుపాకులనుంచి బులెట్లను ప్రయోగించే విధానాలపైనా శిక్షణ కార్యక్రమాలు సాగుతున్నాయి. ఒఫోగ్ ఛానల్‌కు సంబంధించిన ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అందులో హుస్సేన్ హొస్సేనీ అనే యాంకర్.. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్జీసీ) సభ్యుడొకరి నుంచి శిక్షణ పొందిన అనంతరం స్టూడియో పైకప్పులోకి రైఫిల్ పేల్చారు. మరో క్లిప్‌లో 'ఛానల్ 3' ప్రెజెంటర్.. తుపాకీ చేతబట్టి ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. "నాకు ఒక ఆయుధాన్ని పంపారు. ప్రజలందరిలా నేను కూడా దీన్ని ఉపయోగించే విధానాలను నేర్చుకుంటున్నా. నా దేశం కోసం ప్రాణత్యాగానికీ నేను సిద్ధం" అని చెప్పారు.

**వీధుల్లో శిక్షణ కేంద్రాలు**

ప్రధాన నగరాల్లో కూడళ్లలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో తేలికపాటి ఆయుధాలపై పౌరులకు ఇరాన్ ప్రభుత్వం ముమ్మరంగా శిక్షణనిస్తోంది. మసీదులు కూడా ఇందుకు వేదికవుతున్నాయి. తుపాకీని భాగాలుగా విడగొట్టడం, తిరిగి బిగించడం, ఆయుధాన్ని గురిపెట్టడం, లోడ్ చేయడం, శుభ్రం చేయడం వంటివి ప్రజలు నేర్చుకుంటున్నారు. ప్రధానంగా ఏకే-47, పులెయత్ కలష్నికోవ్ శ్రేణి తుపాకులపై శిక్షణ ఇస్తున్నారు.

'ఇరాన్ కోసం ప్రాణత్యాగం చేయండి' అనే ప్రచారాన్ని ఇరాన్ ప్రభుత్వం చేస్తోంది. లక్షలమంది వాలంటీర్లు ఇందుకోసం



ముందుకొచ్చారని అధికారిక మీడియా చెబుతోంది.

పింక్ సేన: శత్రువుపై పోరులో స్త్రీ-పురుష తారతమ్యాలు లేకుండా దేశమంతా ఏకతాటిపై ఉందని చాటేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోంది. సైనిక శక్తిలోకి మహిళలను ఆకర్షించడానికి, తమకు నారీశక్తి మద్దతు ఉందని చెప్పేందుకు 'పింక్' ఉద్యమాన్ని చేపట్టింది. క్షిపణులు, డ్రోన్లు, ఆయుధాలకు గులాబీ రంగు వేస్తూ.. యువత, మహిళా భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఇటీవల ఒక బాలిక కోరిక మేరకు ఇజ్రాయెల్‌పైకి పింక్ క్షిపణిని ఐఆర్జీసీ ప్రయోగించింది.

# అఫ్గానిస్థాన్‌తో సిరీస్‌కు

# భారత వన్డే, టెస్టు జట్ల ప్రకటన



ఢిల్లీ: అఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టు వచ్చే నెలలో భారత పర్యటనకు రానుంది. ఈ నేపథ్యంలో టీమిండియా అఫ్గాన్‌తో ఏకైక టెస్టు, మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఇందుకోసం బీసీసీఐ భారత వన్డే, టెస్టు జట్లను ప్రకటించింది. టెస్టు, వన్డే జట్లకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. కొన్ని నెలలుగా తీరిక లేకుండా క్రికెట్ ఆడుతున్న స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ విశ్రాంతినిచ్చింది. గత కొంత కాలంగా ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న స్టార్ బ్యాటర్, వికెట్ కీపర్ రిషబ్ పంత్‌కు వన్డేల్లో అవకాశం దక్కలేదు. వెటరన్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ బరిలోకి దిగనున్నారు. అయితే ఐపీఎల్ సందర్భంగా గాయపడ్డ రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యకు జట్టులో చోటిచ్చారు. కానీ మ్యాచ్ సమయానికి ఫిట్‌నెస్ ఆధారంగానే తుది జట్టులో ఉండాలో? లేదో? నిర్ణయిస్తామని బీసీసీఐ తెలిపింది. మరోవైపు ఐపీఎల్ 2026లో సత్తా చాటుతున్న యువ ప్లేయర్లకు కూడా బీసీసీఐ జట్టులో అవకాశం ఇచ్చింది.

**భారత వన్డే జట్టు:**

శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్(వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, హార్దిక్ పాండ్య, ప్రిన్స్ యాదవ్, హర్ష్ దూబె, అర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, గుర్‌నూర్ బ్రార్

**భారత టెస్ట్ జట్టు:**

శుభ్‌మన్ గిల్(కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్(వైస్ కెప్టెన్), రిషబ్ పంత్(వికెట్ కీపర్), సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, మానవ్ సుతార్, హర్ష్ దూబె, బ్రార్

# సీఎస్కేకి ఇంకా ప్లే ఆఫ్స్ ఛాన్స్..



ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్ రేసు ఉత్కంఠభరితంగా మారింది. ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయ్యాయి. అయితే నాలుగో స్థానం కోసం తీవ్ర పోటీ నెలకొంది. సన్‌రైజర్స్‌పై ఓటమి తర్వాత చెన్నై సూపర్‌కింగ్స్ పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. వరుసగా మూడు మ్యాచుల్లో విజయం సాధించి అద్భుతమైన ఫామ్‌లో ఉన్న సీఎస్కే.. సులువుగా ప్లే ఆఫ్స్ కు వెళుతుందని అభిమానులు భావించారు. కానీ ఆ తర్వాత అనూహ్యంగా వరుసగా రెండు మ్యాచుల్లో ఓటమి పాలైంది. దీంతో చెన్నై జట్టు ప్లే ఆఫ్స్ ఆశలు సంక్లిష్టంగా మారాయి. లీగ్ స్టేజ్‌లో కేవలం మరొక్క మ్యాచ్‌లోనే సీఎస్కే తలపడనుంది. అయినప్పటికీ సీఎస్కేకి ప్లే ఆఫ్స్ చేరుకునే అవకాశాలు ఉన్నాయి. 13 మ్యాచులు ఆడిన సీఎస్కే.. 12 పాయింట్లతో ఆరో స్థానంలో ఉంది. లీగ్ స్టేజ్‌లో మరొక్క మ్యాచ్ మాత్రమే ఉండటంతో గరిష్ఠం గా 14 పాయింట్ల వరకు మాత్రమే చేరే అవకాశం ఆ జట్టుకు ఉంటుంది. కానీ ఆ పాయింట్లు ప్లే ఆఫ్స్ బెర్తుకు హామీ ఇవ్వలేవు. ముందుగా సీఎస్కే చేయాల్సిన అత్యంత కీలకమైన పని.. మే 21న గుజరాత్ టైటాన్స్‌పై ఘన విజయం సాధించడమే. మెరుగైన నెట్‌రన్ రేట్ కూడా అత్యవసరం. జీటీపై సీఎస్కే ఓడితే.. టోర్నీ నుంచి ఎలిమినేట్ అవుతుంది. గెలిస్తే 14 పాయింట్లతో రేసులో నిలిచే అవకాశం ఉంటుంది.

**ఇతర జట్లపై ఆధారపడాల్సిందే..**

సీఎస్కేకు జీటీపై విజయం ఒక్కటే సరిపోదు. ఇతర జట్ల ఫలితాలు కూడా తమకు అనుకూలంగా రావాల్సి ఉంటుంది. ముఖ్యంగా పంజాబ్ కింగ్స్ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ చేతిలో ఓడిపోవాలి. అలా జరిగితే పంజాబ్ 13 పాయింట్లకే పరిమితమవుతుంది. రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు కూడా ప్లే ఆఫ్స్ బెర్తు కోసం పోటీ పడుతున్నాయి. రాజస్థాన్, కేకేఆర్ తలో రెండు మ్యాచులు ఆడాల్సి ఉండగా, డీసీ ఒక మ్యాచ్ ఆడనుంది. ఈ మూడు జట్లు ఆడే ప్రతి మ్యాచులోనూ ఓడిపోవాలి. మరోవైపు ఈ జట్లు 14 పాయింట్లతో సమానంగా నిలిస్తే అప్పుడు పోటీ అంతా నెట్ రన్‌రేట్ చుట్టూనే తిరుగుతుంది. ఇప్పటికే లఖ్‌నవూ, సన్‌రైజర్స్ చేతిలో పరాజయాలతో సీఎస్కే రన్ రేట్ దెబ్బతింది. అందుకే గుజరాత్‌పై భారీ తేడాతో గెలవడం ఇప్పుడు చెన్నైకి అత్యవసరంగా మారింది. సీఎస్కే ప్లేఆఫ్స్ కల నెరవేరాలంటే ఇక మైదానంలో విజయం మాత్రమే కాదు... అదృష్టం కూడా కలిసి రావాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

## ఆసియాడ్ జట్టులో నలుగురు తెలుగు ఆర్చర్లు



న్యూఢిల్లీ: ఆసియా క్రీడల్లో తలపడే కాంపౌండ్, రికర్వ్ ఆర్చరీ జట్లను సోమవారం ప్రకటించారు. హరియాణాలోని సొనెపట్‌లో జరిగిన తుది ఎంపిక పోటీల తర్వాత జట్లను భారత ఆర్చరీ సమాఖ్య (ఏఏఐ) ఎంపిక చేసింది. పోటీలో రెండు విభాగాలలో టాప్‌-3లో నిలిచిన ఆర్చర్లను ఆసియా క్రీడలకు ఎంపిక చేశారు. ఈ జట్లలో ఏకంగా నలుగురు తెలుగు ఆర్చర్లు..జ్యోతి సురేఖ, బొమ్మదేవర ధీరజ్, తానిపర్తి చికిత, తిరుమూరు గణేశ్‌లకు చోటు లభించడం విశేషం. కాంపౌండ్ జట్టు ఎంపిక పోటీలలో టాప్‌లో నిలిచిన సురేఖ మరో తెలుగు ఆర్చర్ చికిత, ప్రీతిక ప్రదీప్ ఎంపికయ్యారు. కాంపౌండ్ పురుషుల జట్టులో సాహిల్ జాదవ్, కుశాల్, గణేశ్ తలపడతారు..రికర్వ్ పురుషుల జట్టుకు ధీరజ్ ఎంపికయ్యాడు. వెటరన్లు అతాను దాస్, దీపికా కుమారి, అభిషేక్ వర్మ టాప్‌-3లో నిలవడంలో విఫలమయ్యా రు. రికర్వ్ మహిళల జట్టులో టీనేజర్లు కీర్తిశర్మ, కుమ్‌కుమ్ అనిల్ మోహోద్ టాప్‌-2లో నిలిచి చోటు దక్కించుకున్నారు.

## రైజర్స్.. రైట్ రైట్ ఒక్క ఫలితం.. రెండు బెర్త్‌లు

***గుజరాత్ కూడా ముందుకు - చెన్నైకి తప్పని ఓటమి***



చెన్నై: ఇషాన్ కిషన్ (47 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 70) అద్భుత ఆటతీరుతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో అడుగుపెట్టింది. అటు తమ బెర్త్ ఆశలు సజీవంగా ఉండాలంటే గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తేలిపోయింది. చెపాక్‌లో చివరి మ్యాచ్ ఆడిన చెన్నై చివరి వరకు పోరాడినా 5 వికెట్ల తేడాతో ఓడింది. అయితే చెన్నైన 12 పాయింట్లతో ఇప్పటికీ అధికారికంగా రేసులోనే ఉన్నా తమ ఆఖరి మ్యాచ్‌లో గుజరాత్‌పై గెలిచి.. పోటీగా ఉన్న పంజాబ్, రాజస్థాన్, ఢిల్లీ ఓడాల్సి ఉంటుంది. మరోవైపు ఈ ఫలితంతో.. రైజర్స్‌తో పాటు 16 పాయింట్లతో ఉన్న గుజరాత్ కూడా ప్లేఆఫ్స్‌లో ప్రవేశించడం విశేషం. మరే జట్టుకు ఇన్ని పాయింట్లు వచ్చే చాన్స్ లేకపోవడమే ఇందుకు కారణం. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా చెన్నై 20 ఓవర్లలో 7 వికెట్లకు 180 పరుగులు చేసింది. బ్రెవిస్ (27 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 44), కార్తీక్ శర్మ (19 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 32), సంజూ శాంసన్ (13 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 27) రాణించారు. కమిన్స్‌కు 3, సకీబ్‌కు 2 వికెట్లు దక్కాయి. ఛేదనలో సన్‌రైజర్స్ 19 ఓవర్లలో 181/5 స్కోరు చేసి గెలిచింది. క్లాసెన్ (26 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 47) కీలకంగా నిలిచాడు. ముకేశ్‌కు 2 వికెట్లు లభించాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఇషాన్ నిలిచాడు.

## ఐదోరౌండ్లో ప్రజ్ఞానందకు డ్రా



బుకారెస్ట్ (రొమేనియా): సూపర్ చెస్ క్లాసిక్ టోర్నమెంట్ ప్రజ్ఞానందకు మళ్లీ డ్రా ఎదురైంది. గతరౌండ్‌ను డ్రాగా ముగించిన ప్రజ్ఞానంద సోమవారం వెస్లీ సో (అమెరికా)తో జరిగిన ఐదోరౌండ్లో పాయింట్ పంచుకున్నాడు. ప్రస్తుతం ప్రజ్ఞానంద 3 పాయింట్లతో సంయుక్తంగా నాలుగో స్థానంలో.. 3.5 పాయింట్లతో విన్సెంట్ (జర్మనీ) టాప్‌లో ఉన్నారు.

## సలీమా కెప్టెన్సీలో.. ఆస్ట్రేలియాకు భారత హాకీ జట్టు



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాలో పర్యటించే భారత మహిళల హాకీ జట్టును సోమవారం ప్రకటించారు. ఈ జట్టుకు మిడ్‌ఫీల్డర్ సలీమా టేటె కెప్టెన్‌గా వ్యవహరించనుంది. డిఫెండర్ లాల్‌తన్ తున్‌గ్లీ తొలిసారి జాతీయ జట్టులో చోటు దక్కించుకుంది. ఈ సిరీస్‌లో భాగంగా ఆతిథ్య జట్టుతో మన మహిళలు నాలుగు మ్యాచ్‌లు ఆడనున్నారు. తొలి రెండు మ్యాచ్‌లు ఈనెల 26, 27 తేదీల్లో మిగిలిన రెండు 29, 30న జరుగుతాయి.

## కోర్టులో వినేశ్‌కు దక్కని ఊరట



న్యూఢిల్లీ: స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్‌కు కోర్టులోనూ ఊరట లభించలేదు. ఈనెల 30-31 తేదీలలో నిర్వహించే ఆసియా క్రీడల ఎంపిక పోటీల్లో పాల్గొనేలా తనకు అనుమతివ్వాలన్న వినేశ్ విన్నపాన్ని ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) వాదన వినకుండా వినేశ్ పిటిషన్ విషయంలో నిర్ణయం తీసుకోలేమని పేర్కొంది. జాతీయ ఎంపిక పోటీలలో పాల్గొన కుండా డబ్ల్యూఎఫ్ఐ తనపై విధించిన నిషేధాన్ని సవాలు చేస్తూ ఈనెల 14న వినేశ్ కోర్టును ఆశ్రయించింది. దీనిపై హైకోర్టు సోమ వారం విచారణ జరిపింది. సమాఖ్య ఎంపిక విధానాలను పరిశీలించకుండా వినేష్ పిటిషన్‌పై నిర్ణయానికి రాలేమని జస్టిస్ పురుషేంద్ర కుమార్ కౌరవ్ పేర్కొన్నారు. అయితే వినేశ్‌కు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు జూలై 6లోగా తార్కిక ముగింపు ఇస్తూ..ఆ నిర్ణయాన్ని తమకు తెలియజేయాలని డబ్ల్యూఎఫ్ఐకి సూచించారు. ఈమేరకు డబ్ల్యూఎఫ్ఐ, కేంద్ర ప్రభుత్వం, భారత ఒలింపిక్ సంఘానికి నోటీసు లు జారీ చేశారు.

చైతన్య రథం
సినిమా
బుధవారం 20 మే 2026 X

# హీటెక్కిస్తోన్న డ్రాగన్



ఎన్టీఆర్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ది మోస్ట్ అవైటెడ్ చిత్రం కోసం ప్రేక్షకులు ఏ రేంజ్‌లో వెయిట్ చేస్తున్నారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. ఇక మరికొద్ది గంటల్లో ఈ సినిమా నుంచి ఓ సాలిడ్ విస్ఫోటనం బయటకు రానుంది. నేడు ఎన్టీఆర్ పుట్టినరోజు కావడంతో.. బర్త్ డే కానుకగా ఎన్టీఆర్-నీల్ మూవీనుంచి గ్లింప్స్‌ను రాత్రి (మే 19 రాత్రి) 11.52కు రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే వెల్లడించారు. ఇక ఈ గ్లింప్స్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో అది అభిమానుల ఊహకే వదిలేశారు మేకర్స్. అంత కాన్ఫిడెంట్‌గా ఈ గ్లింప్స్ కట్‌పై వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఈ గ్లింప్స్‌లో ప్రశాంత్ నీల్ తొలుత తన ప్రపంచాన్ని పరిచయం చేసి, కొన్ని కీలక పాత్రలను పరిచయం చేస్తాడట. తర్వాత ఎన్టీఆర్ తన విశ్వరూపాన్ని చూపిస్తూ ఆ ప్రపంచాన్ని ఎలా ఓవరటేక్ చేస్తాడనేది మనకు ఈ గ్లింప్స్‌లో చూపించబోతున్నారు. ఈ గ్లింప్స్ ఏకంగా 4 నిమిషాలకు పైగా నిడివితో వస్తుండటంతో అసలు ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ ఎలాంటి విధ్వంసాన్ని క్రియేట్ చేస్తున్నారా? అని అభిమానులు సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## పెద్ది మేనియాతో
# సోషల్ మీడియా ఉక్కిరిబిక్కిరి

రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపుదిద్దుకున్న రూరల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేయడానికి సిద్ధమవుతోంది. చిత్రాన్ని జూన్ 4న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తుండగా.. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే చిత్ర ట్రైలర్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఇక విడుదలైన కొద్ది క్షణాల్లోనే ఈ చిత్ర ట్రైలర్ ఇంటర్నెట్‌ను షేక్ చేసింది. యూట్యూబ్‌తోపాటు పలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్స్‌లో ఈ ట్రైలర్ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్న 'పెద్ది' ట్రైలర్ రికార్డు స్థాయిలో ఏకంగా 101 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి సరికొత్త రికార్డును క్రియేట్ చేసింది. 24 గంటల్లో యూట్యూబ్‌లో అత్యధికంగా వీక్షించిన తెలుగు ట్రైలర్‌గా పెద్ది




తుక్కు రేపాడు. రామ్‌చరణ్ ఊరమాస్ స్క్రీన్ ప్రెజెన్స్, గ్రాండ్ విజువల్స్ మరియు ఏఆర్ రెహమాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌ను నేషనల్ వైడ్‌గా ట్రెండింగ్‌లో నిలిపాయి. జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ పాన్-ఇండియా చిత్రంలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఇక ట్రైలర్ సాధించిన ఈ భారీ రెస్పాన్స్‌తో పెద్ది సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇదిలావుంటే -ప్రముఖ నగరాల్లో పెద్ది స్పెషల్ ఈవెంట్ నిర్వహించాలని టీమ్ భావిస్తోంది. ముంబయిలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగిన నేపథ్యంలో.. మే 23న మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఏఆర్ రెహమాన్‌తో లైవ్ కాన్సర్టు నిర్వహించనున్నారు. భారీస్థాయిలో జరగనున్న ఈవెంట్ కోసం టీమ్ పనులు ప్రారంభించింది. తాజాగా భోపాల్‌లోని బీహెచ్ఎల్ గ్రౌండ్స్‌లో పూజా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇప్పటికే 'పెద్ది'నుంచి వచ్చిన రెండు పాటలు సూపర్ హిట్‌గా నిలిచి కోట్లలో వ్యూస్ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు స్పెషల్ సాంగ్ రానుండడంతో అందరిలో ఆసక్తి నెలకొంది. 'పెద్ది'లో స్పెషల్ సాంగ్ హైలైట్‌గా నిలుస్తుందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో బుచ్చిబాబు తెలిపారు. ఆ పాట ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ బ్లాస్ట్ అని పేర్కొన్నారు. ఇక తాజాగా విడుదలైన 'పెద్ది' ట్రైలర్ అన్ని భాషల్లో కలిపి 63 మిలియన్ల వ్యూస్ వచ్చినట్టు టీమ్ తెలిపింది. అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ అది ట్రెండింగులో ఉందని పేర్కొంది.

## ఇళయరాజాకు
# 'కరుప్పు' టీం సారీ..




ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాకు 'కరుప్పు' టీమ్ క్షమాపణలు చెప్పింది. సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో ఆర్జే బాలాజీ తెరకెక్కించిన చిత్రం తెలుగులో వీరభద్రుడు పేరిట విడుదలైంది. ఈ చిత్రంలో ఇళయరాజా డైలాగుపై టీమ్ తాజాగా పోస్ట్ పెట్టింది. ఇందులో ఇళయరాజాను ఉద్దేశిస్తూ ఉన్న డైలాగులను తొలగిస్తున్నట్టు పేర్కొంది. ఆయనను కించపరచడం తమ ఉద్దేశం కాదంటూ నోట్ విడుదల చేసింది. "ఇళయరాజా అంటే మాకు ఎంతో గౌరవం ఉంది. సినీరంగం కోసం ఆయన చేస్తున్న సేవలు ఎన్నోతరాల్లో స్ఫూర్తి నింపుతున్నాయి. కరుప్పులో ఆయనను ఉద్దేశిస్తూ ఉన్న డైలాగు వల్ల ఆయన బాధపడ్డారని మా దృష్టికి వచ్చింది. ఈ విషయంలో ఆయనను క్షమాపణలు కోరుతున్నాం. ఆయన మనోభావాలను దెబ్బతీయడం, అగౌరవపర్చడం మా ఉద్దేశం కాదు. ఈ చిత్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయనను ఉద్దేశిస్తూ ఉన్న డైలాగులను తొలగిస్తున్నాం. ఈరోజునుంచి ఈ మార్పు చేస్తున్నాం. ఆయన గౌరవమే మాకు ప్రధానం" అని నిర్మాణ సంస్థ పేర్కొంది.

ఈ సినిమా తమిళ వెర్షన్ సెకండాఫ్‌లోని ఓ సన్నివేశంలో బ్యాగ్రౌండ్‌లో విజయకాంత్ సినిమాలోని పాట వినిపిస్తుంది. ఆ నేపథ్యంలో పాటల హక్కులపై వచ్చే సంభాషణలు పరోక్షంగా ఇళయరాజాను కించపర్చేలా ఉన్నట్లు విమర్శలు వచ్చాయి. దీంతో నిర్మాణ సంస్థ ఈ మేరకు ప్రకటన విడుదల చేస్తూ క్షమాపణలు తెలియజేసింది.

## నేనెలా
## ఒంటరిని అవుతా?

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్‌ఖాన్ తాను ఒంటరిగా ఉన్నానంటూ సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ వైరలైన విషయం తెలిసిందే. దీంతో ఆయన అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆ వైరల్ పోస్టుపై సల్మాన్ ఖాన్ స్పందించారు. ఆ మెసేజ్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. ఆ పోస్టును హైలైట్ చేస్తూ హెడ్‌లైన్స్‌గా మార్చడంతో తన తల్లి కంగారుపడిందని అన్నారు. "నేను నా గురించి మాట్లాడలేదు. అయినా.. ఇంత పెద్ద కుటుంబం, ఇంతమంది స్నేహితులు ఉన్నప్పుడు నేను ఎలా ఒంటరివాడిని అవుతాను? మీ అందరి ప్రేమాభిమానాలు నాకు తోడుగా ఉంటే నేను ఒక్కడినే అనే భావన నాలో ఎందుకు వస్తుంది. మీరంతా నాతో ఉంటున్నా.. అలా అనుకుంటే నేను కృతజ్ఞత లేనివాడిని అవుతాను. నా కోసం కొంచెం సమయం కేటాయించుకోవాలని పించిందంతే. దాన్ని మీరంతా హైలైట్ చేశారు. కనీసం ఫొటో కూడా పెట్టకుండానే మీరు దీన్ని బ్రేకింగ్ న్యూస్ చేసేశారు. మా అమ్మ కూడా నన్ను 'ఏమైంది నాన్న?' అని అడుగు తోంది. ప్లీజ్.. రిలాక్స్ అవ్వండి ఫ్రెండ్స్"అని ఆయన స్పష్టత నిచ్చారు. తాజాగా సల్మాన్ ఖాన్ తన షర్ట్ ఫొటోను షేర్ చేస్తూ ఒంటరితనం గురించి ఒక నోట్ రాశారు. అది క్షణాల్లో వైరల్ అయింది. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ 'మాతృభూమి'లో నటి స్తున్నారు. దీనితోపాటు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నారు.

# వైరల్ అయిన రష్మిక టాటూ



టాలీవుడ్ యంగ్ అండ్ స్టార్ కపుల్ విజయ్, రష్మికలు తమ ప్రేమని పెళ్లి వరకు తీసుకెళ్లి ఇపుడు హ్యాపీ లైఫ్‌ని లీడ్ చేస్తోన్న విషయం తెలిసిందే. లేటెస్ట్‌గా రష్మికకి సంబంధించి కొన్ని విజువల్స్ సోషల్ మీడియాలో నెటిజన్స్ దృష్టిని ఆకర్షించాయి. రష్మిక మందన్న మోచేతిపై కనిపించిన ఓ సరికొత్త పచ్చబొట్టు వైరల్‌గా మారింది. అయితే ఇది చూసిన నెటిజన్స్ మాత్రం రష్మికకి విజయ్ అంటే ఇంత ప్రేమ ఉందా? అని ఆశ్చర్యపోతున్నారు. మరి అంతలా ఏం రాయించుకుంది అంటే.. 'ఇర్రీప్లేసబుల్' అంటూ ఆమె చేతికి కనిపించింది. అంటే 'ఎవరూ నీ స్థానాన్ని భర్తీ చేయలేరు' అన్నట్టుగా రష్మిక తన ప్రేమని విజయ్‌పై ఈ రేంజ్‌లో వ్యక్తం చేయడం అనేది ఇప్పుడు వైరల్‌గా మారింది. ఇక ఈ ఇద్దరి కలయికలో ప్రస్తుతం 'రణబాలి' సినిమా వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఈ ఏడాదిలో విడుదల కానుంది.

# రామాయణ.. 10వేలమంది క్రూ

రణ్‌బీర్ కపూర్ హీరోగా నితీష్ తివారీ దర్శకత్వంలో వస్తున్న 'రామాయణం'చిత్రం ఏకంగా 10,000 మందికి పైగా క్రూతో ఇండియన్ సినీ హిస్టరీలోనే బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌గా రూపు దిద్దుకుంటోంది. ప్రైమ్ ఫోకస్ స్టూడి యోస్, డిఎన్ఈజీ మరియు యష్‌కి చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈచిత్రం రెండు భాగాలుగా రానుంది. పార్ట్-1 2026 దీపావళికి,పార్ట్-2 2027 దీపావళికి విడుదల కానున్నాయి. హాలీవుడ్ ప్రమాణాలకు తగ్గకుండా విదేశీ నిపుణులు, సరికొత్త టెక్నాలజీ, భారీ సెట్స్‌తో ఇండియా మరియు విదేశాల్లో సినిమా షూటింగ్ జరుపు కుంటోంది. గ్లోబల్ ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా,పక్కా రీసెర్చ్‌తో విజువల్ వండర్‌గా ఈ మైథలాజికల్ ఎపిక్‌ను తెరకెక్కిస్తున్నారు. ఇందులో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీత గా, సన్నీ డియోల్ హనుమంతుడిగా, రవి దూబే లక్ష్మణుడిగా నటిస్తున్నారు. కన్నడ స్టార్ యష్ రావణాసురుడి పాత్ర పోషిస్తూనే ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు.

